తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 264, పేజీలు : 10+4 వెల : 6.50





# 11,300 అడుగుల ఎత్తులో రాత్రంతా బసచేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మరోసారి తన నిరాడంబరతతో అందరికీ విస్మయం కలిగించారు. శనివారం ఉత్తరాఖండ్‌పర్యటన సందర్భంగా మనా సమీపంలోని 11,300 అడుగులెత్తులో రాత్రంతా అక్కడే బసచేసారు. అక్కడి సరిహద్దురోడ్లసంస్థ సిబ్బంది ఉండే డిటాచ్‌మెంట్‌వద్ద తాత్కాలిక పైకప్పుతో ఏర్పాటుచేసిన గుడారంలో బసచేసారు. బిఆర్‌ఒ సిబ్బందికోసం కార్మికులు చేసిన సాధారణ cచిడీ, మాండ్వేకిరోటీ, చట్నీ, ఖీర్ తిన్నారు. ఏకంగా ప్రధానమంత్రి తాము ఉండే చోటుకువచ్చి అతిసాధారణ వ్యక్తిలా రాత్రంతా తమతో కలిసి ఉండటంతో బిఆర్‌ఒ సిబ్బంది షాక్ తిన్నారు. ప్రధాని మోడీ మా డిఇటిని సందర్శించి రాత్రి అక్కడే బసచేస్తారని చెప్పినపుడు తామంతా ఆశ్చర్యపోయామని సిబ్బందితెలిపారు. డిఇటికియువ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ర్యాంక్ అధికారి నాయకత్వం వహిస్తారు. మావద్ద అతిసాధారణ మౌలిక సదుపాయాలే ఉంటాయని దాదాపు ఎలాంటి వసతులు లేవని, అలాంటిచోటకు ప్రధానివచ్చి కొన్ని గంటలు ఉన్నారంటే నమ్మబుద్ధికావడంలేదని బిఆర్‌ఒ అధికారులు తెలిపారు. డిఇటి సందర్శనకు వచ్చిన ప్రధాని అక్కడి సిబ్బంది రోడ్డునిర్మాణ కార్మికులతో సంభాషిస్తూ రాత్రి అక్కడే గడపాలనినిర్ణయించుకున్నారు. ఆ తర్వాత వారిలో ఒకరిని భోజనానికి చిడీ వండమని అడిగారు. 11,300 అడుగుల ఎత్తులో రాత్రిపూట సున్నాకంటే తక్కువ ఉష్ణోగ్రతలో చిన్న విద్యుత్ హీటర్ ఏర్పాటుచేసిన గదిలోప్రధాని బసచేసారు. డిఇటి సిబ్బందిని కలవడం చాలా సంతోషంగా ఉందని మోడీ చెప్పారు. తనకోసం వంటచేసిన సిబ్బందిని కూడా మెచ్చుకున్నారని అక్కడి అధికారులు తెలిపారు. అత్యంత క్లిష్టపరిస్థితుల్లో బిఆర్‌ఒ సిబ్బందిచేస్తున్న కృషిని కూడా మోడీ మెచ్చుకున్నారు. డిఇటి సందర్శకుల పుస్తకంలో కష్టపడితే ప్రతీదీ సాధించవచ్చని రాసారు.

# పాక్‌పై భారత్ గెలుపు

≫ ఇన్నింగ్స్ ఆడాడు. మైదానంలో వేలాదిప్రేక్షకులేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు సంబరాలతో గంతులేసారు. కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి అజేయంగా నిలిచాడు. 160 పరుగుల లక్ష్యఛేదనలో భారత్‌కు ఆరంభంలో ఎదురుదెబ్బలు తగిలాయి. 31 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయినా క్రీజులోకి కోహ్లీ, హార్దిక్ పాండ్యా జోడీ భారత్‌ను ఆదుకుంది. నిదానంగా ఆడుతూ వచ్చిన ఈ జోడీ తర్వాత గేర్లుమార్చి హిట్టింగ్ చేసారు. పాండ్యా 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. సిక్సర్ల మోత మోగించి రన్‌రేట్ తగ్గించారు.

ఏదైమయినా కోలహ్లీ వీరోచిత ఇన్నింగ్స్ చిట్టచివరి బంతిలో అశ్విన్ తీసిన సింగిల్‌తో భారత్ విజయం నమోదుచేసింది. దాయాదులు భారత్, పాక్‌లు తలపడితే ఎలా ఉంటుందో చెప్పేందుకు ఈమ్యాచ్ ఓ నిదర్శనంగా నిలిచింది. నరాలు తెగే ఉత్కంఠ, పోరాటపటిమ, దమ్ముధైర్యం తమ జట్టును గెలిపించాలన్న కసి రెండుజట్ల ఆటగాళ్లలో కనిపించాయి. హై ఓల్టేజి మ్యాచ్‌కు వేదికగా మెల్‌బోర్న్‌క్రికెట్ గ్రౌండ్ సీటింగ్‌కెపాసిటీ 90వేలుకాగా మైదానం మొత్తంక్రిక్కిరిసిపోయిందంటే ఈ రెండు జట్ల మ్యాచ్ వల్లనేనని చెప్పకతప్పదు.

# రాష్ట్రంలోకి రాహుల్

≫ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మలు,బోనాలు,డోలు వాయిద్యాలతో రాహుల్‌ను స్వాగతించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలంతా రాహుల్‌తో కలిసి నడిచారు. రాష్ట్రంలో మొదటరోజు సుమారు 3కి.మీ. మేర కొనసాగిన తర్వాత రాహుల్ యాత్రకు విరామం ప్రకటించారు. దీపావళి నేపథ్యంలో భారత్ జోడో యాత్రకు 3రోజులు ఆపేస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీపావళి,మల్లిఖార్జునఖర్గే ప్రమాణ స్వీకార కార్యక్రమాలుపూర్తయ్యాక ఈనెల27న యాత్రకు కొనసాగిస్తారని పేర్కొన్నాయి. వచ్చే నెల 7 వరకు తెలంగాణలో కొనసాగనున్న ఈ యాత్ర. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని శాఖాపూర్ వద్ద ముగిస్తుందని వివరించాయి. మొత్తం 12 రోజుల పాటు రాష్ట్రంలోని 375 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుందని పార్టీవర్గాలువెల్లడించాయి. తెలంగాణలో ప్రవేశించిన భారత్ జోడో పాదయాత్రలో అపశృతి చోటుచేసుకుంది. రాహుల్ భారత్ జోడో పాదయాత్రలో పలువురుకాంగ్రెస్‌నేతలకు గాయాలయ్యాయి. రాష్ట్రంలోకి పాదయాత్ర ప్రవేశించిన మొదటిరోజు స్వాగతంపలికేందుకు అధిక సంఖ్యలో జనాలు తరలిరావడంతో తోపులాట జరిగింది. కార్యకర్తల తోపులాటలో పలువురు ముఖ్యనేతలు కిందపడి గాయపడ్డారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ పీసీసీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్య,మహేశ్ కుమార్‌గౌడ్‌లకు గాయాలయ్యాయి. పొన్నాల లక్ష్మయ్య మోచేతికి గాయం అయింది, రక్తంకారుతుండగా ఇబ్బందులు పడిన పొన్నాలకు..మాజీ మంత్రి గీతారెడ్డి కట్టుకట్టారు. పొన్నాల లక్ష్మయ్యను ఏఐజీ హాస్పిటల్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.దీపావళి సందర్భంగా 3రోజుల పాదయాత్రకు రాహుల్ విరామం ఇవ్వనున్నారు. ఈనెల 27న మక్తల్ మండలం చందాపూర్ నుంచి పాదయాత్ర తిరిగి ప్రారంభం కానుంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 110 కిలోమీటర్ల మేర యాత్ర సాగనుంది. మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలోని మక్తల్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్‌నగర్, జడ్చర్ల,షాద్‌నగర్ నియోజకవర్గాల మీదుగా పాదయాత్ర కొసాగనుంది.యాత్రలో స్థానికనేతలకు అవకాశం కల్పించడం, శిబిరాల వద్ద వారితో మాట్లాడించడం ద్వారా తృతీయ,ద్వితీయ శ్రేణినేతల్లో ఉత్సాహం నింపేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. స్థానికుల నుంచి రాహుల్‌వినతులుస్వీకరించనున్నారు. స్థానిక, రాష్ట్ర సమస్యలు కాంగ్రెస్ అగ్రనేత ప్రస్తావించే అవకాశాలుఉన్నాయి.పాదయాత్రలో రాహుల్ రైతుల సమస్యలుతెలుసుకోనున్నారు. విద్యార్థి నేతలతోనూ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. రాహుల్ సమక్షంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన నాయకులు కొందరు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 869934
2nd Prize Rs.7000/- 61082
3rd Prize Rs.3500/-
04431 07386 15033 16250 16640
26265 27418 44811 77655 95546
4th Prize Rs.200/-
0706 0864 2483 3282 3435 5886 5903
6962 8330 8697
5th Prize Rs.100/-
1487 1715 2182 2789 4853 5098 5286
6205 6280 9438
6th Prize Rs.50/-
0034 1197 2897 4500 6379 7652 9071
0138 1248 3020 4689 6432 7668 9383
0191 1319 3213 4710 6488 7821 9575
0229 1374 3234 5019 6533 8184 9759
0279 1459 3361 5161 6589 8274 9760
0285 1506 3431 5343 6759 8299 9794
0290 1594 3451 5542 6796 8417 9850
0563 1716 3526 5635 6968 8474 9877
0583 1761 3667 5636 7029 8597 9879
0627 1866 3699 5703 7050 8598 9961
0691 2027 3939 5785 7082 8804
0794 2115 3987 5991 7238 8829
0827 2147 4120 6115 7268 8881
1004 2588 4302 6177 7331 8893
1129 2774 4376 6262 7483 9027

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 452317
2nd Prize Rs.7000/- 59868
3rd Prize Rs.3500/-
00641 32154 35570 43089 46189
56061 60283 68260 78969 91730
4th Prize Rs.200/-
1375 5447 5707 6133 6216 6224 6867
7381 8133 9577
5th Prize Rs.100/-
0012 0123 0475 0564 1419 1613 1652
2982 5772 7585
6th Prize Rs.50/-
0026 1278 2201 3730 4795 7212 8532
0100 1285 2210 3815 4821 7273 8986
0201 1367 2789 3844 5000 7874 9279
0212 1373 2827 3971 5076 7932 9481
0284 1426 2908 4079 5090 7956 9549
0340 1434 3023 4100 5656 8022 9595
0342 1436 3052 4120 5802 8075 9656
0435 1464 3134 4194 6187 8137 9726
0447 1547 3188 4200 6236 8178 9781
0795 1768 3239 4220 6237 8195 9932
0813 1866 3297 4405 6238 8205
0915 1923 3400 4581 6482 8209
1063 1969 3405 4609 6561 8358
1087 2108 3441 4678 6952 8432
1139 2178 3507 4703 7000 8446

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:23/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 625149
2nd Prize Rs.7000/- 25177
3rd Prize Rs.3500/-
04918 07458 10708 21163 25977
32520 59878 63927 81452 99789
4th Prize Rs.200/-
0585 0800 1047 1431 1537 3016 3851
6834 7425 9907
5th Prize Rs.100/-
0041 0470 0560 2061 2181 3144 3940
5236 8922 9893
6th Prize Rs.50/-
0038 1498 3120 5589 7025 7983 8754
0270 1598 3206 5665 7060 8094 8778
0279 1707 3368 5685 7097 8161 8985
0392 1729 3384 5745 7150 8177 9148
0488 1846 3503 5798 7181 8192 9150
0612 1916 3618 5969 7218 8256 9402
0621 1932 3637 6175 7257 8321 9527
0634 1995 3856 6349 7290 8375 9569
0745 2063 3857 6449 7334 8505 9581
0979 2203 3904 6458 7395 8539 9680
1275 2381 3947 6597 7534 8607
1278 2584 4411 6633 7543 8620
1288 2682 5139 6912 7813 8639
1398 2778 5468 6919 7875 8663
1474 2951 5532 7015 7958 8734

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 743692
2nd Prize Rs.7000/- 14652
3rd Prize Rs.3500/-
12073 12299 26069 27546 33651
36507 36661 84209 88716 88856
4th Prize Rs.200/-
0256 0516 1693 1797 2179 2365 2566
3309 5065 5928
5th Prize Rs.100/-
1875 2732 3233 3314 4782 6335 6406
8812 9022 9116
6th Prize Rs.50/-
0095 1806 3239 4365 5677 6820 8713
0195 1896 3251 4382 5681 6841 8935
0207 1916 3445 4462 5700 6858 9407
0263 1931 3482 4484 5741 7038 9427
0431 2048 3511 4485 5890 7175 9460
0497 2105 3518 4641 5891 7234 9486
0834 2330 3578 4868 6108 7334 9503
0916 2421 3602 4921 6128 7373 9669
1085 2586 3616 4928 6200 7487 9684
1105 2777 3640 4979 6210 7625 9943
1115 2943 3897 5155 6238 7842
1221 2967 4148 5178 6242 7917
1437 3033 4150 5280 6411 8100
1445 3065 4289 5365 6672 8553
1751 3210 4337 5521 6725 8684

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 234758
2nd Prize Rs.7000/- 61592
3rd Prize Rs.3500/-
00399 13073 21083 24780 26178
62785 67539 73866 80242 85329
4th Prize Rs.200/-
0267 0380 0740 1050 2531 2610 2643
4092 4378 7183
5th Prize Rs.100/-
0827 1625 2031 5202 5660 6341 6475
7801 8016 9511
6th Prize Rs.50/-
0493 2495 3568 5084 6471 7625 9232
0614 2497 3823 5126 6694 7683 9269
0770 2544 3925 5145 6728 7740 9364
0984 2673 4105 5209 6743 7941 9484
1138 2731 4222 5312 6842 7950 9632
1287 2780 4249 5356 6848 8007 9695
1631 2877 4420 5499 6868 8178 9709
1754 2889 4551 5608 6987 8410 9776
1780 2916 4603 5811 7038 8499 9819
1818 2992 4663 6043 7054 8507 9914
1918 3080 4672 6198 7269 8617
2006 3092 4678 6213 7271 8638
2093 3097 4687 6448 7302 8877
2099 3103 4717 6464 7419 9001
2207 3538 5059 6469 7587 9019

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 561273
2nd Prize Rs.7000/- 01377
3rd Prize Rs.3500/-
22476 33967 35839 43489 58910
63041 71865 75653 81201 93901
4th Prize Rs.200/-
0614 1272 1872 3278 4076 4199 4250
4260 7524 9962
5th Prize Rs.100/-
0912 2349 4012 5505 5836 6071 7161
8179 8652 9932
6th Prize Rs.50/-
0001 1576 3383 4809 6457 7638 9297
0048 1599 3391 5054 6473 7733 9343
0240 2165 3504 5222 6654 7806 9358
0298 2234 3647 5268 6765 7807 9443
0299 2253 3699 5347 6939 7907 9542
0458 2341 3770 5449 6944 8001 9577
0484 2358 4121 5474 6970 8190 9684
0716 2373 4128 5476 7053 8536 9845
1032 2500 4141 5560 7148 8538 9967
1040 2517 4150 5574 7187 8607 9979
1094 2533 4222 5959 7225 8627
1103 2743 4328 6086 7253 8630
1287 2983 4443 6130 7265 8750
1337 3188 4594 6176 7422 8882
1392 3239 4632 6179 7461 8972

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 897447
2nd Prize Rs.7000/- 75582
3rd Prize Rs.3500/-
00025 03789 08786 12160 15724
33303 37473 40519 84562 98397
4th Prize Rs.200/-
0001 0859 1826 3866 5019 6125 6500
6955 8451 9739
5th Prize Rs.100/-
0365 0868 2536 6294 8173 8688 8908
9033 9639 9983
6th Prize Rs.50/-
0205 2380 3742 5209 6428 7723 8912
0420 2412 3790 5265 6546 7812 8961
0713 2515 3818 5374 6622 7864 8971
0782 2805 3822 5474 6725 7940 9070
0934 2923 4108 5520 6759 7975 9091
1341 2982 4137 5790 6826 8011 9180
1585 3006 4156 5838 6858 8023 9264
1611 3190 4160 5842 6914 8177 9279
1797 3210 4170 5979 6995 8237 9322
1808 3307 4282 6090 7196 8263 9627
1870 3356 4419 6134 7258 8421
1882 3581 4463 6311 7443 8544
2115 3660 4619 6318 7498 8577
2238 3661 5052 6331 7580 8681
2287 3708 5133 6377 7587 8734

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 593222
2nd Prize Rs.7000/- 07627
3rd Prize Rs.3500/-
13907 24227 25408 39637 45559
55913 58120 79755 82104 84836
4th Prize Rs.200/-
0476 0637 2528 2626 3495 4491 5435
5850 7217 9230
5th Prize Rs.100/-
0019 0420 0461 6500 6812 7363 7395
9305 9453 9555
6th Prize Rs.50/-
0141 1815 3317 4875 6036 7857 8889
0167 1885 3432 4910 6298 7915 8957
0582 2062 3588 5368 6388 8046 9076
0672 2271 3814 5379 6474 8061 9119
0697 2287 3825 5548 6493 8115 9363
0872 2379 3913 5595 6676 8143 9553
1165 2430 4046 5721 6745 8252 9603
1430 2438 4081 5749 6756 8282 9756
1451 2448 4256 5779 6766 8375 9770
1455 2555 4264 5793 6871 8463 9957
1538 2633 4283 5807 6951 8467
1581 2730 4343 5817 6952 8584
1682 2883 4356 5914 7215 8654
1765 3008 4407 5916 7228 8808
1805 3287 4482 6026 7795 8830

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 124521
2nd Prize Rs.7000/- 45620
3rd Prize Rs.3500/-
17176 20128 23629 25445 25829
38446 68217 69284 77984 96943
4th Prize Rs.200/-
0249 0952 1895 3369 7026 8014 8076
8325 8703 9312
5th Prize Rs.100/-
0106 1301 1768 2202 3536 4417 5713
7899 8028 8686
6th Prize Rs.50/-
0070 1902 3468 4924 6019 7608 8991
0105 2060 3666 4949 6038 7611 9124
0163 2105 3682 5185 6069 7807 9433
0198 2292 3712 5190 6084 7821 9620
0243 2390 3757 5302 6230 7864 9779
0423 2460 3788 5304 6497 7944 9821
0433 2545 3833 5656 6916 8073 9858
0456 2824 3877 5668 6982 8186 9911
0498 2974 3985 5716 7028 8336 9940
0566 3001 4035 5722 7044 8477 9945
0790 3023 4175 5767 7204 8603
0828 3059 4490 5797 7237 8646
1423 3117 4613 5949 7279 8658
1544 3134 4634 5976 7483 8835
1858 3308 4782 5994 7607 8986

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 836439
2nd Prize Rs.7000/- 57850
3rd Prize Rs.3500/-
05856 15835 33651 42300 58997
63920 74671 76501 90257 98842
4th Prize Rs.200/-
1562 2101 2587 2982 4953 5419 5857
9143 9374 9469
5th Prize Rs.100/-
0097 0958 1043 1602 2515 5964 6596
8413 8996 9702
6th Prize Rs.50/-
0000 1414 3192 5414 6574 7797 9320
0053 1612 3267 5686 6727 7801 9360
0274 1620 3409 5775 6777 7823 9398
0282 1705 3435 5777 6860 8245 9410
0300 1969 3599 5885 6879 8374 9538
0333 2145 3661 5886 6889 8394 9711
0349 2178 4074 5887 7050 8583 9726
0407 2511 4186 5977 7111 8610 9772
0682 2559 4437 5993 7157 8862 9878
0839 2592 4684 6097 7195 8904 9940
1196 2644 4811 6135 7202 9090
1206 2802 4997 6292 7394 9128
1260 2827 5091 6328 7516 9144
1323 3094 5119 6357 7675 9178
1401 3129 5375 6415 7687 9249

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 625798
2nd Prize Rs.7000/- 36692
3rd Prize Rs.3500/-
14336 25498 36109 47329 58414
58901 69821 71606 82407 93629
4th Prize Rs.200/-
0900 1037 1150 5164 5908 6103 6233
6920 7682 9975
5th Prize Rs.100/-
0655 2888 3469 3491 3694 5201 6147
6293 7068 8226
6th Prize Rs.50/-
0020 1707 3552 5215 6322 8088 8960
0107 1766 3711 5270 6323 8194 9001
0155 1888 3796 5362 6340 8335 9280
0305 1902 4085 5548 6428 8365 9319
0384 1921 4088 5614 6532 8409 9379
0455 1953 4107 5759 6555 8424 9481
0550 2030 4144 5947 6637 8479 9544
0683 2496 4274 5957 7057 8502 9601
0916 2529 4530 6187 7075 8590 9662
0979 2846 4549 6217 7174 8630 9754
1173 3025 4639 6269 7236 8729
1280 3038 4714 6301 7283 8732
1323 3281 4881 6302 7409 8796
1563 3503 5066 6303 7771 8838
1648 3524 5081 6321 8070 8915

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 357477
2nd Prize Rs.7000/- 24875
3rd Prize Rs.3500/-
13946 24606 35134 46680 57287
57907 68565 79820 81718 92205
4th Prize Rs.200/-
0501 3632 4137 5266 5689 5714 6663
6707 7026 7871
5th Prize Rs.100/-
0367 0629 0823 1073 2579 3761 4505
6692 7031 9675
6th Prize Rs.50/-
0396 1610 3578 4527 6269 7441 8739
0401 1666 3601 4727 6436 7494 8764
0531 1894 3689 4772 6454 7531 8949
0554 1973 3735 5168 6584 7734 8957
0607 2043 3753 5287 6642 7809 9023
0635 2109 3835 5408 6776 7961 9076
0661 2360 3857 5579 6785 8075 9159
0893 2553 3887 5586 6914 8144 9330
1008 2761 3899 5587 6933 8325 9384
1036 3059 3930 5595 7016 8375 9693
1068 3087 4033 5630 7091 8512
1160 3299 4091 5659 7164 8532
1217 3379 4257 6057 7386 8534
1328 3406 4389 6152 7390 8582
1365 3564 4403 6185 7419 8697

# రాష్ట్రంలో తాజా కేసులు 69

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్23:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,640 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7269 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,68,152మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,987 మంది కోలుకోగా (99.45శాతం) ఆదివారం70 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్‌కేసులసంఖ్య 542కు చేరింది. ఆదివారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో 43 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై దీపావళి శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్23:** దీపావళి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తి చాటి చెప్పేలా స్థానిక ఉత్పత్తులతోనే దీపావళి పండుగ జరుపుకోవాలని రాష్ట్ర గవర్నర్ సూచించారు. దీపావళి అంటేనే, ప్రతి ఒక్కరి జీవితంలో చీకట్లను పారద్రోలి కొత్త కాంతులు విరజిమ్మేలా ఆనందం,సంతోషాలను తీసుకొస్తుందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో స్వదేశీ తయారీదారుల జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని తమిళిసై పిలుపునిచ్చారు. దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు,సంతోషం,శ్రేయస్సు, కొత్త ఆలోచనలు, అదర్శాలను తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

# సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్22:** దీపావళి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలందరికీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని దేశ ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకొంటారని సిఎం అన్నారు. అజ్ఞానాంధకారాన్ని పారదోలి జ్ఞానపుకాంతులు ప్రసరింప చేయడమనే తాత్వాన్ని దీపావళి మనకు నేర్పుతుందన్నారు. తెలంగాణ మాదిరే,దేశ ప్రజలందరి జీవితాల్లో ఆనందపు ప్రగతి కాంతులు వెల్లి విరియాలని,సుఖ శాంతులతో సిరి సంపదలతో తుల తూగాలని,దీపావళి సందర్భంగా సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. బాణా సంచా వెలిగించే సందర్భంలో ప్రమాదాలకు గురికాకుండా భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ప్రజలను,సిఎం కెసిఆర్ కోరారు.

# ఎంపి కోమటిరెడ్డికి షోకాజ్ నోటీసు

≫ పది రోజుల్లో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని సూచించింది. ఆడియో టేపుల, వీడియో టేపులపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డికి ఓటేయాలని చెప్పిన వాయిస్ రికార్డు సోషల్ మీడియాలో వైరస్ అవుతుంది. మీ వైఖరి పార్టీ క్రమశిక్షణ కిందకు వస్తుంది. పార్టీ రాజ్యాంగం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదు అంటూ ఏఐసిసి కార్యదర్శి తారిక్ అన్వర్ షోకాజ్ నోటీసుల్లో పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మణికం ఠాగూర్ ఇచ్చిన సమాచారం మేరకు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ వివరణ కోరారు.

# దేశ రాజధానిలో 'నిశ్శబ్ద దీపావళి'

≫ ఉండనున్నది.. గత కొన్నేళ్లుగా ఢిల్లీని వాయు కాలుష్యం వెంటాడుతోంది. దాంతో, ఢిల్లీ ప్రజలు దీపావళి సంబరాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఎవరైనా స్వచ్ఛందంగా జరుపుకుందామని భావించినా ప్రభుత్వం విధించిన నిషేధాజ్ఞల మధ్య అది సాధ్యంకాని పరిస్థితే.. 40 రోజులు ముందుగానే(సెప్టెంబర్ 14న) బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించింది. నిషేధం కఠినంగా అమలు జరిగేలా చూడటం కోసం 408 బృందాలతో పటిష్ఠ నిఘాను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.

కాలుష్య నియంత్రణ కోసం ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం తీసుకున్న కొన్ని కఠిన నిర్ణయాల వల్ల ఈసారి కొంతమేర వాతావరణం మెరుగుపడింది. దీపావళికి ఓరోజు ముందు(ఈ నెల 23న) వాయు కాలుష్యాన్ని లెక్కిస్తే గత ఏడేళ్లకన్నా కనిష్ఠస్థాయి నమోదైంది. గాలి నాణ్యతా సూచి(ఎక్యూఐ)లో 265 పాయింట్లు నమోదయ్యాయి. గతేడాది దీపావళికి ముందురోజున నమోదైన 314 పాయింట్లకన్నా ఇది చాలా తక్కువే.



అయోధ్యలోని రామ్‌లాలా మందిరంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# రేపు పాక్షిక సూర్యగ్రహణం

≫ అరుదైనదిగా ఆగమన పండితులు చెబుతున్నారు. అయితే సోమవారం నాటి అమావాస్య నాడు కాకుండా మంగళవారం నాటి అమావాస్య నాడు సూర్య గ్రహణం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది దీపావళి పండగ ఒక్క రోజు ముందుగా సోమవారం నాడు జరుపుకుంటుండడం విదితమే. భారతదేశంలో సూర్యాస్తమయ సమయంలో ఈ గ్రహణం కనిపించనుంది. ఇదే సమయంలో యూరప్ సహా పలు దేశాల్లో ఈ గ్రహణం పూర్తిగా కనిపించ నుంది. తెలుగు రాష్ట్రాల్లో సాయంత్రం 4.29 గంటల నుంచి 5.42 గంటల వరకు అంటే దాదాపు గంటా 15 నిమిషాల పాటు ఈ గ్రహణం వుంటుంది. తెలుగు రా ష్ట్రాల్లో ఈ గ్రహణం పాక్షికంగానే కనిపించనుంది. దేశంలోని అండమాన్ నికోబార్ దీవులతో పాటు ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశ వ్యాప్తంగా ఈ పాక్షిక సూర్య గ్రహణం కాస్త అటుఇటుగా గంటా 15 నిమిషాల నుంచి గంటా 20 నిమిషాల వరకు కనిపించనుంది. సూర్యగ్రహణం సందర్భంగా దేశ వ్యాప్తంగా అన్ని దేవాలయాలను మూసివేయనున్నారు. అయితే ఎపిలోని ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి మాత్రం యధావిధిగా తెరిచే వుంటుంది. పార్వతి అమ్మవారితో కలిసి ల యకారుడు మహా శివుడు కొలువు తీరిన ఈ పుణ్యక్షేత్రంలో రాహు, కేతువులకు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వుండడంతో అన్ని గ్రహణాల సందర్భంగా ఈ క్షేత్రాన్ని తెరిచే వుంచుతారు. కాగా పాక్షిక సూర్య గ్రహణం హైదరాబాద్‌లో నాలుగు గంటల 49 నిమిషాల నుంచి, విశాఖలో ఐదు గంటల ఒక ని మిషం నుంచి చూ డవచ్చని బిర్లా ప్లానిటోరియం అధికారులు చెబుతున్నారు. కాగా పాక్షిక సూర్య గ్రహణా న్ని ఆంషిక్ సూర్య గ్రహణంగా కూడా పిలుస్తారు. దీని తరువాత 2027 ఆగస్టు రెండవ తేదీన సంపూర్ణ సూర్యగ్రహణం ఏర్పడనుంది.

**తులారాశిపై ప్రభావం చూపనున్న గ్రహణం.**

ఇదిలావుండగా దీపావళినాటి సూర్య గ్రహణం తులారాశి వారిపై ప్రభావం చూపనుందని ప్రముఖ ఆగమన పండితుడు శేషం రామచంద్రాచార్య తెలిపారు. పాక్షిక సూర్య గ్రహణ సమయం ఈ రాశి వారికి అనుకూలంగా లేదని ఆయన వెల్లడించారు. గ్రహణం సమయంలో సూర్యుడు తులారాశిలో వుంటాడని, ఈ సమయంలో ఈ రాశివారు పూజలు చేయడం మంచిదని ఆయన తెలిపారు. కాగా ఈ గ్రహణం సందర్భంగా 12 గంటల ముందే సూతకాలం ప్రారంభమవుతుందని, గ్రహణం వీడిన త రువాత సూతకం ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రహణం సమయంలో గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా వుండాలని రామచంద్రాచార్య తెలిపారు. గ్రహణం సమయంలో సూర్య భగవానుడికి అంకితమైన మంత్రాలను పఠించాలని ఆయన కోరారు. గ్రహణం రోజున ఉదయం ఎనిమిది గంటలలోపే పూజాధికాలు పూర్తి చేయాలని, ఆ తరువాత ఇళ్లలోని పూజా గృహాలను మూసి వేయాలని, గ్రహణం ముగిసిన గంట తరువాత శుద్ధి చేసి, తిరిగి పూజాధికాలు నిర్వహించాలని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

**24-10-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి స్వాతి
చతుర్దశి సా.04-22; హస్త మ.02-37
వర్జ్యం రా.10-41 ల 12-17
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. చర్చలు వాయిదా వేయడం మంచిది.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. దేవాలయం సందర్శిస్తారు.

**కర్కాటకం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. సమయస్ఫూర్తితో వ్యవహరిస్తారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు. ధన యోగం.

**తుల:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**వృశ్చికం:** ఊహించని ధన లాభ సూచనలున్నాయి.అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. వ్యాపారులకు ఆశించిన లాభాలుంటాయి.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. విశేష వస్తువులు కొనుగోలు.

**కుంభం:** శుభ వార్తలు వింటారు. ఉద్యోగులకు అదనపు ఆదాయం లభిస్తుంది.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. కుటుంబ ఖర్చులు అధికంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వారం - వర్జ్యం

**25-10-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి స్వాతి
అమావాస్య మ.03-55; చిత్త మ.02-50
వర్జ్యం సా.05-34 ల 06-20
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వాహన ప్రాప్తి.

**వృషభం:** వ్యాపారులకు లాభదాయకం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** అకారణంగా మనోవేదనకు లోనవుతారు.చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కర్కాటకం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**సింహం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. ఉద్యోగులకు శుభ యోగం. వాహన ప్రాప్తి.

**కన్య:** విద్యార్థులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి. ప్రయాణం వాయిదా.

**తుల:** వాక్చాతుర్యంతో అన్ని పనులు చక్కబెట్టుకుంటారు. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** దేవాలయాలు సందర్శిస్తారు. చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**మకరం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**మీనం:** వివాదాలకు దూరంగా ఉండండి. అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్
విద్యుత్ సౌధ :: హైదరాబాద్ - 500 082 ఆఫీస్: PABX: 040-23396000
ఇ-టెండర్ ప్రకటన
TSTRANSCO (ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్) ఈ దిగువ సామగ్రి సరఫరా నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ క్రింద ఆన్‌లైన్‌లో బిడ్స్ కోరుతోంది.

| క్ర.సం. | టెండర్ స్పెసిఫికేషన్ నం. | సామగ్రి వివరణ |
|---|---|---|
| 1 | TSPMM41-31/2022 | 132kV PTs/Metering PTs |
| 2 | TSPMM41-32/2022 | 220kV and 132kV సర్క్యూట్ బ్రేకర్స్ |
| 3 | TSPMM41-33/2022 | 33kV వ్యాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్స్ |

బిడ్డర్లు ఇ-ప్రొక్యూర్‌మెంట్, మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in (తెలంగాణ రాష్ట్రం) నుండి టెండర్ షెడ్యూలు డౌన్‌లోడ్ చేసుకొని తదుపరి వివరాలు పొందవచ్చును. సంప్రదించు నం.లు: ది చీఫ్ ఇంజనీర్/P&amp, MM, TSTransco, ఫోన్: 040-23396000, Extn: 3670/3583/3276/3522, ఫ్యాక్స్: 040-23303736, www.tstransco.in
R.o.No: 32/22 సం/- చీఫ్ ఇంజనీర్/P&MM

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఖమ్మం
: fb.com/vaartha
epaper.vaartha.com WWW.VAARTHA.COM
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 264, పేజీలు : 10+4 వెల : 6.50



# హై ఓల్టేజి మ్యాచ్‌లో పాక్‌పై భారత్ గెలుపు

## ఒంటిచేత్తో మ్యాచ్ గెలిపించిన విరాట్ కోహ్లీ

**మెల్‌బోర్న్:** నరాలు తెగే ఉత్కంఠతో నువ్వానేనా అనే రీతిన సాగిన మ్యాచ్‌లో చిట్టచివరి బంతితో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది. మెల్‌బోర్న్‌క్రికెట్‌స్టేడియంలో జరిగిన ఈమ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్ల తేడాతో అద్భుత విక్టరీ నమోదుచేసింది. నువ్వానేనా అన్నట్లుసాగిన మ్యాచ్ లో టీమిండియాదే పైచేయిగా నిలిచింది. ముఖ్యంగా మాజీ సారథి విరాట్‌కోహ్లీ సంచలన ≫2

## శుభాకాంక్షలు



దీపావళి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు

-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**

పండుగ సందర్భంగా సోమవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 26వ తేదీ బుధవారం.

# రేపు పాక్షిక సూర్యగ్రహణం



సూర్యగ్రహణం (ఫైల్)

## తెలుగు రాష్ట్రాల్లో గంటపైగా కనిపించే అవకాశం

**హైదరాబాద్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన అంటే మంగళవారం సూర్య గ్రహణం సంభవించనుంది. ఈ ఏడాది ఇదే చివరి సూర్యగ్రహణం. భూమికి సూర్యుడికి మధ్య చంద్రుడు వచ్చినపుడు భూమి మీద కొంత భాగానికి కానీ పూర్తిగా కానీ సూర్యుడు కొంతసేపు కనబడకుండా పోవడాన్నే సూర్య గ్రహణం అంటారనేది తెలిసిందే. ఇదే భూమికి చంద్రుడికి మధ్య సూర్యుడు వస్తే దీనిని చంద్ర గ్రహణంగా పిలుస్తారు. ఈ ఏడాది ఇది చివరి సూర్య గ్రహణంగా చెప్పాలి. ఈ ఏడా ది ఆశ్వయుజ మాసం లో అమావాస్య సోమవారంతో పాటు మంగళవారం కూడా వస్తుండడం విశేషం. సాధారణంగా అమావా స్య రెండు రోజుల పాటు రావడం, అ ది కూడా దీపావళి పండగ పర్వదినాన రావడం ≫2



ఆదివారం మక్తల్ వద్ద తెలంగాణలోకి ప్రవేశించిన రాహుల్ భారత్ జోడో యాత్ర

# రాష్ట్రంలోకి రాహుల్

## మక్తల్ వద్ద ప్రవేశించిన జోడో యాత్ర

### ఘనంగా స్వాగతం పలికిన రేవంత్, భట్టి, ఉత్తమ్, యాష్కీ ప్రభృతులు

### తోపులాటలో పలువురికి గాయాలు

### నేటి నుంచి మూడు రోజులు రాహుల్ విరామం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్23:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' ఆదివారం తెలంగాణలోకి ప్రవేశించింది. మక్తల్ దగ్గర కృష్ణా బ్రిడ్జి పైనుంచి రాహుల్ గాంధీ రాష్ట్రంలోకి అడుగు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, సీనియర్ నేతలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి,మధుయాష్కీ తదితరులు,కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికారు. ≫2

# ముదురుతున్న 'పోస్టర్‌వార్'




## మునుగోడులో తారస్థాయికి చేరిన ప్రచారం

### రంగంలోకి ప్రధాన నేతలు

### కాంగ్రెస్, బిజెపి వర్గాల మధ్య ఘర్షణ... స్రవంతి ధర్నా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్23:** మునుగోడు ఉపపోరులో పార్టీల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. పోలింగ్‌కు పదిరోజులు గడువే ఉండటంతో నేతలంతా విస్తృతంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. పల్లెపల్లెన మోహరించిన నేతలు ఇంటింటి ప్రచారం సాగిస్తుండగా, రాష్ట్ర స్థాయి నాయకత్వం గెలుపుకోసం సామాజిక వర్గాల వారీగా కలిసే ప్రయత్నం చేస్తున్నారు. కూసుకుంట్లను గెలిపించాలంటూ మంత్రులు,ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం చేస్తున్నారు. బిజెపి అభ్యర్థికి కోమటిరెడ్డికి ఓటేయాలంటూ కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్,బండి సంజయ్ అభ్యర్థిస్తున్నారు. పాల్వాయి స్రవంతికి పట్టం కట్టాలంటూ స్థానిక నేతతలో పాటు జానారెడ్డి విజ్ఞప్తి చేశారు. మునుగోడు ఉప ఎన్నిక న్యాయానికి, అన్యాయానికి, ధర్మానికి-అధర్మానికి మధ్య జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలం రతపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మద్యం,మాంసం, మనీ అక్రమంగా పంచుతూ ఎలాగైనా గెలవాలని టిఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. టిఆర్ఎస్ సర్కార్ తప్పుడు విధానాల ద్వారా మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రం అప్పుల పాలైందని మండిపడ్డారు. మునుగోడు ఓటర్లను టిఆర్ఎస్ ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా బిజెపి గెలుపు ఖాయమని సర్వేలు అదే చెబుతున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. మునుగోడు ఓటర్లతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ లక్ష్మణ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో కలిసి పాల్గొన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో మునుగోడు అభివృద్ధి చెందుతుందని, రాత్రికి రాత్రి రోడ్లు వేశారని నేతలు స్పష్టం చేశారు. నాంపల్లి మండలం సుంకిశాల వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాంగ్రెస్,బిజెపి కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. వాహనానికి సైడ్ ఇవ్వకపోవడంతో వివాదం మొదలైంది. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి వాహనానికి సైడ్ ఇవ్వలేదని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలే గొడవకు దిగారంటూ బిజెపి ఆరోపించింది. ఘటనపై జిల్లా ఎస్పీకి పాల్వాయి స్రవంతి ఫిర్యాదు చేశారు. తమపై డాడి చేసిన బిజెపి కార్యకర్తలను అరెస్ట్ చేయాలంటూ నాంపల్లి అంబేడ్కర్ సర్కిల్‌లో పాల్వాయి స్రవంతి ధర్నాకు దిగారు. ఉప ఎన్నికల నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలో ఫ్లెక్సీలు,బ్యానర్ల వార్ ఉధృతమైంది. మొన్నటి వరకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని,రోడ్డు వేస్తేనే మా ఊళ్లో ఓట్లుఅడగాలని గ్రామాల్లో ప్రజలు ఫ్లెక్సీలు పెట్టారు. ఇప్పుడు రాజకీయ పార్టీల కార్యకర్తలు,నేతల పరస్పర విమర్శలు, ఆరోపణలతో పోస్టర్లు వేసుకుంటున్నారు.మొన్నటి వరకు బిజెపి నేతలు,ఆ పార్టీ అభ్యర్థిని ఉద్దేశిస్తూ పోస్టర్లు వెలియగా, తాజాగా టిఆర్ఎస్ నేతలను ఉద్దేశిస్తూ పోస్టర్లు పడ్డాయి. మునుగోడు నియోజకవర్గంలోఆగస్టు నెల నుంచే పోస్టర్ల గోల మొదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందే కొన్ని ≫7

# దేశ రాజధానిలో 'నిశ్శబ్ద దీపావళి'

## బాణాసంచా నిషేధంతో ఢిల్లీ ప్రజలు సంబరాలకు దూరం

**న్యూఢిల్లీ:** దేశ ప్రజలు దీపావళి పండుగను ఈసారి ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. కొవిడ్ మహమ్మారి దాదాపు కనుమరుగైనవేళ జరుపుకోనున్న తొలి దీపావళి కావడంతో అంతా సంబరాలకు సిద్ధమవుతున్నారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో దీపావళి పండుగను సోమవారం జరుపుకోనున్నారు. తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఇదే రోజును తమ సిబ్బందికి సెలవుగా ప్రకటించాయి. దాంతో, అంతా దీపావళి సంబరాలకు ఓరోజు ముందునుంచే సిద్ధమవుతున్నారు. కానీ, దేశ రాజధాని ఢిల్లీ పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ≫2



## ఎంపి కోమటిరెడ్డికి షోకాజ్ నోటీసు

### ఆడియో టేపులపై వివరణకు 10 రోజుల గడువు

**హైదరాబాద్, అక్టోబరు 23 ప్రభాత వార్త:** భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కాంగ్రెస్ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీలో ఉంటూనే కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయడం, పార్టీ శ్రేణుల నమ్మకాన్ని దెబ్బదీసేవిధంగా మాట్లాడటం వంటి పరిణామాలను తీవ్రంగా పరిగణించింది. క్రమశిక్షణ చర్యల కింద షోకాజ్ నోటీసులను జారీ చేసింది. ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలపై ఏఐసిసి ఆగ్రహం వ్యక్తంచేసింది. ≫2

# ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిన టిఆర్ఎస్

## -బూర నర్సయ్యగౌడ్



**చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:** ఉద్యమకారుల పార్టీగా ఉన్న టిఆర్ఎస్ నేడు కేసిఆర్ అహంకారంతో ఉద్యమ ద్రోహుల పార్టీగా మారిందని మాజీ ఎంపీ, బిజెపి నాయకులు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం చిన్నకొండూరు, పెద్దకొండూరు, మసీదుగూడెం, శేరిల్లా, మందోళ్లగూడెం, సప్పిడోళ్లగూడెం, కుంట్లగూడెం, నేలపట్ల, జైకేసారం, లింగోటం గ్రామాల్లో రాజగోపాల్‌రెడ్డి బూర నర్సయ్యగౌడ్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కూన శ్రీశైలం,రాకేష్‌రెడ్డిలతో కలిసి ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్న నాటి నుంచి నేటి వరకు కేసిఆర్ అహంకారం రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ఉద్యమ కారులను అవమానపర్చుతూ, పార్టీలోకి తెలంగాణ ద్రోహులను తీసుకుని ఉద్యమ కారులను అవమానపర్చుతున్నారన్నారు. దీని పలితంగానే వివేక్ వెంకటస్వామి, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, తాను రాజీనామా చేసినట్లు తెలిపారు. ప్రగతి భవన్ గేట్లు ఓపెన్ కావాలంటే మునుగోడు ఉపఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. టిఆర్ఎస్‌లో బిసిలను చిన్న చూపు చేసేవారని, తాను రాజీనామా చేయడంతో పది మంది బిసిలను పిలుచుకుని టిఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, రాజగోపాల్‌రెడ్డి గెలుపుతో టిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోతుందన్నారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న 18 మంది కాంగ్రెస్ ఎమెమ్మెల్యేలను సభకు ప్రజలు పంపితే 12 అసెంబ్లీలో ప్రశ్నించే గొంతు ఉండ వద్దని కేసిఆర్ 12 మంది ఎమ్మెల్యేలను కొన్నాడన్నారు. తాను అమ్ముడు పోయాడని అంటున్నారు కాదా.. అమ్ముడు పోయే వాడినే అయితే ఆ 12 మంది ఎమ్మెల్యేలతో పాటు తాను టిఆర్ఎస్‌లోకి వెళ్లేవాడిని కాదా అన్నారు. మునుగోడు మసమస్యలు పరిష్కారం కోసం వంద సార్లు అడిగినా అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా నిజమైన ఉద్యమ కారులను అణచివేశాడన్నారు. బంగారు తెలంగాణ అంటూ కేసిఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా తీర్చిదిద్దుకున్నాడన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో నిధులు లేక పిల్లాయిపల్లి కాలువ నిర్మాణం చేపట్టలేక కాంట్రాక్టరు వెళ్లిపోతే తన సొంత నిధులు రూ.30 కోట్లు వెచ్చించి ఈ ప్రాంత రైతుకలు సాగునీరు అందించానన్నారు. ప్రతి గ్రామలో సమస్యలు ఉన్నాయని తన దృష్టికి తీసుకువస్తే తన సొంత నిధులు వెచ్చించి సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడ్డానన్నారు. తాను అమిత్‌షాను కలిసిన నాడే నా పని అయిపోయిందని కేసిఆర్‌లో వంకు పుట్టుకుందన్నారు. దెబ్బకు గట్టుప్పల్ మండలాన్ని ప్రకటించి గ్రామానికి ఒక ఎమ్మెల్యేను ఇంచార్జీగా, ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకువచ్చానన్నారు. ఈటెల రాజేందర్‌ను ఓడించేందుకు దళిత బంధు తీసుకరాగా, మునుగోడులో తనను ఓడించేందుకు గొల్ల కురుమల ఖాతాల్లో డబ్బులు వేశారన్నారు. బిజెపి కాస్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాజగోపాల్‌రెడ్డి మునుగోడు సమస్యలను పరిష్కరించేందుకు తన పదవికి రాజీనామా చేశాడన్నారు. మునుగోడు సమస్యలను పరిష్కరించేందుకు రాజగోపాల్‌రెడ్డి నిధులు అడిగితే ప్రకటనల పేరా రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టారన్నారు. కానీ ప్రజా సమస్యలపై రాజగోపాల్‌రెడ్డి తన సొంత నిధులు వెచ్చించి ప్రజలకు అండగా ఉన్నాడన్నారు. ప్రజలకు అండగా ఉండే రాజగోపాల్‌రెడ్డి లాంటి వ్యక్తిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# దగ్ధమైన బాణాసంచా షాపులు

## విజయవాడలో ఘోర అగ్ని ప్రమాదం.. ఇద్దరు వ్యక్తులు మృతి



విజయవాడలో దగ్ధమవుతున్న షాపులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 23,ప్రభాతవార్త** బెజవాడలో ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.విజయవాడ,గాంధీనగర్‌లో ఉన్న జింఖానా మైదానంలో దీపావళి నిమిత్తం ఏర్పాటు చేసిన మందుగుండు సామాగ్రి షాపుల్లో ఒక్కసారిగా ఆదివారం ఉదయం మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 15,16,17 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. ఉదయం షాపుల్లోకి టపాసులు దిగుమతి చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలియవచ్చింది. ఈ ప్రమాదంలో బెజవాడకు చెందిన కాశి,పిడుగురాళ్ళకు చెందిన సాంబలు అగ్నికీలలకు ఆహుతయ్యారు. వీరిద్దరు 15వ నెంబరు షాపులో పనిచేస్తూ ప్రమాదం బారిన పడ్డారని పోలీసులు భావిస్తున్నారు.తొలుత మూడు స్టాళ్ళలో ప్రమాదం చోటు చేసుకోగా అనంతరం అగ్ని కీలలు 18 షాపుల వరకు వ్యాపించాయి.అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఎట్టకేలకు అదుపులోకి తెచ్చారు.జింఖానా గ్రౌండ్‌లో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసామని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయన హుటాహుటిన సంఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారన్నారు.ప్రమాదం జరిగిన వెంటనే అది చూసిన ఒక వ్యాపారికి గుండెపోటు రాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. ఉదయం షాపుల్లోకి టపాసులు దిగుమతి చేస్తుండగా ఈ ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. ఫైర్ నిబంధనలు పాటించిన వారికే అనుమతులిచ్చామన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు బెజవాడకు చెందిన కాశి,పిడుగురాళ్ళకు చెందిన సాంబగా గుర్తించామన్నారు.ప్రమాదానికి సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు. దర్యాప్తులో మిగిలిన విషయాలు తేటతెల్లమవుతాయని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఉదయం గాంధీనగర్ లోని జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాల సముదాయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం పట్ల సిపిఎం పార్టీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆ పార్టీ తరపున సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు,ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.కాశీనాథ్,విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ కార్యదర్శి రమణారావు తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ జింఖానా గ్రౌండ్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలకు అనేక నిబంధనలు పెట్టిన ప్రభుత్వం పెద్ద సంఖ్యలో బాణ సంచా దుకాణాలకు ఎలా అనుమతిచ్చిందో సమాధానం చెప్పాలన్నారు.అంతేకాక పెట్రోలు బంకు సమీపంలో టపాసుల షాపులకు ఎలా అనుమతించారని ఆయన ప్రశ్నించారు.ఈ ఘటనకు ప్రభుత్వమే భాధ్యత వహించాలని, దీనిపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని రూ.25లక్షల చొప్పున నష్టపరిహారాన్నివ్వాలని డిమాండ్ చేశారు.

## కోరుట్లలో కారు, బస్సు ఢీ

### ముగ్గురి మృతి

7లో

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఆటో

### ముగ్గురి దుర్మరణం

6లో

## టిఆర్ఎస్ గూటికి ఆనంద్ భాస్కర్!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్23:** మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నిక వేళ బిజెపికి మరోఎదురు దెబ్బతగిలింది. ఇప్పటి వరకు ఆ పార్టీలో ఉన్న మాజీ ≫7

# తిరుమల బస్సులకు ఏదీ ప్రత్యేకత!

## శంఖు చక్రనామాలు కనుమరుగు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పపంచప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండకు ప్రయాణీకులను చేరవేసేందుకు ప్రధాన మార్గాలైన ఆర్టీసి బస్సులు కీలకం. సాక్షాత్తు ఏడుకొండల వెంకన్న దర్శనానికి గతంలో దేశంలోని అనేక ప్రాంతాల నుంచి తిరుమలకు వచ్చే సామాన్య భక్తులు సులభంగా కొండకు నడిచే ఆర్టీసి బస్సులను గుర్తించేలా ,బస్సు ముందుభాగంలో శంఖుచక్రంనామాలు ఉండేవి. ఈ గుర్తులతోనే ఒకప్పుడు సామాన్యభక్తులు, గ్రామీణప్రాంత ప్రజలు తిరుమల బస్సు అంటూ ఠక్కున గుర్తుకొచ్చేలా ఉండేది.

ఈ గుర్తులను ఆర్టీసి అధికారులు రానురాను చెరిపివేసేలా పనితీరు మారింది. ఇప్పుడు ఆపదమొక్కులవాడు... అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. వీరిలో దేశంలోని పలు రాష్ట్రాల నుంచి వస్తున్న వాళ్ళు కూడా ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి తమ మొక్కులు తీర్చుకునేందుకు వస్తున్న భక్తుల్లో ఊరిపేర్లున్న బోర్డులు చదవలేనివారు ఉంటారు. అలాంటి వాళ్ళు సులభంగా తెలుసుకునేలా గతంలో ఆర్టీసి అధికారులు తిరుమల-తిరుపతి మధ్య నడిచే బస్సులకేగాక ఈ డిపోల పరిధిలో బయటిప్రాంతాలు, బయటి రాష్ట్రాలనుంచి తిరుమలకు వచ్చేవాటికి కూడా శంఖుచక్రనామాలు గుర్తు ఉండేవి. ఈ గుర్తులను బట్టి కొండ బస్సు అనేవారు. దీంతో కొండకు నడిచే ఆర్టీసి బస్సులను సులభంగా గుర్తించ వారు. అయితే ఆర్టీసి బస్సుల్లో మార్పులు, ఏడాదికేడాది కొత్త బస్సులు వస్తున్నా ఆచారం మాత్రం పాటించడం లేదు.

పూర్తిగా భక్తిభావం మరచిపోయి భక్తులకు తిరుమల బస్సులు తెలిసేలా చూడాల్సిన వాళ్ళు ఏదో మొక్కుబడిగా ఆదాయం వస్తే చాలని బస్సులను నడుపుతున్నారు. తిరుమల-తిరుపతి మధ్య ప్రస్తుతం 450వరకు ఆర్టీసి బస్సులు నడుస్తున్నాయి. ఇందులో తిరుమల డిపో,తిరుపతి,అలిపిరి,మంగళం డిపోలు స్థానికంగా ఉన్నా పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి. చిత్తూరు 1,2, డిపోలు, పలమనేరు, కుప్పం, మదనపల్లి 1,2 డిపోలు ,పుంగనూరు, వెంకటగిరి, గూడూరు డిపోల నుంచి సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సులు నేరుగా తిరుమలకు రాకపోకలు ఉన్నాయి. ఈ బస్సులను గ్రామీణప్రాంత ప్రజలు గుర్తించేలా శంఖుచక్రనామాలు ఉండాలి. అయితే ఇవన్నీ కనుమరుగయ్యాయి. ఇప్పటికైనా ఆర్టీసి అధికారులు తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులకు అటు భక్తుల్లో ఇటు ఆర్టీసి సిబ్బందిలో భక్తిభావం పెంచేలా శంఖుచక్రనామాలు గుర్తులేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

పేదరికం, అసమానత్వాల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనజాలదు.

-నెహ్రూ

# బ్రిటన్ అస్థిరతకు 'బ్రెగ్జిట్' బీజం


ఆర్థికవ్యవస్థను పునరుజ్జీవింప చేస్తానని, బ్రిటన్ ఆర్థికవృద్ధికి బాటలు వేస్తామని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టి ప్రజల జీవన వ్యయాలను తగ్గించేదిశగా ప్రణాళికలు వేస్తామని హామీలు కుమ్మరించి పదవిలోకి వచ్చిన లిజ్‌ట్రస్ ఆచరణలో విఫలం కావడం ఇపుడు మళ్లీ కొత్తనేత ఎన్నికకు మూలం అయింది. 45రోజులకే రాజీనామా చేసిన, ప్రపంచ రికార్డు మాత్రం సొంతం చేసుకోగలిగిన లిజ్‌ట్రస్ తన సొంత కన్సర్వేటివ్ పార్టీనుంచే తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొనడం, అవిశ్వాసం ఎదుర్కొనేందుకు చేరువకాబోతున్న తరుణంలో రాజీనామా చేసి ఒకవిధంగా తన ప్రతిష్టను కాపాడుకోగలిగింది. అయితే ఇపుడు బ్రిటన్ కొత్తప్రధాని ఎన్నిక మళ్లీ చిక్కుముడులతో కూడుకుని ఉంది. గత ప్రధాని బోరిస్ జాన్సన్‌పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. ఆయన రాజీనామాకు కారణంగా బోరిస్ మద్దతుదారులు పేర్కొంటున్న భారతీయ మూలాలున్న ప్రజాప్రతినిధి మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్‌తోపాటుగా మరికొందరి పేర్లువస్తున్నాయి. వాస్తవానికి బ్రెగ్జిట్‌తోనే బ్రిటన్‌లో రాజకీయ అస్థిరతకు బీజం పడింది. ఆరేళ్లలో ఐదుగురు ప్రధానులు మారినా అస్థిరత మాత్రం ఎక్కడా తెరమరుగు కాలేదు. నేతల తీరు మారలేదు. ప్రస్తుతం ఉన్న వారిలో రిషిసునక్‌పేరు వినిపిస్తున్నా బోరిస్ జాన్సన్ గద్దెదిగడానికి రిషి ఒక్కరే ప్రధాన కారకులని, అసమ్మతికి బీజం వేసి అస్థిరతకు కారణం అయ్యారన్న విమర్శలు ఆయనపై ఉన్నాయి. దీనితో ఎక్కువమంది పార్టీ ఎంపిలు సునక్ ప్రధానిగా స్వీకరించేందుకు సుముఖంగా లేరు. పార్టీగేట్ కుంభకోణంలో ఇరుక్కుని టోరీ ఎంపిల అసమ్మతికి కారణమై రాజీనామా చేసిన బోరిస్‌జాన్సన్‌తోపాటు పెన్నీ మోర్డాంట్ మరికొందరి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఇపుడు మళ్లీ పార్లమెంటు ఎన్నికలకు సిద్ధం అవుతారా? లేక మరోసారి అభిప్రాయసేకరణతో టోరీ ఎంపిల సమ్మతితో మరొకరిని నామినేట్ చేస్తారా అన్నది సందిగ్ధంగా ఉంది. ఇపుడు ప్రధానిగా ఎవరు పదవిని చేపట్టినా బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడం, ద్రవ్యోల్బణం అరికట్టి ప్రజల సంక్షేమానికి బాటలువేసే ప్రతినిధి అవసరం. అలాగే బ్రెగ్జిట్ అనంతర పరిణామాలను సులువుగా అధిగమించే సత్తాశక్తి సామర్థ్యాలున్న నేతకావాలి. ఆర్థిక వ్యవస్థపై సంపూర్ణ అవగాహన, పరిపాలన అనుభవంతోపాటు దౌత్యబంధాలు, విదేశీ వాణిజ్యబంధాలు ఎక్కువ నెరపగలిగే నిపుణుడు ఇపుడు బ్రిటన్‌కు అవసరం. ఒకప్పుడు దేశాలను ఏలిన రాజ్యంగా ఉన్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరత చోటుచేసుకుంది. ప్రధాని పదవిలోకి ఎవరు వచ్చినా మూణ్ణాళ్ల ముచ్చటగానే మారిపోతోంది. కేవలం ఆరేళ్ల వ్యవధిలో ఐదుగురు ప్రధాన మంత్రులు గద్దెనెక్కారు. దిగిపోయారు. 2016లో బ్రెగ్జిట్ ఓటింగ్ జరిగిన తర్వాత నాలుగో ప్రధానిగా ఇపుడు లిజ్‌ట్రస్ రాజీనామాల జాబితాలో ఉన్నారు. లోపభూయిష్టంగా ఉన్న రాజకీయ వ్యవస్థకారణంగానే ఈ అస్థిరతకు కారణం అవుతున్నదని రాజకీయ పండితుల అంచనాలకు తగ్గట్లే బ్రిటన్‌రాజకీయాలు సాగుతున్నాయి. ఈ అనిశ్చితి మొత్తం బ్రెగ్జిట్ రిఫరెండమ్‌నుంచే ప్రారంభం అయింది. డేవిడ్ కేమరూన్ హయాంలో చెప్పుకోదగ్గ మార్జిన్‌తోనే యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగేందుకు నిర్ణయించుకున్నా ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రులెవ్వరూ కూడా స్థిరంగా లేరు. కేమరూన్ తర్వాత వచ్చిన థెరెస్సా మే పరిస్థితి కూడా అంతే. పార్లమెంటులో బ్రెగ్జిట్‌డీల్ ఆమోదం పొందేలా చేసుకోవడంలో ఆమె విఫలం కావడంతోపాటు ఆమె సొంతపార్టీలోని యూరోప్ వ్యతిరేక వర్గం కూడా ఆమె గద్దెదిగడానికి కారణం అయింది. ఆ తర్వాత వచ్చిన బోరిస్‌జాన్సన్ బ్రెగ్జిట్‌పరంగా కొంతమేర సఫలీకృతం కాగలిగారు. పాలనపరంగా సమర్థవంతంగానే ఉన్నా కరోనా కాలంలో ప్రజలకు భృతి కల్పించలేకపోవడం, కరోనా నిబంధనలు ఉల్లంఘించి ప్రైవేటు పార్టీలు నిర్వహించడం, పాల్గొనడం వంటి వాటితో ఆయన తీవ్ర విమర్శలకుగురై గద్దెదిగారు. అదేదారిలో ఇపుడు లిజ్‌ట్రస్ బాధ్యతలు స్వీకరించి ఎన్నికయ్యే ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు. అందువల్లనే టోరీ ఎంపిల విశ్వాసం కూడా కోల్పోయారు. తాము సరైన వ్యక్తికి ఆమోదం తెలపలేకపోయామన్న భావన వారిలో వ్యక్తం అవుతోంది. అయితే బోరిస్ గద్దెదిగడానికి పరోక్ష కారణం అయిన రిషిసునక్‌ను ఎన్నుకోవడానికి వారంత సుముఖంగా లేరు. భారతీయ మూలాలే ఆయనకు ఎసరుపెడుతున్నాయనిపిస్తోంది. అభిప్రాయ సేకరణతోపాటుమీడియా చర్చలు వంటివాటి తర్వాత టోరీఎంపిల ఓటు కూడా ఇపుడు ప్రధాని ఎన్నికకు కీలకం. ఆ దిశగా ఇపుడు మళ్లీ తెరపైకి వచ్చిన బోరిస్ ఎన్నికవుతారా? పెన్నీ మోర్డాంట్ లేదా రిషిసునక్ ఎవరికి బ్రిటన్ ప్రజలు మొగ్గుచూపిస్తారన్నదే ఇపుడు చర్చనీయాంశం అవుతోంది. మాజీ రక్షణ, వాణిజ్య శాఖల జూనియర్ మంత్రిగా ఉన్న మోర్డాంట్ బ్రెగ్జిట్‌కు వీరు మద్దతుదారుగా కొనసాగారు. బ్రిటన్ పార్లమెటరీ పార్టీనేతగా ఉన్నప్పటికీ అనుభవరాహిత్యం ఎక్కువన్నది ఆమెపై వస్తున్న ప్రధాన విమర్శ. ప్రస్తుత ఆర్థిక మంత్రి జెరేమీ హంట్, మాజీ కేబినెట్ మంత్రి మిచేల్ గోవ్, రక్షణ మంత్రి బెన్ వాలెస్‌లు వంటివారిపేర్లుతెరపైకి వస్తున్నా కన్సర్వేటివ్‌పార్టీలో మాత్రం ఆర్థికవ్యవస్థను చక్కదిద్దగలిగే నైపుణ్యం ఉన్న నేతకే మొగ్గుచూపిస్తోంది. ఆ దిశగా చూస్తే రిషిసునక్ ఒక్కరే ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నారు. అయితే ఆయన ఎన్నిక కన్సర్వేటివ్ పార్టీలో ఒక వర్గం ఎంపిలు ఆమోదిస్తారా లేక ప్రత్యామ్నాయంగా పెన్నీమోర్డాంట్‌ను తెస్తారా లేక మళ్లీ బోరిస్‌కే పగ్గాలు అప్పగిస్తారా అన్నది అంతుబట్టకుండా ఉంది. మొత్తంగా చూస్తే బ్రెగ్జిట్ తర్వాత నుంచే బ్రిటన్‌లో రాజకీయ అనిశ్చితి మరింత పతాకస్థాయికి చేరిందనడంలో ఎలాంటి సందేహంలేదు.

పొదుపు చేయవలసిన చోట ఖర్చు చేయకు, ఖర్చు చేయవలసిన చోట పొదుపు చేయకు.



మహాత్మాగాంధీ

ఎవరైనా పొరపాటు చేయవచ్చు. అయితే ఒక్క అవివేకి తప్ప మరెవ్వరూ దానిని కొనసాగించలేరు.



సిసిరో

## ప్రజావాక్కు



### బ్యాంకుల రుణమాఫీ కుంభకోణాలు

సంస్కరణల పిమ్మట మన ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో ఆశ్రిత పారిశ్రామికవేత్తలకు చౌకగా వందల ఎకరాల ప్రభుత్వ భూములను, ప్రకృతి సంపదను అతి చౌకగా కట్టబెడుతుంటే, ప్రభుత్వ బ్యాంకులేమో ఆభూములు, వారిఆస్తులపై తగిన తనిఖీలుచేపట్టకుండా, వాటిని తనఖాపెట్టుకొని ఉదారంగా వందల, వేల కోట్ల రూపాయలు రుణాలు ఇస్తున్నాయి. ఈ రుణాల మంజూరులో తెరచాటున ఎంతోఅవినీతి, అక్రమాలు జరుగుతున్నాయి. ఇక బకాయిలు తీర్చగలిగే స్థాయిలోనున్న పెద్దలు కూడా పిల్లిగుడ్డిదైతే ఎలుక ఎకసెక్కాలాడిందన్న సామెతలా కొందరు బ్యాంకు అధికారుల సాయంతో ఆ సంస్థ ఆస్తులు, ఆదాయం మరో సూట్‌కేస్ సంస్థలకు బదలీ చేసి దివాలా తీసి నట్టుచూపిరుణమాఫీలు చేయించుకోవడం ఎక్కువైంది. కోట్లాది రూపాయల అవినీతిముడుపుల మాయలో ఉన్న ఉద్యోగులపైకూడా సస్పెన్షన్‌లు, డిస్మిసులు మాత్రమేగాకక్రిమినల్ చర్యలు చేపడితేనే భవిష్యత్తులో ఈ మోసాలకు కళ్లెంపడుతుంది.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### రైతులు కడుతున్న పన్నుల మాటేమిటి?

ఈ మూడున్నరేళ్లలో రైతులకు లక్ష33వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు ముఖ్యమంత్రి చెబుతున్నారు. రైతులు వ్యవసాయానికి వినియోగించే ప్రతి వస్తువుమీద ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. అలాగే వారి కుటుంబ అవసరాలకు ఖరీదుచేసే ప్రతివస్తువు మీదప్రభుత్వం పన్ను వసూలు చేస్తుంది. వారి వ్యవసాయ ఉత్పత్తుల మీద కూడా ప్రభుత్వానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ఆదాయం వస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు ఎంతో నష్టపోతున్నారు. ప్రభుత్వం వారికి చేస్తున్న సహాయం నామమాత్రమే. ప్రచారం మాత్రం ప్రభుత్వమే రైతు కుటుంబాలను పోషిస్తున్నట్లు చేసుకుంటున్నారు. రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మభ్యపెట్టే లెక్కల గారడీలు రైతులకు స్వాంతన చేకూర్చవు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రూపాయి ఎందుకు బలపడడం లేదు?

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గారు రూపాయి విలువ తగ్గడం కాదు, డాలర్ బలపడుతోందని ఓ విచిత్రమైన విశ్లేషణ ఇచ్చారు. ఇప్పటివరకు ఏ ఆర్థిక మంత్రి ఇలాంటి గొప్ప విశ్లేషణలు ఇచ్చిన దాఖలాలు లేవు. అయితే సామాన్యులకు అర్థంకానిదేమంటే రూపాయి ఎందుకు బలపడడం లేదు అని. భక్తులు ఎవరైనా ఈ సందేహాన్ని తీర్చగలరు!

-జి.భారతి, కృష్ణాజిల్లా

### అమలు కాని వాగ్దానాలు

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల సామర్థ్యాల పెంపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రత్యేక శిక్షణా కార్యక్రమం కాగితాలకే పరిమితమైపోయి ఎటువంటి సత్ఫలితాలనివ్వకపోవడం ఆందోళనకరం. కరోనానేపథ్యంలో వరుసగా రెండేళ్ల స్కూళ్ల మూత, ఆన్‌లైన్ బోధనలతో విద్యార్థుల శక్తి సామర్థ్యాలు బాగా తగ్గాయి. ప్రైమరీ విద్యార్థులు బేసిక్స్ కూడా మరిచిపోవడంతో వారిని గాడిన పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశిక్షణా తరగతులు ప్రారంభించింది. టీచర్లకు శిక్షణ పూర్తి చేసినా అవి విద్యార్థులపై ఎలాంటి మంచి ప్రభావం కనబడడం లేదు. ఇప్పటివరకు వివిధ విద్యార్థుల అభ్యసన స్థాయిలను గుర్తించి వారి స్థాయి పెంపు కోసం బోధనా ప్రణాళిక సిద్ధం కావాల్సి ఉండగా ఈకార్యక్రమం ఎక్కడా అమలుకావడం లేదన్న నివేదికలు విద్యాశాఖ నిర్లక్ష్య వైఖరిని తెలియచేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు!

రాష్ట్రంలో పాలక పార్టీ ఎన్నికలకుముందు అమరావతే రాజధానిగా ఉంటుందని, శరవేగంగా అభివృద్ధి చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి మూడు రాజధానుల పల్లవి ఎత్తుకున్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి మరల వెనక్కి తీసుకున్నారు. న్యాయస్థానంలో ఒకటి చెబుతారు, చట్టసభలో మరొకటి, బహిరంగ వేదికలపై అందుకు విరుద్ధంగా మాట్లాడుతారు. వాస్తవానికి రాష్ట్రానికి రాజధానే లేకుండా చేసి, ఆపైన రాజ్యాంగంలో రాజధానిలేదని సొల్లు కబుర్లు చెబుతారు. రాజధాని లేకుంటే రాజ్యసభలో శాసనసభకు అధికారం ఇవ్వమని ప్రైవేట్ బిల్లు ఎందుకు పెట్టారు? మూడు రాజధానులంటూ వికృతవిన్యాసాలెందుకు? ఈ దుష్ట పాలకులు ఓట్లేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మేడిపండు ప్రచారం!

రాష్ట్రంలో ఆర్‌బికెల ద్వారా రైతులకు అమోఘమైన సేవలు అందిస్తున్నట్లు రాష్ట్ర పాలకులు మన రాష్ట్రానికి వచ్చే ఇతర రాష్ట్రాలు, దేశాలవారికి ప్రచారం కోసం అబద్దాలు చెప్పడం సిగ్గుచేటు. వాస్తవానికి పలు కేంద్రాలు భవనాల అద్దెలు కూడా చెల్లించలేక మూతపడుతున్నాయి. ఈ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు అంతంత మాత్రమే! చాలా చోట్ల అవకతవకలు, అక్రమాలుకూడాచోటు చేసుకుంటున్నాయి. కేంద్రనిధులతో నిర్వహించే ఆర్‌బికెలకు రాష్ట్రపాలకుల ప్రచారం విచిత్రంగా ఉంది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ముందు మునుగోడు.. తర్వాతే భారత్ జోడో

పార్టీ మనుగడ కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సి రాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహ కరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజుర్‌నగర్, నాగార్జున సాగర్ ఉపఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్లబండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం.



డా.సంగని మల్లేశ్వర్

దేశంలో ఓ వెలుగువెలిగిన కాంగ్రెస్ పార్టీ 'యుద్ధంలో అలసిపోయిన గ్రాండ్ ఓల్డ్ పార్టీ'గా అభివర్ణించక తప్పదు. దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను నిర్వర్తించడంలో ఆ పార్టీ విఫలమైంది. కేంద్రప్రభుత్వంతెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడంలో రాహుల్ గాంధీ ప్రతిపక్ష పాత్రను సరిగ్గా పోషించలేదనే విమర్శ ఉంది. రాహుల్ పాత్రను కొద్దిరోజులుగా బాహాటంగానే విమర్శిస్తూ వస్తున్న మిత్రపక్షాలకు బిజెపితో పోరాడే శక్తిగాని, నిలదీసే యుక్తిగాని లేదనేది దేశ రైతాంగం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఎముకలు కొరికే చలిలో నీళ్లు, నిప్పులు లేకుండా జాగరణ చేసినప్పుడే వాళ్ల చేతకాని తనం అర్థం అయింది. ఉత్తరాదిన పాగా వేసిన బిజెపి కొద్దో, గొప్పో కాంగ్రెస్ ఉన్న దక్షిణాదిన అడుగుపెట్టాలని, అందులో తెలంగాణ అడుగుపెట్టేందుకు ఉప ఎన్నికలు లక్ష్యంగా పావులు కదులుపుతుంది. దేశంలోనే కాదు బిజెపియేతర ప్రభుత్వాలకు ప్రత్యామ్నాయం మేమే అన్న సంకేతం గెలిచి ఇతర రాష్ట్రాలకు ఇస్తుంది. కేంద్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నిత్యం అంతర్గత కుమ్ములాటలతో ఆ పార్టీ నలిగిపోతుంది. అయితే కాలం ఎవరి కోసం ఎదురు చూడదు. బిజెపిని ఎదుర్కొనేందుకు సమర్థుడు ముందుకు రావాలి. ఎనిమిది ఏళ్లుగా పాతుకుపోయిన బిజెపిని ఎదిరించే వ్యక్తి, కాంగ్రెస్‌లో దేశం అంతా వెతికినా అగుపడడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఎక్కువ ప్రజాస్వామ్యం, అందులో అంతర్గత కుమ్ములాటలు, ఇప్పట్లో అధికారం వస్తుందనే ఆశ సన్నగిల్లడం, పార్టీ నేతల మధ్య సమన్వయం లేకపోవడం, సీనియర్స్ కుట్రల వల్ల జాతీయ అధ్యక్షుడుగా ఉన్న రాహుల్ నాయకత్వంలో మూటగట్టుకున్న పరాజయాలు ఆయనను కుంగదీసింది. ఎప్పుడు పదవులతో అంటకాగిన జి-23 కోవర్టుల ప్రభావంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి బాధ్యతలు తీసుకోవడానికి ఎవరు ముందుకు రాలేదంటే అతిశయోక్తికాదేమో. సమస్యలను ముందుకు తీసుకెళ్లే అంశంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పాత్ర అసమర్థంగా నిర్వహించిదనేది నిర్వివాదం. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత రాహుల్ గాంధీ పదవీ విరమణ చేసినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలుగా ఉన్న సోనియాగాంధీ జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గాంధేతర కుటుంబం నుండి బరిలో దించాలని జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీకి నమ్మకబంటుగా ఉన్న అశోక్ గెహ్లాట్‌ను తెరపైకి తెచ్చారు. గెహ్లాట్ అధిష్టానాన్ని ధిక్కరించి రాజస్థాన్‌లో చాపకింద నీరులా అసమ్మతి కుంపటి రగిలించడం, అనూహ్యంగా దళిత నాయకుడు మల్లికార్జున ఖర్గే పేరు తెరపైకి తెచ్చింది. కొంతకాలంగా రాజస్థాన్‌లో ఉన్న అసంతృప్తులను బుజ్జగించడానికి చేసిన ప్రయత్నం వికటించింది. పిసిసి అధ్యక్షులుగా ఉండి అధికారంలోకి తెచ్చిన పైలట్‌ను ముఖ్యమంత్రి చేయాలనే



ఆలోచన ఆదిలోనే హంసపాదయింది. విచిత్రం ఏమిటంటే రాజస్థాన్ అసమ్మతిని బుజ్జగించి గెహ్లాట్ అధ్యక్షునిగా నిలపెందుకు సయోధ్యకు వెళ్లిన ఖర్గే పెళ్లిపీటలు ఎక్కాల్సి వచ్చింది. అందరూ ఊహించినట్లే మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడుగా 6800 ఓట్లకుపైగా మెజార్టీతో విజయం సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా శశిథరూర్‌కు 1072 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దాదాపు 137 ఏళ్ల చరిత్రలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగడం ఇదిఆరోసారి. 24 సంవత్సరాల తర్వాత గాంధేతర కుటుంబం నుండి మల్లికార్జున ఖర్గే అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి చేపట్టడం ఒక ముళ్లకిరీటంలా విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అదే విధంగా రాష్ట్రాల పిసిసిలు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా నియమిస్తే సీనియర్, జూనియర్ అనే భావం కనుచూపుమేరకు అగుపించదు. రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇంటిపోరుతో సతమతం అవుతూ ఒక అడుగు ముందుకు నాలుగు అడుగులు వెనుకకు అన్న చందంగా ప్రయాణం సాగుతున్నది. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుల మాటలతో చీకటిని దగ్ధం చేసే దమ్మున్న నాయకులుగా, రాష్ట్రంలో రావణకాష్టంలా రగులుతున్న అసమ్మతి కుంపటిని సమన్వయం చేసి చతికిల పడ్డ కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపాలి. మునుగోడు ఉప ఎన్నికలు జాతీయ అధ్యక్షులు ఖర్గేకు మొదటి ఎన్నికలు అయినా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి మాత్రం చివరి ఎన్నికలనే చెప్పాలి. హుజురాబాద్ ఓటమితో పోల్చుకుంటే మునుగోడు అగ్నిపరీక్ష లాంటిది. జాతీయ అధ్యక్షులుగా ఖర్గే విజయం సాధించడం గౌరవం, పెద్ద బాధ్యత అని శశిథరూర్ ట్వీట్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఓడించి తీరుతామని శపథం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మునుగోడు ఉప ఎన్నిక అటు కాంగ్రెస్ పార్టీకి మాత్రమేకాకుండా రేవంత్‌రెడ్డి సామర్థ్యానికి కూడా పరీక్షగా మారింది. రేవంత్ పిసిసి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న తర్వాత హుజురాబాద్‌లో డిపాజిట్ రాలేదు మునుగోడు కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం ఎలాగైనా గెలవాలని తాపత్రయపడుతుంది. సీనియర్స్‌ను కాదని ఒక సీటు ఇప్పించుకోలేని దౌర్భాగ్యం కాంగ్రెస్‌లో ఉంది. గెలవడం లేదా గౌరవప్రదమైన స్థానం దక్కనట్లయితే కాంగ్రెస్ పార్టీనే కాదు 2023లో పిసిసి అధ్యక్షులుగా ఎలిమినేట్ అవ్వడం ఖాయం. మునుగోడులో జరుగకూడనిది జరిగితే రేపురాష్ట్రంలో ఏమి ఉద్ధరిస్తారన్న విమర్శ అందరిలో దాపురించింది. అయితే పార్టీ మనుగడ కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశం, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల మునుగోడు ఉప ఎన్నిక సమయంలో కల్సిరాకపోయినా కనీసం పరువు నిలుస్తుందనేది కాంగ్రెస్ క్యేడర్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అయితే రేవంత్‌రెడ్డిని వ్యతిరేకించే వర్గం, పాల్వాయి స్రవంతికి టిక్కెట్ ఇవ్వడంతో ఆమెకు సహకరించని నేతల తీరు టెన్షన్ పుట్టిస్తుంది. అదే విధంగా కోమటిరెడ్డి బ్రదర్స్ హుజుర్‌నగర్, నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఇచ్చిన గిఫ్ట్ ఉత్తమ్, జానారెడ్డి జోడి ఎడ్ల బండి మాదిరిలా పయనించి ఎలాంటి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారో వేచిచూడాలి. మనిషి స్వభావం ఊహాతీతంగా, సామాజిక నియమాలకు అతీతంగా ఉండదని గ్రహించాలి. అది గ్రహించాక ఇతర అనుమానాలన్నీ దూదిపింజల్లా తేలిపోవలసిందే. ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం. మునుగోడు ఉప ఎన్నిక వెంకి పెళ్లి సుబ్బిగాడి చావుకొచ్చినట్లుగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి ఆఖరి పరీక్షగా విశ్లేషకుల అభిప్రాయం. ●

# మూఢవిశ్వాసాలను అరికట్టేదెలా?



నీలం సంపత్

ప్రపంచంలో అత్యంత ప్రాచీన నాగరికత వెల్లివిరిసిన ఈజిప్ట్ మెసపుటేమియా సంస్కృతి తర్వాత రెండవ అత్యంత ప్రాచీన నాగరికత నడయాడిన మనదేశంలో ఇటీవల మనదేశంలో కొంతమంది ప్రజల నడవడిలో కనపడుతున్న విపరీత ధోరణులు మానవత్వానికే మచ్చగా మారుతున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ప్రాచీన సాంస్కృతిక వారసత్వానికి శాస్త్రీయ విజ్ఞాన పునాదులున్నప్పుడు సదరు ఆచారాలూ, సాంప్రదాయాలు జాతి పునాదులను సుస్థిరం చేస్తూ జాతి అభివృద్ధికే కాదు దేశ ఔన్నత్యాన్ని విశ్వవేదికపై తిరుగులేని శక్తిగా నిలబెడతాయని చెప్పక తప్పదు. అలా కాకుండా ఏ శాస్త్రీయ ఆధారాలు లేకుండా పుక్కిటపురాణాలు, ఎలాంటి రుజువులు లేకుండా పురుషుల చెమటతో మానువుల పునరుత్పత్తి జరుగుతుందని, నేటికీ ఆధునిక వైద్యశాస్త్రంలో సైతం మందులేని కేన్సర్ లాంటి భయంకర రోగాలు సైతం ప్రార్థనలతో, పూజలతో మటుమాయమవుతాయని, మంత్రాలు, మాయలతో శతృవులను చంపొచ్చనే అభూత కల్పనలూ, అవాస్తవిక వాదనలు నేటి ఆధునిక సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలకు ఊపిరిలూదుతున్నాయనే కఠోర సత్యాన్ని జీర్ణించుకోకతప్పదు. ఆధునిక సమాజంలో రోదసినధిగమిస్తున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకుంటూ ఈ పోటీ ప్రపంచంలో పరిపూర్ణమైన నాగరికులుగా జీవనాన్ని కొనసాగించే అద్భుతమైన అవకాశాన్ని ఈదేశ ప్రజలకు కల్పించడానికి అవసరమైనశాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విద్యావిధానాన్ని కొనసాగించాలనే మాటను రాజ్యాంగంలో పొందుపరిచిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం మనదేశాన్ని తన నూతన విద్యావిధానంతో మరోసారి విశ్వగురుగా మార్చబోతుందని చెప్పడం అభినందనీయమే. కానీ ఆచరణలో నేటి పాలకులు మన వారసత్వం, సంస్కృతిని గౌరవించాలనే నెపంతోదేశంలోనే అత్యంత ప్రాచీనమైన అత్యున్నత విద్యాసంస్థగా స్వతంత్ర భారతావనికి తొలి విద్యావెలుగులని అందించిన బెనారస్‌హిందూ విశ్వవిద్యాలయంలో భూతవైద్యంపై ఆరునెలల కోర్స్‌ని ప్రవేశ పెట్టడంద్వారా ఏరకమైన శాస్త్రీయ ఆధారాలు లేని, మూఢ విశ్వాసాలతో కూడిన విద్యావ్యాప్తికి పూనుకోవడం దురదృష్టకరమైనదిగా అభివర్ణించకతప్పదనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. సాహిత్యంతోపాటు సినిమాలు, సీరియల్‌లూ సైతం క్షుద్రపూజలకు ఆజ్యంపోస్తున్నాయి. వర్తమాన సమాజంలో మానవుల ప్రవర్తనను అత్యధిక స్థాయిలో ప్రభావితం చేస్తున్న సినిమాలు, సీరియల్‌లూ, క్షుద్రసాహిత్యాలే కాష్మోరాలు, కాపాలికులూ, పశుపతి లాంటి క్షుద్రశక్తులను సృష్టించి మానవ మస్తిష్కాలను మానవాతీత శక్తులవైపు మళ్లిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు విద్యాధికులైన మేధావులు సైతం క్షుద్ర దేవతలకు బలి ఇవ్వడం ద్వారా తమ కోరికలు నెరవేరతాయనే మూఢవిశ్వాసమే ప్రేరణగా కొంతకాలం క్రితం మదనపల్లెలో ఓ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్ దంపతులు తమకన్న కూతళ్లనే బలిచ్చిన వైనం వారి మూఢనమ్మకానికి, మూర్ఖత్వానికి పరాకాష్ఠగా చెప్పకతప్పదు. నిన్నటికి నిన్న దేశంలోనే అత్యధిక అక్షరాస్యతగల కేరళ రాష్ట్రంలో ఇద్దరు మహిళల నరబలి ఉదంతం ఉన్మాదులుగా మారిన మానవులను నరమాంస భక్షకులుగా మార్చిన తీరు మానవ జాతిచరిత్రలోనే అత్యంత హేయమైనదిగా నిలిచిపోతుంది. దీనికి కొనసాగింపుగా క్షుద్రపూజలతో తమకు లభిస్తాయనే సంపద, సౌఖ్యం లభించనందున ఆ క్షుద్ర పూజల సలహానిచ్చిన తాంత్రికులను హైదరాబాద్ మహానగరంలో అత్యంత కిరాతకంగా హతమార్చినవైనం మూఢనమ్మకాలతో చేసిన మూర్ఖపు హత్యల కోవకే చెందుతుందని చెప్పకతప్పదు. పట్టణాల్లో పరిస్థితులిలా వుంటే పల్లెల్లో బాణామతి, చేతబడులు, క్షుద్రపూజల నెపంతో మనుషులే మనుషులను అత్యంత కిరాతకంగా హత్య చేస్తున్న వైనం మానవత్వంపై మాయని మచ్చగా అభివర్ణించకతప్పదు. బ్రాండ్ అంబాసిడర్‌గా అవతారమెత్తుతున్న తాంత్రికులు, దొంగ బాబాలూ, స్వాములూ, సాంప్రదాయ, జాతీయవాద ముసుగులో మతమౌఢ్యమే తమఆయుధంగా ప్రజలమానసిక బలహీనతలను ఆధారంగా చేసుకొని కోట్ల రూపాయలను సంపాదించాలనే దురాశతో తమకు మానవాతీతమైన శక్తులున్నాయనీ వాటి సహాయంతో మిమ్మల్ని అన్నిరకాల శారీరక, మానసిక, ఆర్థిక సమస్యల బారినుండి కాపాడి ఆరోగ్యవంతులుగా, ధనవంతులుగా, మారుస్తామని నమ్మబలుకుతూ అశాస్త్రీయమైన, అవాస్తమైన మోసపూరిత వాగ్దానాలతో అసలే మానసిక దౌర్బల్యంతో, ఒత్తిళ్లతో జీవనాన్ని కొనసాగిస్తున్న మనుషులను ఏమారుస్తూ వారిపట్ల దేవుళ్లుగా అవతారమెత్తుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజకీయ అధికారం కోసం రాజకీయ నాయకులతోపాటు కోట్లకు పడగెత్తిన కోటీశ్వరులు సైతం వీరి అడుగులకు మడుగులొత్తుతూ వారిదుర్మార్గాలకు రక్షణకవచంగా మారి ఊతమివ్వడం బాధాకరం. వీరితోపాటు కూటికిలేని పేదవారు సైతం దురాశతో వీరి కుతంత్రాల వలలో చిక్కుకుంటుడడంగమనార్హం. కరోనాకాలంలో గంటలతో, క్యాండిల్ వెలుగులతో కరోనా భూతాన్ని తరిమికొట్టలేకపోయిన వైనాన్ని గుర్తించే కాబోలు కరోనా వ్యాక్సిన్ తయారీతో దాన్ని నిరోధించడానికి చేసిన శాస్త్రీయ ప్రయత్న పోరాటమే ప్రేరణగా ముందుకు సాగినవైనం బహిరంగ రహస్యమే. అందుకే ఎలాంటి శాస్త్రీయ విజ్ఞాన రుజువులు లేని గ్రహణాలు, వాస్తులూ, జ్యోతిష్యాలు, భూతవైద్యాలు, వశీకరణాల్లాంటి గజకర్ణ, గోకర్ణ టక్కుటమారాది విద్యలను విద్యాప్రణాళికలో చేర్చకుండా నిన్నమొన్నటి వరకు అభేద్యమైన సృష్టి రహస్యంగా కొనసాగిన రోదసిలో కుప్పలు తెప్పలుగా పడివున్న అంతరిక్షనౌకల శకలాలను తునాతునకలుగా చేస్తున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో పోటీపడే శాస్త్రసాంకేతిక విద్యనుఈ దేశ ప్రజలకు అందించాలి. ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్‌తో సృష్టికే ప్రతి సృష్టి చేసే విద్యావకాశాలను నేటి తరానికి అందించాలి. ●

# మానవాభివృద్ధిలో వెనుకబడిపోతున్న భారత్



డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

ఒకదేశ అభివృద్ధిని ఆర్థిక పరంగానే కాకుండా మానవాభివృద్ధి పరంగా కూడా అంచనా వేయాలని ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ అనగా మానవాభివృద్ధి సూచికను అంటే ప్రజలు ఆరోగ్యంగా ఎంతకాలం జీవిస్తున్నారు, వారి విద్య, వైద్యసదుపాయాలు ఎలా ఉన్నాయి? ప్రజల ఆదాయాలు వారి జీవన ప్రమాణాలు కొలమానంగా తీసుకొని ప్రపంచంలో అన్ని దేశాల మానవాభివృద్ధిని లెక్కించి పరిశీలన చేసి ఏ దేశంలోని పాలకులు ఆ దేశ మానవుల ఆరోగ్యకరమైన జీవితం, జీవన ప్రమాణం వారి విజ్ఞానం, ఆయు ప్రమాణం మొదలైన వాటిని 1990 నుంచి అన్ని దేశాల పాలకులకు ప్రతి సంవత్సరం దిశానిర్దేశంగా తెలియచేస్తున్నది. అదే విధంగా ఈ సంవత్సరం కూడా 2021-22 మానవాభివృద్ధి సూచిక నివేదిక సెప్టెంబర్ 8న 191 దేశాలకు తెలియచేయగా మనదేశం ర్యాంకు 132గా ఉన్నదంటే మనదేశ పౌరులు విద్య, వైద్యం రీత్యా ప్రజలు చాలా వెనుకబడి ఉన్నారు. వారి జీవన ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఆరోగ్యంగా జీవించడం లేదని తెలుస్తున్నది. ఐక్యరాజ్యసమితి వారి అనుబంధ సంస్థ యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, నేషన్స్ ఎడ్యుకేషనల్ సైంటిఫిక్ అండక్ కల్చరల్ ఆర్గనైజేషన్, యునైటెడ్ నేషన్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ సోషల్ అఫైర్, వరల్డ్‌బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ మొదలైన అంతర్జాతీయ సంస్థలు ఈమానవాభివృద్ధి నివేదిక రూపొందించడంలో మెరుగైన డేటాను, పరిశోధనా పద్ధతులను అవలంబించడం వలన వివిధ దేశాల మానవాభివృద్ధి శాస్త్రీయంగా నిర్ధారించుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ఈ నివేదికలు రూపొందించే బాధ్యత చేపట్టినది. మానవాభివృద్ధి సూచికను 1990లో పాకిస్థాన్ ఆర్థికవేత్త మహబూబ్ హక్ రూపొందించారు. అయితే 1980లలోనే మనదేశం ఆర్థికశాస్త్రవేత్త అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీత అమాత్యకుమార్‌సేన్ హ్యూమన్ సామర్థ్యాలు అనే భావన ద్వారా మానవ వనరుల అభివృద్ధిని లెక్కించే ప్రయత్నం చేశారు. ఇలా నోబెల్ గ్రహీతల నుంచి ప్రపంచ ఆర్థిక సంస్థల వరకు మానవాభివృద్ధికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చారు. నేడు ప్రపంచ మానవాభివృద్ధి సగటు సూచిక స్కోరు 0.732 ఉండగా మనదేశ మానవాభివృద్ధి సూచిక స్కోర్ 0.633గా ఉన్నదని 2022 వార్షిక నివేదిక తెలియచేసింది. 2020లో మనదేశం ర్యాంక్ 130గా ఉండగా నేడు అది 132కు పడిపోయింది. భారత్ ఏమోజి-20 ప్రెసిడెంట్గా ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, నాలుగవ పొడవైన ఆర్థిక వ్యవస్థగా అనేక దేశాలకు రుణదాతగా కూడా ఉన్నది. 1/6వ వంతు ప్రపంచ జనాభాగా ఉన్న మనం పేరుకేమో పెద్ద భారత్ (ప్రపంచ జనాభాలో 17.7 శాతం) ఇటీవలే ఐక్యరాజ్యసమితి వారు ప్రచురించిన నివేదికలో 2023 నాటికల్లా జనాభా రీత్యా భారత్-చైనాను దాటిపోతుంది. అయితే నేడు జనాభాలో సగభాగం కూడా వస్తుసేవల మార్కెట్లో పాలుపంచుకోలేక ఆ మేరకు ఆదాయం లేక విద్య, వైద్యం సదుపాయాలు పొందలేక ఉత్పాదక పెంపొందించే అక్షరాస్యత సాంకేతిక పరిజ్ఞానం లేనందువలన దేశ ఆదాయాలు పెరిగినప్పటికీ ఆర్థికవ్యవస్థ అత్యంత వేగంగా పెరుగుతున్నప్పటికీ మానవాభివృద్ధి మాత్రం పెరగడంలేదు. తలసరి ఆదాయం మాత్రం 150వేల రూపాయలని 2022లో స్థూలజాతీయోత్పత్తి రీత్యా తెలుస్తున్నది. దీన్నిబట్టి పెరిగిన ఆదాయాలు అందరికీ అందడం లేదని తెలుస్తున్నది. ప్రస్తుతం మనదేశ స్థూలజాతీయ ఉత్పత్తి 2.59 ట్రిలియన్ డాలర్లు అనగా 180లక్షలకోట్ల రూపాయలుగా ఉన్నది. మానవాభివృద్ధిరీత్యా మాత్రం అత్యంత అత్యల్పంగా ఉన్నదేశం మనది. దేశ ఆదాయాలు మానవాభివృద్ధి నిర్ణయించ లేదని పెరిగిన ఆదాయాల అందరికీ చెందవని తెలుస్తున్నది. అగ్రరాజ్యం అమెరికా స్థూల జాతీయ ఉత్పత్తి 20.89 ట్రిలియన్ డాలర్ అయినప్పటికీ మానవాభివృద్ధి రీత్యా 17వస్థానంలో ఉంది. జాతీయ ఆదాయాలు అతి తక్కువగా ఉన్నదేశాలైన నార్వే, ఐర్లాండ్ స్విడ్జర్లాండ్ హాంకాంగ్, ఐస్లాండ్, జర్మనీ స్వీడన్, ఆస్ట్రేలియా నెదర్లాండ్స్ దేశాలలో మానవులు సంతోషంగా సుదీర్ఘ ఆరోగ్యాలతో జీవనకాలం కలిగి మానవ వనరుల అభివృద్ధిరీత్యా ముందున్నారు. ఆ దేశాలలో అమెరికా, చైనా, ఇండియాలోలాగా ఎక్కువ సంఖ్యలో బిలియనీర్లు లేరు. మన ప్రధానమంత్రి మోడీగారు బిజినెస్ ఫ్రెండ్లీ, కార్పొరేట్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని అంటున్నారు. మనదేశ పెట్టుబడులలో 75శాతం ప్రైవేట్ పెట్టుబడులే. వీరు సామాజిక పెట్టుబడులు చేయరు. ప్రజల ఆదాయాలు పెరిగేవిధంగా ఉత్పత్తులు జరగవు. ఇక మానవ అభివృద్ధి ఎలా జరుగుతుంది. అందుకే అగ్రరాజ్యమైన అమెరికాలో కూడా మానవాభివృద్ధి ప్రథమస్థానం కాకుండా 17వ స్థానంలో ఉంది. ఆగస్టు 2018లో మన ప్రధానిగారు 2022 నాటికి మనదేశ ఆర్థికవ్యవస్థ ఐదుట్రిలియన్ డాలర్లుఅంటే 350లక్షల కోట్లకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు. అమెరికా చైనా తరువాత మనమే స్థూలజాతీయ ఉత్పత్తిలో ముందుండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేరుఏమో పెద్ద భారత్ ప్రజలుఏమో నిరుపేదలు. 195 దేశాలలో ఆయు ప్రమాణంరీత్యా మనదేశం117లో ఉన్నది. ఆయు ప్రమాణం 67 సంవత్సరాలు మాత్రమే. అత్యంత తక్కువగా ప్రజలు జీవిస్తున్నారు. ప్రపంచ పేదలలో ఒకటి బై నాలుగోవ వంతు మనదేశ ప్రజలే. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌లో 107 దేశాలలో 94వ స్థానం మనది. ఇంకాఎలా మానవాభివృద్ధి ఎక్కువగా ఉంటుంది. 1990లో మన దేశస్థూల జాతీయోత్పత్తిలో ఒకశాతం మాత్రమే కలిగిఉన్న మన బిలియనీర్ల సంపద నేడు 25శాతానికి పెరిగింది. దీనివలన దేశంలో అసమానతలు పెరిగాయి. 1924 లోనే బి.ఆర్.అంబేద్కర్ ఇలా అన్నారు. సాంఘిక ఆర్థిక అసమానతల వలన ప్రజాస్వామ్య పునాదులు కదలిపోతాయి. ●

## సోనియాఛైర్మన్‌గా ఉన్న ట్రస్టు, ఫౌండేషన్ రిజిస్ట్రేషన్లు రద్దు

### ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర హోంశాఖ

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** కేంద్రహోం వ్యవహారాలశాఖ విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ కింద రెండు స్వచ్ఛందసంస్థలరిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ రాహుల్‌గాంధీకి పరిచయం ఉన్న ఈ రెండుసంస్థలు అవకతవకలకు పాల్పడినట్లు సీనియర్‌ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు. ఎఫ్‌సిఆర్‌ఎ చట్టం కింద విదేశీ విరాళాలు తీసుకునే సంస్థలు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉండాలి. ఇపుడు రిజిస్ట్రేషన్‌రద్దుతో ఈరెండు సంస్థలు విదేశీ విరాళాలు పొందలేవు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ అధ్యక్షతను రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ కొనసాగుతోంది. రాజీవ్‌గాంధీ చారిటబుల్‌ట్రస్టురెండింటిని నిర్వహిస్తున్నారు. ఈ రెండుసంస్థల ఎఫ్‌సిఆర్‌ఎ రిజిస్ట్రేషన్‌ను హోంశాఖ రద్దుచేసింది. 2020 గాల్వన్ సంఘటనలో 20 మంది సైనికులు చైనా సైనికులతో జరిగిన ఘర్షణల్లో చనిపోయిన సంఘటన తర్వాత రాహుల్‌గాంధీ తన విమర్శల వాడిని పెంచారు. ప్రభుత్వం మన ప్రాదేశికప్రాంతాన్ని చైనాకు అప్పగిస్తోందని ఆరోపించారు. దీనిపై అప్పట్లో బిజెపి కాంగ్రెస్ పరంగా భారీ విమర్శలయుద్ధమేనడిచింది. ఇపుడు బిజెపిప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఈ రెండు ఎన్‌జిఒలు విదేశీ విరాళాలను చైనా ప్రభుత్వంనుంచే స్వీకరించాయని, 2005:06లో చైనా విరాళాలు అందాయని హోంశాఖ వెల్లడించింది. ఈ ఆరోపణలపై దర్యాప్తునకు హోంశాఖ అంతర్ మంత్రిత్వశాఖల కమిటీని నియమించింది. కమిటీ ఏర్పాటయిన రెండేళ్ల తర్వాత హోంశాఖ ఇటీవలే ఎన్‌జిఒల రెండు రిజిస్ట్రేషన్లను రద్దుచేసింది. ఈ రెండుసంస్థలు ఎఫ్‌సిఆర్‌ఎ పరిధిలో అనేక అవకతవకలకు పాల్పడ్డాయని, అందువల్లనే రద్దుచేసినట్లు అధికారులు తెలిపారు. డిసెంబరు 2021లోనే వార్షిక రిటర్నులు దాఖలుచేసారని, ఈ సంస్థలు ఎలాంటి విదేశీ విరాళాలు తీసుకోలేదని 2020:21 సంవత్సరంలో తమకు ఎలాంటి విరాళాలు అందలేదని వెల్లడించారు. అయితే ఖాతా నిల్వ మాత్రం 11.5 కోట్లు రాజీవ్‌గాంధీ చారిటబుల్‌ట్రస్టుకు, 13.5 కోట్లు రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌లోను చూపిస్తున్నాయి. బిల్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ కూడా ట్రస్టుకు భారీ విరాళాలిచ్చిన సంస్థగా నిలిచింది. ఇక రాజీవ్‌గాంధీ ఫౌండేషన్‌ను 1991లోనేస్థాపించారు. సోనియాఈసంస్థకుకూడా ఛైర్మన్‌గా కొనసాగారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, పిచిదంబరం, మాంటెక్‌సింగ్ అహ్లూవాలియా, సుమన్‌దూబె, రాహుల్‌గాంధీ, డా. అశోక్‌గంగూలీ, ప్రియాంకగాంధీ వాద్రాలు ట్రస్టీలుగా నియమితులయ్యారు. ఈసంస్థకూడాజవహర్‌భవన్‌లోనే కొనసాగుతోంది.

## ఉచితాలంటూ సామాన్యులను అవమానించొద్దు

### ప్రధాని మోడీపై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ మండిపాటు



**న్యూఢిల్లీ:** రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి పెరిగిపోతోందంటూ ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న వ్యాఖ్యలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరో సారి విమర్శలు గుప్పించారు. సామాన్య ప్రజల్ని పదేపదే ఉచితాలంటూ అవమానించొద్దని ప్రధాని మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ అన్నారు. శనివారం మధ్య ప్రదేశ్‌లో ఓ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న సందర్భంగా ప్రధాని తన ప్రసంగంలో రాజకీయాల్లో ఉచితాల సంస్కృతి అంటూ ప్రతిపక్షాల నుద్దేశిస్తూ విమర్శించారు. దేశానికి ఉచితాల నుంచి విముక్తి కల్పించాలని ఆ సందర్భంగా ప్రధాని అన్నారు. ఎంతోమంది పన్ను చెల్లింపుదారులు తనకు ఈ విషయంపై చాలా లేఖలు పంపారని ప్రధాని పేర్కొన్నారు. ఆదివారం అందుకు సంబంధించిన వీడియోను ట్విట్టర్ వేదికగా షేర్ చేస్తూ కేజ్రీవాల్ కౌంటరిచ్చారు. నిత్యావసరాల ధరలు పెరిగిన వేళ సామాన్యులకు ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఔషధాలు, విద్యుత్ ఇస్తే తప్పేమిటని కేజ్రీవాల్ ప్రశ్నించారు. రాజకీయ నేతలు ఎన్నో ఉచితాలను పొందుతున్నారని, అలాంటపుడు సామాన్యులు పొందితే తప్పేంటని కేజ్రీవాల్ అన్నారు. ఎంతోమంది ధనవంతులకు బ్యాంకులు రుణాలు మాఫీ చేసినపుడు సామాన్యులకు కనీససదుపాయాలు కల్పిస్తే తప్పేంటని కేజ్రీవాల్ కౌంటరిచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో నర్సు గ్యాంగ్ రేప్

### నిందితుల్లో ఒకరు మైనర్

**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఓ నర్సు సామూహిక అత్యాచారానికి గురయ్యారు. ఆమె ఒంటరిగా ఉండగా, లోపలికి చొరబడిన నలుగురు దుండగులు చేతులు కట్టేసి నోరు మూసి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనికి సంబంధించి ముగ్గురు నిందితులు పట్టుబడగా, ఒకడు పరారీలో ఉన్నాడు. పట్టుబడ్డ నిందితుల్లో ఒకడు మైనర్(17) అని పోలీసులు తెలిపారు. మహేంద్రగఢ్ జిల్లా చిప్పిపి గ్రాయంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలవేళ ఈ ఘోరం జరిగింది. ఆరోగ్య కేంద్రంలో తాను ఒంటరిగా ఉన్న సమయంలో నలుగురు దుండగులు తనపై అత్యాచారానికి పాల్పడ్డారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనపై జరిపిన అత్యాచారాన్ని వీడియో తీశారని, విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించారని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనను బిజెపి ఖండించింది. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. ఈ ఘటనపై స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే వినయ్‌జైశ్వాల్ స్పందించారు. నిందితులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ ఘటనతో మహిళా ఆరోగ్య సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తోంది. తమకు తగిన భద్రత కల్పించకపోతే పని చేయలేమని జిల్లా ఆరోగ్యకేంద్రం చీఫ్ హెల్త్ ఆఫీసర్ ప్రతిమాసింగ్ అన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1994, మృతులు 4

### దేశంలో మొత్తం బాధితులు 4,46,42,742

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1994 కేసులు నమోదయ్యాయి. నలుగురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితులసంఖ్య 4,46,42,742కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,90,349మంది కోలుకోగా 23,432మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,28,961కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,29,894కి చేరగా, 79,79,019మంది వరకు కోలుకున్నారు. 1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 68,19,469కి చేరింది. అందులో 67,44,122మంది కోలుకున్నారు. 71,342మంది మరణించారు. కర్ణాటకలో కరోనాపాజిటివ్‌కేసుల సంఖ్య40,67,871కి చేరింది. అందులో 40,25,289 మంది కోలుకున్నారు. 40,295మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,452కిచేరింది. అందులో 35,49,088 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.


## ప్రపంచదేశాల్లో 63.27 కోట్లకు చేరిన కరోనా కేసులు

### 65.82 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, అక్టోబరు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారంనాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 63.27 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.82లక్షలమంది చనిపోయారు. మరో 38,569 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 61.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతమవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.31కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 19.36 లక్షల మంది చనిపోయారు. మరో 9900మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.53కోట్లకుపైగా నమోదుకాగా మరో58.77లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తరఅమెరికా దేశాల్లో మొత్తం 111.74 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.49లక్షలమంది చనిపోయారు. మరో 7866 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.74లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.26కోట్లకుపైగా కేసులునమోదుకాగావారిలో 14.85లక్షలమంది చనిపోయారు. మరో9561మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.82 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధి తులు 6.43 కోట్లకుపైగానమోదుకాగా వారిలో 13.32లక్షలమందిచనిపోయారు. మరో 10,149 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.26 కోట్లకు పైగా నమోదుకాగా మరో3.37లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం1.26కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,766 మందిచనిపోయారు. ఇక 19ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.25 కోట్ల మందికిపైగాబాధితులుంటేవారిలో21,434మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# శ్రీరాముని పాలన విధానాలే 'సబ్‌కాసాథ్ సబ్‌కా వికాస్'కు ప్రేరణ

## అయోధ్యలో ప్రధాని మోడీ



**అయోధ్య, అక్టోబరు 23:** శ్రీరాముడు ఆచరణలో చూపించిన విలక్షణత, తన మాటలు ఆలోచనలు పరిపాలన విధానం ప్రస్తుతం అనుసరిస్తున్న సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్‌కు ప్రేరణ అని ప్రధానిమోడీ అన్నారు. ఆనాడు శ్రీరాముడు ఆచరించిన విధానాలే నేటి మన పాలన దార్శనికతకు ప్రేరణ అని ప్రధాని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో దీపావళి సందర్భంగా రామమందిరం సందర్శించి అక్కడి రామ్‌లల్లాకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం రామ్‌కథా పార్కులో శ్రీరాముడు సీతాదేవికి పట్టాభిషేకం నిర్వహించిన విధానం తెలిపే పార్కులో నిర్వహించిన సభలో ప్రధానిమోడీ మాట్లాడుతూ ఆరాముడు ఆశీర్వాదం వల్లనే తనకు దేవత దర్శనం నేడు లభించిందని అన్నారు. అయోధ్య మొత్తంగాను, ఉత్తంప్రదేశ్, ప్రపంచదేశాలప్రజలు ఈరోజు సరయూనది ఒడ్డున దీపోత్సవాన్ని వీక్షించనున్నారని అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జరుపుకుంటున్నందున రాముడి వంటి సంకల్పం దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళుతుందని అన్నారు. సబ్‌కేసాథ్, సబ్‌కావికాస్, సబ్‌కాప్రార్తన్‌లకు కూడా ఒక ఆధారంగా నిలుస్తుందని ఈసందర్భంగామోడీ అన్నారు. రానున్న 25 ఏళ్లలో అభివృద్ధిచెందిన భారత్‌కోసం ఆకాంక్షించేప్రజలకు శ్రీరాముడు ఆశయాలు, విలక్షణ పాలన విధానాలు వెలుగునిస్తాయని అత్యంత కష్టమైన లక్ష్యాలను సాధించే ధైర్యాన్ని ఆ దేవదేవుడు అందరికీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లుప్రధాని తెలిపారు. సరయూ నది ఒడ్డున ఉన్న రామ్‌కిపైడి వద్ద 3డి హోలోగ్రాఫిక్‌ప్రొజెక్షన్ మ్యాపింగ్‌షోతోపాటు గ్రాండ్ మ్యూజికల్ లేజర్‌షోను కూడా మోడీ వీక్షించారు. సాయంత్రం సరయూనదిఒడ్డున అత్యంతవైభవోపేతంగా నిర్వహించిన ఆర్తిని కూడా ప్రధాని వీక్షించి తర్వాత దీపోత్సవ్ వేడుకలు ప్రారంభించారు.

సరయూ నది ఒడ్డున రామ్‌కీ పైడి వద్ద 22వేలమందికిపైగా వలంటీర్లు పాల్గొన్న దీపోత్సవ వేడుకలు ఉత్తరప్రదేశ్‌లో అట్టహాసంగా నిర్వహించారు. సుమారు 15లక్షల మట్టిదీపాలను వెలిగించినట్లు అయోధ్య డివిజన్ కమిషనర్ నవదీప్ రిన్వాతెలిపారు. మిగిలిన దీపాలను పట్టణంలోని ముఖ్యకూడళ్లలో ఉంచారు. ఐదు యానిమేటెడ్ శకటాలు వివిధ రాష్ట్రాల నుంచి నృత్యరూపాలనుప్రదర్శించే 11 రామ్‌లీలా శకటాలు కూడా దీపోత్సవంలో పాల్గొన్నాయి.

**రామ్‌మందిర్ నిర్మాణంపై ప్రగతిసమీక్ష**

అంతకుముందు అయోధ్యకు చేరుకున్న ప్రధానిమోడీయుపిసిఎం ఆదిత్యనాథ్‌తో కలిసి రామమందిర నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. కొనసాగుతున్న ప్రాజెక్టుపనులను కొన్నింటిని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ట్రస్టునిర్వాహకులు ప్రాజెక్టులో కొనసాగుతున్న పనుల వివరాలను ప్రధానికి వివరించారు. 2020 ఆగస్టు ఐదున రామమందిర నిర్మాణం కోసం భూమిపూజ తర్వాత ప్రధాని అయోధ్యకు రావడం ఇదే తొలిసారి. తాత్కాలిక రామాలయానికి వెళ్లి రామ్‌లల్లాకు ప్రార్ధనలుచేసారు. అక్కడ మట్టిదీపం వెలిగించి ఆరతి ఇచ్చారు. ఆలయప్రధాన అర్చకులు ఆచార్య సత్యేంద్రాస్ ప్రధానినుదిటిపై సింధూరం అద్దారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రియోగి ఆదిత్యనాథ్‌తోపాటు గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌లు కూడా పాల్గొన్నారు.

# మూడోసారి చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్


## మావోజెడాంగ్ తర్వాత మూడోసారి ఎన్నిక




**బీజింగ్, అక్టోబరు 23:** చైనా అధ్యక్షుడుగా జిన్‌పింగ్‌మూడోసారి ఎన్నికయ్యారు. దేశాన్ని పాలించే ఏడుగురుసభ్యుల స్టాండింగ్‌కమిటీ జిన్‌పింగ్‌ఖు పార్టీప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు వెల్లడించింది. దీనితో కమ్యూనిస్టుపార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ తర్వాతతిరిగి అంతటి శక్తివంతమైన చైనా అధినేతగా జిన్‌పింగ్ నిలిచారు. స్టాండింగ్‌కమిటీ సభ్యులతోకలిసి మీడియాతోమాట్లాడిన జిన్‌పింగ్‌మూడోసారి చైనా అధ్యక్షుడిగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయనే స్వయంగా ప్రకటించారు. మరో ఐదేళ్లపాటు ఆయనే అధ్యక్షుడుగా కొనసాగుతారు. ఈసం దర్భం గా చైనా అవసరం ప్రపంచానికి ఎంతో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈసారి సరికొత్తప్రీమియర్‌ను ఎన్నుకున్నారు. షాంఘైలో చైనా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగాపనిచేసిన 63 ఏళ్ల లీ కియాంగ్‌ను ప్రీమియర్‌పదవికి ఎంపికచేసారు. జిన్‌పింగ్ అత్యంత సన్నిహితమైన వ్యక్తి. గతంలో ఝజియాంగ్‌ప్రావిన్స్‌లో వీరిద్దరూ కలిసి పనిచేసారు. ప్రస్తుతం పార్టీలో జిన్‌పింగ్ తర్వాతస్థానంలోకి లీకియాంగ్‌చేరుకున్నారు. ఇక పార్టీ పోలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీ కొత్తసభ్యులపేర్లను కూడా ప్రకటించారు. కమిటీలో జిన్‌పింగ్, లీకియాంగ్, రూవోలిజి, వాంగ్ హునింగ్; కాయికీ, డింగ్‌షూషాంగ్, లీషీలకు చోటు కల్పించారు. ఇక కేంద్ర కమిటీ సభ్యుల జాబితానుంచి పలువురునేతలపేర్లను తొలగించారు. వీరిలోప్రధాని లీఖెకియాంగ్(67), నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లీఝాన్సు(72), చైనా పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్‌ప్రెసిటెండ్ వాంగ్ యాంగ్(67) మాజీ ఉప ప్రధాని హాన్‌జెంగ్(67)లు ఉన్నారు. చైనా కమ్యూనిస్టుపార్టీ నేతగా దేశ అధ్యక్షుడుగా పదేళ్ల పదవీకాలాన్ని ఈ ఏడాదితోనే పూర్తిచేసుకుంటున్న జిన్‌పింగ్ పార్టీ వ్యవస్థాపకుడు మావోజెడాంగ్ తర్వాత మూడోసారి అధికారంలోకి వచ్చిన మొదటి చైనా అధ్యక్షుడు కావడం విశేషం. మావోజెడాంగ్ సుమారు మూడు దశాబ్దాలపాటుచైనాను పాలించారు. ఐతే 1980 తర్వాత పార్టీలో కొన్ని నిబంధనలను తీసుకొచ్చారు. ఎవరూ కూడా పదేళ్లకు మించి అధికారంలో ఉండకూడదన్న నిబంధనతెచ్చారు. కానీ జిన్‌పింగ్ కోసం ఆనిబంధనను కమ్యూనిస్టుపార్టీ పక్కనపెట్టింది. జిన్‌పింగ్ హయాంలోనే ఆ నిబంధనకు సవరణలు జరిగాయి. జిన్‌పింగ్‌కూడా మావోజెడాంగ్‌లాగే జీవితాంతం అధికారంలో ఉండే లక్ష్యంతోనే ఈ సవరణలు తెచ్చారు. పార్టీ కాంగ్రెస్ సమావేశాలు విజయవంతంగా ముగించామని, పార్టీ పతాకాన్ని అత్యున్నత స్థానంలో ఉంచినట్లు జిన్‌పింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో పార్టీని మరింత సమిష్టిగా నడపడానికి బలాలను సమ్మిళితంచేసామన్నారు. అంతేకాకుండా అంతర్జాతీయ సమాజం తమ పార్టీ ప్లీనరీని ఆసక్తిగా గమనిస్తోందన్నారు. వివిధ దేశాల అధిపతులు శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాలు పంపుతున్నట్లు చెప్పిన షీజిన్‌పింగ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. చైనా సెంట్రల్ మిలిటరీ కమిషన్ అధినేతగా కూడా జిన్‌పింగ్ ఎన్నికయ్యారు. చైనా అధ్యక్షుడుగా రెండుసార్లకంటే ఎక్కువ ఉండకూడదన్న నిబంధనలను 2018లోనే రద్దుచేసిన జిన్‌పింగ్‌మూడో సారి పగ్గాలకు ఆనాడే బాటలువేసుకున్నారు. ప్రపంచంలో భారీ ఆర్థికవ్యవస్థగా చైనా ఎదుగుదల, భారీ సైనిక విస్తరణ, అమెరికానుంచి బలమైన వ్యతిరేక తను దృష్టిలో ఉంచుకుని జిన్‌పింగ్ మరింత దూకుడు ప్రదర్శించారు. అయితే ఆయన బలీయమైన శక్తిగా ఎదిగినప్పటికీ రాబోయే ఐదేళ్లలో భారీ సవాళ్లనుఎదుర్కొంటున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆర్థికవ్యవస్థ అమెరికానుంచి పెరుగుతున్నపోటీని తట్టుకోవడం వంటివి ఉన్నాయి.

# బ్రిటన్ ప్రధాని అభ్యర్థి రేసులో రిషిసునాక్

## మీరు ఛాన్సిస్తే సంక్షోభం కట్టడిచేస్తా!



**లండన్, అక్టోబరు 23:** బ్రిటన్‌ప్రధానమంత్రిగా లిజ్‌ట్రస్ రాజీనామా చేసిన తర్వాత ప్రధానిరేసులో భారతీయ మూలాలున్న రిషిసునక్ దూసుకుపోతున్నారు. మాజీ ఆర్థిక మంత్రి కూడా అయిన సునక్‌కు ముందు కన్సర్వేటివ్ ఎంపిల్లో 100 మందికిపైగా మద్దతుంటే రానురాను మరింత మద్దతుపెరుగుతూ పోతోంది. ప్రధానిగా తాను లిజ్‌ట్రస్ స్థానంలో వచ్చేందుకు పోటీలో ఉన్నట్లు ఆయన స్వయంగా ప్రకటించారు. గ్రేట్‌బ్రిటన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం కట్టడిచేయగలనన్న విశ్వాసంతోనే తాను ప్రధాని పోటీలోకి వచ్చినట్లు తెలిపారు. కన్సర్వేటివ్‌పార్టీ నాయకునిగాను, రానున్న భావిప్రధానిగా మీముందుకు వచ్చేం దుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ట్విట్టర్‌లో పోస్టుచేసారు. లిజ్‌ట్రస్ ఎన్నికల ప్రక్రియలో సునక్‌ను ట్రస్ అధిగమించి విజయం సాధించారు. బోరిస్‌జాన్సన్ స్థానంలో ట్రస్ ఎన్నికయ్యారు. ప్రపంచంలో గొప్పదేశంగా భాసిల్లుతున్న గ్రేట్‌బ్రి టన్‌లో ఆర్థిక సంక్షోభం అంతుబట్టకుండా ఉందని నేతలుపేర్కొంటున్నారు. పార్టీని సమైక్యపరిచి, ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి సంక్షోభాన్ని కట్టడిచేసేందుకు శక్తివంచనలేకుండా కృషిచేస్తానని అన్నారు. ప్రస్తుతం తన ప్రత్యర్థులకంటే రేసు లో మరికొందరు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలమద్దతును రిషిసునక్ పొందగలిగారు. మాజీ రక్షణ మంత్రి పెన్నీ మోర్డాంట్; జాన్సన్ వీరిద్దరూ కూడా మరోసారి రేసులోకి వస్తున్నారు. జాన్సన్‌ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా ఉన్న సునక్ గత జులైలోనే రాజీనామాచేసి వైదొలగడంతో తిరుగుబాటుకు బీజం పడింది. తాను ప్రధానిగా ఎన్నికైతే ప్రతిస్థాయిలోను ఆర్థిక సమతుల్యత, బాధ్యత, సమైక్యత, వృత్తినైపుణ్యాన్ని మరింతగా వృద్ధిచేస్తానని, ప్రతినిత్యం ఆర్థిక వ్యవస్థపైనే దృష్టిసారించి పనిచేసి సంక్షోభం కట్టడి తన ప్రాధాన్యతగా భావిస్తానని చెప్పారు. మన సమస్యలన్నీ పరిష్కరించేందుకు మీరంతా నాకు ఒక అవకాశం ఇవ్వా లనికోరారు. కేబినెట్‌లోతాను మంత్రిగా ఉన్నకాలంలో చేపట్టిన చర్యలు, కార్యాచరణను ఆయన వివరించారు. కొవిడ్ మహమ్మారికాలంలో చేపట్టిన చర్యలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇపుడు మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మరిన్ని పెద్దవని, అయితేపరిష్కారానికి చేయిదాటిపోలేదన్నారు. పెద్దపెద్ద సమస్యలన్నింటినీ ముందు పరిష్కరించేదుకు పక్కాప్రణాళికతో వెళతానని చెప్పారు. 2019 మేనిఫెస్టోను మరోసారి ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు.



# వచ్చేనెలలో సౌదీ యువరాజు భారత్ పర్యటన

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** సౌదీ యువరాజు సౌదీ అరేబియా రాజ్యం ప్రధాని మహ్మద్‌బిన్‌సల్మాన్ వచ్చేనెలమధ్యస్తంలో భారత్‌కు ర4ఆనున్నారు. నవంబరులోనే ఇండోనేసియాలోని బాలిలో జి20 దేశాల సదస్సు జరగనున్నది. ఈనేపథ్యంలో ఆసదస్సుకు వెళుతూ మార్గమధ్యంలో భారత్‌కు వస్తారు. ప్రధాని నరేంద్రమోడీని కలిసి చర్చలు జరిపి తిరిగి బాలిసదస్సుకు వెళతారు. వచ్చేనెల 14వ తేదీ ఉదయాన్నే ఆయన భారత్‌కు వచ్చి అదేరోజు తిరుగు ప్రయాణం అవుతారు. సౌదీ విద్యుత్‌మంత్రి అబ్దులా జి జ్‌బిన్ సల్మాన్ ఈ వారంలోనే భారత్‌లో పర్యటించారు. చమురు ఉత్పత్తిపై కోత విధిస్తూ ఒపెక్ దేశాలు నిర్ణయించుకున్న నేపథ్యంలో సౌదీ విద్యుత్‌మంత్రి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అదేసమయంలో చైనా అధికారులతో ఆన్‌లైన్‌లో చర్చలుజరిపారు. వాణిజ్యమంత్రి పియూష్‌గోయల్, పెట్రోలియం మంత్రి హర్‌దీప్‌సింగ్‌పూరి, విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్‌లతోకూడా సౌదీ ఇంధన మంత్రి చర్చలు జరిపారు.

## ఎంవిఎ ప్రభుత్వ నిర్ణయాలు రద్దుచేసిన షిండే సర్కార్

**ముంబయి, అక్టోబరు 23:** మహారాష్ట్రలో ఎంవిఎ ప్రభుత్వ హయాంలో తీసుకున్న డజనుకుపైగా కీలక నిర్ణయాలను షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచింది. కొన్నింటిని రద్దుచేసింది. వీరిలో ఆరేమెట్రోకార్‌షెడ్ తరలింపునిర్ణయం కూడా ఉంది. రాష్ట్రంలోని వివిధ కేసుల్లో సిబిఐ దర్యాప్తునకు కూడా సుముఖత వ్యక్తంచేసింది. వందరోజులు పూర్తిచేసుకున్న షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం ఈనెలలో శివసేన ఆధ్వర్యంలోని ఎంవిఎ ప్రభుత్వం వివిధ కేసుల దర్యాప్తునకు తన అభిప్రాయాన్ని తెలపకపోవడం వంటిచర్యలుతీసింది. కేవలం రాజకీయ కక్షలకోసమే ఈ సంస్థనువినియోగిస్తున్నట్లు అప్పట్లో ఎంవిఎ భావించింది. షిండే ఆధ్వర్యంలో బిజెపి మద్దతుతో ఏర్పడిన ప్రభుత్వం ఎంవిఎ ప్రభుత్వ పతనానికి దారితీసింది. షిండే ముఖ్యమంత్రిగా బాధ్యతలుస్వీకరించడం, దేవేంద్ర ఫడ్నవిస్ డిప్యూటీసిఎంగా నియమితులవడం జరిగిపోయాయి. ప్రభుత్వం ఏర్పాటయిన వెంటనే గతంలో బిజెపి శివసేన ఆధ్వర్యంలోని ప్రభుత్వం తీసున్న అనేకనిర్ణయాలను రద్దుచేసింది. ఇపుడు షిండే ప్రభుత్వం ఫడ్నవిస్‌ప్రభుత్వ హయాంలో తీసుకున్న నాలుగు కీలక నిర్ణయాలను మళ్లీ పునరుద్ధరిస్తోంది. 2014న 19 సంవత్సరాలమధ్యలో శివసేన బిజెపి ప్రభుత్వం నడిచిన సంగతి తెలిసిందే. ఎపిఎంసిల్లో రైతులకు ఓటింగ్ హక్కులు, అత్యవసర స్థితికాలంలో జైళ్లలో ఉన్నవారికి పింఛన్లు పునరుద్ధరించడం, గ్రామాధిపతులు, మున్సిపల్ కౌన్సిల్ అధ్యక్షులను నేరుగా ప్రజలనుంచే ఎన్నుకునే విధానాన్ని మళ్లీ తెరపైకి తెచ్చారు. మహారాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తిమార్కెటింగ్ అభివృద్ధి రెగ్యులేషన్‌చట్టం గ్రామపంచాయితీలు, వ్యవసాయ క్రెడిట్‌సొసైటీలు, బహుళ కోఆపరేటివ్‌సొసైటీలు ఎపిఎంసి సభ్యులను ఎన్నుకునే హక్కులు కల్పిస్తోంది. 2017లోనే బిజెపి శివసేన ప్రభుత్వం ఈచట్టానికి సవరణలుచేసి రైతులు కూడా ఎన్నుకునే అవకాశం కల్పించింది. 2020లో ఎంవిఎ ప్రభుత్వం ఈ సవరణలను రద్దుచేసింది. పాత విధానాన్నే పునరుద్ధరించింది. వెయ్యి చదరపు మీటర్ల భూమి ఉనన రైతులు కూడా సొసైటీల్లో ఓటుహక్కుకువినియోగించుకోవచ్చని ఇపుడు షిండేఫడ్నవిస్‌ప్రభుత్వం తేల్చిచెప్పింది. అలాగే నెలరోజులకంటే ఎక్కువ జైలులో ఉన్న అత్యవసరస్థితిలోని కార్యకర్తలకు ఆగస్టునుంచి రూ.10వేల పింఛన్ లభిస్తుంది. ఒకవేళ జైలుకెళ్లిన వ్యక్తిచనిపోతే ఆతని భార్యకు నెలకు ఐదువేలు లభిస్తుంది. నెలరోజులకంటే తక్కువ జైలుజీవితం గడిపితే నెలకు ఐదువేలు, 2,500చొప్పున లభిస్తాయి. ఎక్కువమంది ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందినవారే ఉన్నందున ఈ పింఛన్‌విధానాన్ని ఎంవిఎ ప్రభుత్వం రద్దుచేసింది. కొత్తప్రభుత్వం ఎంవిఎ నిర్ణయాన్ని రద్దుచేసింది. అలాగే ఎన్నికైన సర్పంచ్, డిప్యూటీలపై మొదటి రెండేళ్లలో అవిశ్వాసం ప్రకటించేందుకు వీలులేకుండా చట్టంసవరించింది. అలాగే మరోసారి ఎన్నికలకు వెళుతుండగా ఆరునెలలకు ముందు కూడా అవిశ్వాసం పెట్టకూడదు. షిండేప్రభుత్వం బాధ్యతలుచేపట్టినవెంటనే ఆరే మెట్రోకార్‌షెడ్‌ను హరిత ప్రనాంత ఆరే కాలనీనుంచి కంజూర్‌మార్గ్‌కు తరలించడాన్ని రద్దుచేసింది. ఈనిర్ణయం ముందు 2019లోఈ మెట్రోకార్‌షెడ్ తరలించాలనినిర్ణయించింది. గత ఎంవిఎ ప్రభుత్వం నిర్ణయించిన 850 కోట్లవిలువైన అభివృద్ధిపనులను కూడా షిండే ఫడ్నవిస్‌ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నిధుల కేటాయింపు కేవలం ఎన్‌సిపి ఎమ్మెల్యేలకు అనుకూలంగా మాత్రమేజరిగిందన్న విమర్శలు వెల్లువెత్తాయి.

## కర్ణాటకలో ఓ మహిళను చెంపపై కొట్టిన మంత్రి సోమన్న

### పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ డిమాండ్



**బెంగళూర్:** కర్నాటకలో ఓ మహిళను ఆ రాష్ట్ర మంత్రి చెంపపై కొట్టడం వివాదా స్పదమైంది. చామరాజనగర్ జిల్లా హంగాల గ్రామంలో భూపట్టాల కార్యక్రమం సందర్భంగా ఈ సంఘటన జరిగింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిశాఖ మంత్రి వి.సోమన్న 175మందికి భూపట్టాలు పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఓ మహిళ తనకు భూమి పట్టా రాలేదంటూ మంత్రి దగ్గరకు ఆవేశంగా వెళ్లింది. దాంతో, సహనం కోల్పోయిన సోమన్న ఆమె చెంపపై చెళ్లుమనిపించారు. ఊహించని ఘటనతో దిక్కుతోచని ఆ మహిళ మంత్రి కాళ్లపై పడింది. ఈ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. జరిగిన ఘటనపై మంత్రి సోమన్న క్షమాపణ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనపై కాంగ్రెస్‌నేత రణదీప్‌సింగ్ సూర్జేవాలా ఘాటుగా స్పందిం చారు. మంత్రి సోమన్నను పదవినుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బిజెపి మంత్రులకు అసహనం తలకెక్కిందని సూర్జేవాలా మండిపడ్డారు. ఎర్రకోట నుంచి ప్రసంగించిన సందర్భంగా ప్రధాని మహిళలను గౌరవించాలంటూ హితోక్తులు పలికారు. భారతమహిళకు రక్షణ కల్పించే విధానంఇదేనా? అని సూర్జేవాలా ప్రధానిని ప్రశ్నించారు. ప్రధాని దీనిపై వెంటనే స్పందించి, ఆ మంత్రిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూర్జే వాలా డిమాండ్‌చేశారు. కర్నాటక బిజెపిమంత్రులు మహిళలను అవమానించడం ఇదే మొదటిసారికాదు. గతేడాది డిసెంబర్‌లో న్యాయశాఖమంత్రి జెసి మధు స్వామి ఓమహిళా రైతు పట్ల దురుసుగా ప్రవర్తించి విమర్శలపాలయ్యారు.

## జిన్‌పింగ్ విధేయులతో నిండిపోయిన పొలిట్‌బ్యూరో కమిటీ

**బీజింగ్, అక్టోబరు 23:** కమ్యూనిస్టుపార్టీ ఐదేళ్లకోసారినిర్వహించే సర్వప్రతినిధుల సభనుంచే చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌మూడోసారి అధ్యక్షుడుగా ఎన్నిక కాగా ఈసమావేశాల్లోనే కమ్యూనిస్టుపార్టీ ఆఫ్‌చైనా(సిపిసి) 24 మంది సభ్యులతో కూడిన పోలిట్‌బ్యూరోను ప్రకటించింది. విదేశాంగ మంత్రి వాంగ్‌యీ ఈ అత్యున్నత కమిటిని పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం ఉన్న యాంగ్‌జైచీనుంచి ఆయన బాధ్యతలుస్వీకరిస్తారు. హి లిఫెంగ్ జిన్‌పింగ్‌కు కొత్త ఆర్థిక సలహాదారుగాను ఆర్థికవిధానాల రూపకర్తగాను నియమితులయ్యారు. 25ఏళ్లలో మొదటిసారి పోలిట్‌బ్యూరోలో మహిళలకు అవకాశం అనేదే కల్పించలేదు. శనివారంతో చైనా కమ్యూనిస్టు పార్టీ సమావేశాలు పూర్తి అయ్యాయి. గతంలో పార్టీలో పవర్‌సెంటర్‌గా నిలిచిన హుజింటావో తరహాలోనే ఇపుడు జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడుగా నిలదొక్కుకోగలిగారు. మాజీ ప్రీమియర్ లీ ఖెయాంగ్‌ను తప్పించడం ఆశ్చర్యం లనిపించింది. పోలిట్‌బ్యూరో స్టాండింగ్‌కమిటీలో నాలుగో ర్యాంకులో ఉన్న లీఖెయాంగ్‌తోపాటు వాంగ్‌యాంగ్‌ను కూడా తప్పించారు. వీరిద్దరూ కూడా హుజింటావో అనుచరులుగా ముద్రపడిన సంగతి తెలిసిందే. వీరిద్దరి తొలగింపుతో చైనాలోని అత్యున్నతస్టాండింగ్‌కమిటీలో జిన్‌పింగ్ ఆయన అనుయాయులతో నింపేందుకు సులువయింది. పోలిట్‌బ్యూరో స్టాండింగ్ కమిటీలో నియమితులయిన ఆరుగురు నాయకులు కూడా సుదీర్ఘకాలంగా జిన్‌పింగ్‌తో సత్సంబంధాలు, విధేయులుగా కొనసాగుతున్నవారేనని తెలుస్తోంది. లిఃయాంగ్‌ను రెండోర్యాంకులో ఉంచారు. లీఖెకియాంగ్‌స్థానంలో లీఃయాంగ్‌ఖు ప్రధానిగా నియమించారు. గతంలో జెఝియాంగ్‌ప్రావిన్స్‌కు క్వియాంగ్ చీఫ్‌గా కూడా పనిచేసారు. అప్పుడే జిన్‌పింగ్‌తోమంచి సంబంధాలు ఏర్పరుచుకున్నారు.



## కరోనాతో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ సిఎం దీపావళి సంబరాలు

**భోపాల్ :** కరోనా మహమ్మారి కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులతో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ తన భార్యతో కలిసి దీపావళి వేడుక జరుపుకున్నారు. పండుగవేళ చిన్నారులను తన నివాసానికి పిలిపించుకొని వారితో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా చిన్నారులు తన చుట్టూ చేరి కేరింతలు కొడుతుంటే, చౌహాన్ దంపతులు వారితో కలిసి డ్యాన్స్ చేశారు. " నా పిల్లలారా.. మీరు నవ్వుతూ సంతోషంగా ఉండేందుకు నాకు వీలైన ప్రతిదీ చేస్తాను. మన బిజెపి ప్రభుత్వం చేస్తుంది" అంటూ చౌహాన్ ట్వీట్ చేశారు. చిన్నారులకు ఆయుష్ కిట్లను బహుమతిగా ఇచ్చారు. కరోనా మహమ్మారి వల్ల అనాథలుగా మారిన చిన్నారులను స్వయంగా ముఖ్యమంత్రే చొరవ తీసుకొని అక్కున చేర్చుకోవడం పట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## కర్ణాటక డిప్యూటీ స్పీకర్ కన్నుమూత



**బెంగళూరు, అక్టోబరు 23:** కర్ణాటక అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ విశ్వనాథ్ మామని కన్నుమూసారు. బెంగళూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ విశ్వనాథ్ తుదిశ్వాస విడిచారు. ఎక్కువగా ఆనంద్ మామనిగా ఆయన పేరుపొందారు. 56 ఏళ్ల విశ్వానాథ్ కాలేయ సంబంధిత వ్యాధితో గడచిన కొంతకాలంగా బాధపడుతున్నారు. భౌతిక కాయాన్ని సౌందట్టినుంచి బెంగళూరుకు తరలించారు. సౌందట్టి తహసీల్దారుకార్యాలయంలో సందర్శకుల కోసం కొంతసేపు ఉంచారు. సౌందట్టికి సమీపంలోని యాదరావిరోడ్డులో ఉన్న కుటుంబ ఫామ్ హౌస్‌లో అంత్యక్రియలునిర్వహిస్తారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మయి, ఇతర కేబినెట్‌సభ్యులు అంత్యక్రియలకు హాజరవుతారు. కడుపులో నొప్పి వస్తున్నదన్న బాధతో ఆయన్ను ఆగస్టులోనే ఆసుపత్రిలోచేర్పించారు. ఆగస్టు రెండోవారంలో ఆయన బెంగళూరునుంచి చెన్నైకు వచ్చారు. కాలేయ సమస్యలపై హెపటాలజిస్టు చికిత్సకోంసాయన చెన్నైకు వచ్చారు. నెలరోజుల క్రితమే ఆయన్ను బెంగళూరుకు తరలించారు. సౌందట్టి నియోజకవర్గంనుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మామని బిజెపిలోశక్తివంతమైన నేత. ఆయన తండ్రి చంద్రశేఖర్ మల్లిఖార్జున్ మామని కూడా డిప్యూటి స్పీకర్‌గా 1990ల్లో పనిచేసారు. చంద్రశేఖర్‌కూడా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకపర్యాయం స్వతంత్రునిగా వచ్చారు. మరోమూడుసార్లు జనతాపరివార్ అభ్యర్థిగా గెలిచారు. ఆయన మేనమామ విశ్వనాథ్ కరిబసప్ప మామని కూడా స్వతంత్ర ఎమ్మెల్యేగా 2004లో గెలిచారు. ఆయన్ను రాజన్న మామనిగా పిలుస్తారు. శక్తివంతమైన లింగాయత్‌కుటుంబం నుంచి వచ్చిన మామని బెలగావికి 90 కిలోమీటర్లదూరంలోని సౌందట్టి పట్టణంనుంచి వచ్చారు. ఈ నియోజకవర్గం, పరస్‌గఢ్ అసెంబ్లీస్థానంనుంచి ఎనిమిదిసార్లు ఎన్నికయ్యారు. రెండేళ్లక్రితమే మామని తనను కేబినెట్‌లోకి పరిశీలించకపోవడంపై బహిరంగంగానే విమర్శించారు. డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైనతర్వాతఆయన కొంత శాంతించారు.

## థాకరే వర్గంనుంచి మరో నలుగురు షిండే క్యాంప్‌లోకి...!

### కేంద్రమంత్రి నారాయణ్‌రాణే సంచలన ప్రకటన



ముంబయి, అక్టోబరు 23: మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే వర్గంనుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు షిండే శివసేనవర్గంలోకి చేరిపోతారని కేంద్రమంత్రి నారాయణ్ రాణె శనివారంప్రకటించారు. అయితే ఆయన వారిపేర్లను వెల్లడించేందుకు తిరస్కరించారు. మొత్తం 56 మంది ఎమ్మెల్యేల్లో కేవలం ఆరులేదా ఏడుగురు మాత్రమే ఇక థాకరేతో ఉంటారని, వారుకూడా ఇపుడు దారి మారుస్తున్నారని అన్నారు. నలుగురుఎమ్మెల్యేలు తనతో టచ్‌లోనే ఉన్నారని, అయితే వారిపేర్లు చెప్పబోనని కేంద్ర మంత్రి ప్రకించి సంచలనం సృష్టించారు. రాణె కథనం ప్రకారం శివసేనచీఫ్ థాకరే రాజకీయం ఇకపైమాతోశ్రీకే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు. ఇకపై శివసేనలో రెండువర్గాలు ఉండవని, ఒకే వర్గంగా మారిపోతుందని అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రకటించిన రోజ్‌గార్ మేళాలో పాల్గొనేందుకు ఆయన నగరానికి వచ్చారు. అంతేకాకుండాప్రధాని మోడీ చొరవ కారణంగానే కేంద్ర ప్రభుత్వంపరిధిలోని వివిధ శాఖలు పదిలక్షల ఉద్యోగాలను సత్వరప్రణాళిక తరహాలో వచ్చే ఏడాదిన్నరలో నియామకాలు జరిపేందుకు సన్నద్ధం అవుతున్నాయన్నారు.



నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్న దృశ్యం

## ఎదురెదురుగా ఆర్టీసి బస్సు, ఆటో ఢీ

### ముగ్గురు మృతి.. ఆరుగురికి గాయాలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 23, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని జమిస్తాపూర్ గేటు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను నాగర్‌కర్నూల్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అచ్చంపేట నుండి నాగర్‌కర్నూల్ వస్తున్న ఆర్టీసి బస్సు నాగర్‌కర్నూల్ వైపు నుండి శ్రీశైలం క్షేత్రానికి వెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోడ్రైవర్‌తోపాటు వృద్ధురాలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లికి చెందిన భీమప్ప కుటుంబసభ్యులతో కలిసి అదే గ్రామానికి చెందిన రామకృష్ణ ఆటోను అద్దెకు తీసుకుని శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్ళి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో జమిస్తాపూర్ గేటు సమీపంలో అచ్చంపేట నుండి జిల్లా కేంద్రానికి వస్తున్న ఆర్టీసి బస్సు ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటో డ్రైవర్ రామకృష్ణ (25) మణెమ్మ (61) మృతి చెందారు. 108 అంబులెన్స్‌లో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భీమప్పను అతని భార్య నర్సమ్మతోపాటు కుమారులు సురేష్, మహేందర్, కోడలు కవితను చికిత్స నిమిత్తం జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కవిత (26) మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎస్పై విజయ్‌కుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి నుండి సంఘటన వివరాలను సేకరించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో తీవ్రవిషాదం నెలకొంది. సంఘటనకు సంబంధించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు. మృతదేహాలను ఆదివారం మధ్యాహ్నం స్వగ్రామానికి తరలించారు.

## మునుగోడు ఉపఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నాం: సిఇఒ వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** మునుగోడు ఉప ఎన్నికకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ) వికాస్‌రాజ్ తెలిపారు. ఈ విషయమై ఆయన ఆదివారం మీడియాతో ఈవీఎంలు,పోస్టల్ బ్యాలెట్ కోసం బ్యాలెట్ పేపర్ ముద్రణ పూర్తయిందన్నారు. 35శాతం అదనపు ఈవీఎంలు,వీవీ ప్యాట్లు రిజర్వ్ అధికారికి కేటాయించామని తెలిపారు. అవసరమైన సంఖ్యలో పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు. మునుగోడులో ఇప్పటి వరకు 12 కేసులు నమోదయ్యాయని, అక్రమంగా తరలిస్తున్న 2.49 కోట్ల ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. సమాచారం కోసం 0868-2230198 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 3న జరుగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికే ఆ ఎన్నిక సందర్భంగా స్థానిక సెలవు ప్రకటించింది. పోలింగ్ కేంద్రాలు ఉన్న కార్యాలయాలు, సంస్థలకు పోలింగ్ ముందు రోజు కూడా సెలవు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేసే కార్యాలయానికి లెక్కింపు రోజున కూడా సెలవు ఇవ్వాలని ఆదేశించింది.

## ఆర్టీసి కార్మికులకు పిఆర్సీ

### కంటికి రెప్పలా కాపాడుకుంటాం: సంస్థ ఛైర్మన్ గోవర్ధన్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ) కార్మికులకు పీఆర్సీ అమలు చేసేందుకు నిర్ణయించింది. అంతే కాకుండా రూ. 100 కోట్లమేర పెండింగ్ బకాయిలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అంగీకరించినట్లు సంస్థ ఛైర్మన్ బి గోవర్ధన్ తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో దానికి సంబంధించిన నియమావళి అమల్లో ఉన్నందున ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ అమలు, బకాయిల చెల్లింపు విషయమై అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. ఎన్నికల సంఘం నుండి అనుమతి రాగానే ఆర్టీసీ కార్మికులకు పిఆర్సీ, బకాయిలను చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సంస్థ ఉద్యోగులకు బస్ భవన్ సాక్షిగా 100 కోట్ల రూపాయల మేర పెండింగ్ బకాయిలు, దీపావళి పండగ అడ్వాన్సులు ప్రకటించినట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికులకు సీఎం కేసీఆర్ అన్ని విధాలుగాను సహాయ, సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఉద్యోగుల పీఆర్సీపై కూడా చర్చించడం జరిగిందన్నారు. 2017 సంవత్సరం నుండి ఆర్టీసీలో పీఆర్సీ పెండింగ్‌లో ఉందని, దీనిపై సంస్థ ఎండి సజ్జనార్ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల నియమావళి అమలులో ఉన్నా ఉద్యోగుల విజ్ఞప్తి మేరకు ఆ ప్రక్రియ ప్రారంభించడానికి ప్రభుత్వానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కోరినట్లు వివరించారు. ఎన్నికల ప్రధాన అధికారి నిర్ణయం తర్వాత కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు పీఆర్సీ అమలు చేయడం జరుగుతుందని తెలియచేశారు. సంస్థ కార్మికులను అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు.

## కనువిందు చేస్తున్న సదర్ దున్నలు



సదర్ దున్నలతో ఎడ్ల హరిబాబుయాదవ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఈ నెల 27న నిర్వ హించబోయే సదర్ ఉత్సవానికి సిద్ధంగా ఉన్న దున్నలు ముషీరాబాద్ ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. ముషీరాబాద్‌కు చెందిన అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఆర్ఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్ దాదాపు రెండు వేల కిలోమీటర్ల దూరం నుండి శ్రీకృష్ణ దున్నను సదర్‌లో ప్రదర్శించేందుకు ముషీరాబాద్‌కు తీసుకువచ్చారు. హరియాణా రాష్ట్రం లోని ఇసార్ జిల్లా జుగ్లన్ గ్రామానికి చెందిన ఈ శ్రీకృష్ణ దున్న ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1800 కిలోల బరువుతో, ఏడు అడుగుల ఎత్తుతో, 18 అడుగుల పొడవుతో ఆకర్షనీయంగా ఉంది. శ్రీకృష్ణ దున్నకు ప్రతి రోజూ ఐదు వేల రూపాయల విలువైన ఆహారం అందిస్తారని, ఉదయం పది లీటర్లపాలు, డ్రైఫ్రూట్స్, పండ్లు, నెయ్యి, బెల్లం తదితర వాటిని ఆహారాన్ని ఉదయం, సాయంత్రం పెడతారని ఎడ్ల హరిబాబు యాదవ్ తెలిపారు. అంతే కాకుండా ఆవనూనెతో మసాజ్ చేయటంతోపాటు, షాం పూతో స్నానం, దీని ఆలన, పాలన చూసేందుకు ఇద్దరు పనివాళ్ళ, ఇది పడుకోవ టానికి ప్రత్యేక మ్యాట్, ఫ్యాన్‌లు ఉంటాయని తెలిపారు. సదర్‌లో పాల్గొనేందుకు శ్రీకృష్ణ దున్న తోపాటు పంజాబ్ రాష్ట్రానికి చెందిన కింగ్ దున్న, తెలంగాణ పశుసంవర్ధక శాఖా మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు చెందిన తలసాని అర్జున్ యాదవ్ దున్న, నగరానికి చెందిన భీమ్ దున్నలు సైతం సిద్ధంగా ఉన్నాయని పేర్కొ న్నారు. కింగ్ దున్న కూడా ఐదు సంవత్సరాల వయసు కలిగి, 1600 కిలోల బరువుతో, ఆరున్నర అడుగుల ఎత్తుతో ఆరు ఫీట్ల పొడవుతో ఆకర్షణీయంగా ఉందని, అదేవిధంగా తలసాని అర్జున్‌యాదవ్ దున్న నాలుగు సంవత్సరాల వయ సు కలిగి, 1500 కిలోల బరువుతో ఆరుఫీట్ల ఎత్తుతో, 15 ఫీట్ల పొడవుతో బాహు బలి దున్నగా కనిపిస్తుందని వివరించారు. ఈ దున్నలు 27న జరిగే సదర్ ఉత్సవంలో సందడి చేయనున్నాయని తెలిపారు.

## రాష్ట్రంలో టిఎన్జీఒ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టిఎన్జీఓ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం.సత్యనారాయణగౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సొసైటీ సభ్యుల స్థల సమస్యను సిఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉందని, ముఖ్యంగా ఫిట్మెంట్‌కు సంబంధించిన సమస్యలు కూడా పరిష్కరించడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లోఉన్న సమస్యలు కూడా ప్రణాళికాబద్దంగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. టిఎన్జీఒ సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మామిండ్ల రాజేందర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ సిఎంగా ఉన్న సమయంలో సొసైటీకి భూములు కేటాయించడం జరిగిందని, కోర్టు పరిధిలో ఉన్న సొసైటీకి సంబంధించిన సమస్యను కూడా పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం భూములు కేటాయింపు విషయంలో సొసైటీ సభ్యులకు న్యాయం జరిగే విధంగా కృషిచేస్తున్నామన్నారని, సభ్యుల సహకారం ఇందుకు చాలా అవసరమని అన్నారు. సొసైటీ కార్యదర్శి జి.మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడు జి.రాజేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి టి.రాజేందర్, కోశాధికారి ఎ.శ్రీనివాస్, టిజీఓ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, డైరెక్టర్లు ఎం.శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, సాధిక్, శ్రీధర్‌రెడ్డి, దామోదర్, సంధ్యారాణి, అమరజ్యోతి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరసింహారాజు, కేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం ఆర్టీసి కళాభవన్‌లో భాగ్యనగర్ తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్(గచ్చిబౌలి) మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్

## పిఎం కిసాన్ యోజన కింద రైతులకు సగం ధరకే ట్రాక్టర్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో ట్రాక్టర్ అద్దెకు తీసుకుని లేదా ఎద్దుల సాయంతో వ్యవసాయం చేస్తున్న రైతులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ట్రాక్టర్ యోజన పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రైతులకు ట్రాక్టర్ సగం ధరకే లభిస్తుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. రైతులకు ట్రాక్టర్లు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనుంది. దీని కింద రైతులు ట్రాక్టర్లను కంపెనీ నుండి సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. మిగిలిన డబ్బును ప్రభుత్వం సమకూర్చుతుంది. ఇది కాకుండా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత స్థాయిలో రైతులకు ట్రాక్టర్లపై 20 నుండి 50 శాతం సబ్సిడీని కూడా ఇస్తున్నాయి. కేంద్రం ఒక రైతుకు ఒక్క ట్రాక్టర్‌పై మాత్రమే సబ్సిడీని ఇస్తుంది. ఈ పథకం కింద లబ్ధి పొందాలంటే ఆధార్‌కార్డు, ల్యాండ్ పేపర్, బ్యాంక్ వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో కలిగి ఉండాలి. ఈ పథకం కింద రైతులు సమీపంలోని ఏదైనా సిఎస్సీ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించింది.

## ఆందోళనలో డిఎవి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని దయానంద్ ఆంగ్లో వేదిక్(డీఏవీ) స్కూల్ గుర్తింపును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన నేపథ్యంలో పాఠశా లలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశా లల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. విద్యాసంవత్సరం మధ్యలో పాఠశాల గుర్తింపును రద్దుచేసి.. పాఠశాలను మూసివేయడం సరైంది కాదని.. పాఠశాలను కొనసాగిం చాలని.. పాఠశాల నిర్వహణనకు ప్రభుత్వమే తీసుకోవాలని ఆదివారం జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు తీర్మానించారు. స్కూల్‌లో చిన్నారిపై జరిగిన లైగింకదాడి నేపథ్యంలో ప్రభుత్వం పాఠశాల గుర్తింపును రద్దు చేసిన విషయం తెలిసిందే. పాఠశాల గుర్తింపును రద్దు చేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను దగ్గరలోని ఇతర పాఠశాలల్లో చదివించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైంది కాదన్నారు. పాఠశాలలో చదువును యధావిధిగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించారు. పాఠశాలలో సుమారు 700 మంది విద్యార్థులున్నారని.. వారిని ఇతర పాఠశాలల్లో చేర్చితే ఇదే విధమైన విద్యను అందించలేరని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్చుతారు సరే.. మరి అక్కడ పాఠాలు బోధించే ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 600 మంది వరకు సమావేశమయ్యారు. బంజారాహిల్స్‌లో ఉన్న డీఏవీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని తీర్మానించామని.. ఇదే విషయాన్ని హైదరాబాద్ జిల్లా విద్యాధికారి(డీఈవో)కి విద్యా శాఖ కార్యదర్శికి, విద్యా శాఖ మంత్రికి కూడా చెప్పాలని నిర్ణయించారు. త్వరలోనే వారిని కలిసి విజ్ఞప్తి చేయనున్నారు. పాఠశాల గుర్తింపును రద్దు చేసినంత మాత్రానా సమస్యకు పరిష్కారం దొరికినట్టు కాదు కదా అనే అభిప్రాయాన్ని కూడా కొందరు తల్లిదండ్రులు వ్యక్తం చేశారు. అయితే జరిగిన ఘటన నేపథ్యంలో యాజమాన్యంపై చర్యలు తీసుకోవల్సిం దేనని తల్లిదండ్రులు ముక్తకంఠంతో నిర్ణయించారు. కానీ ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న స్కూల్‌ను ఇప్పుడు మూసివేసి.. అక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర పాఠశాలల్లో చేర్పిస్తే.. అక్కడ ఫీజులు ఎవరు చెల్లించాలి.. ఏ స్కూల్‌లో చేర్పిస్తారు.. అక్కడ విద్య ఎలా బోధిస్తారు.. ఇలాంటి సమస్యలన్నీ ఉంటాయి కాబట్టి.. ప్రభుత్వం పాఠశాలను స్వాధీనం చేసుకొని నిర్వహణను ప్రభుత్వమే చూసుకుంటూ స్కూల్‌ను యధావిధిగా కొనసాగించాలని కోరుతున్నారు. ప్రభుత్వం మరోసారి ఆలోచన చేసి తమ పిల్లలను ఇతర పాఠశాలల్లో చేర్పించడం కంటే అక్కడే విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థి సంఘాలతోపాటు ప్రజా సంఘాలు కూడా పాఠశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని.. ప్రభుత్వమే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పాఠశాలను కొనసాగించాలని తల్లిదండ్రుల సమావేశం తీర్మానం**

## విద్యుత్ శాఖలో నిలిచిన డిఇల బదలీలు

### లాబీయింగ్‌తోనే మరికొద్ది రోజులు జాప్యం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో డిప్యూటీ ఇంజనీర్ల (డిఇ) బదిలీలే దాదాపు నిలిచిపోయినట్లు తెలియవచ్చింది. అధికారుల లాబీయింగ్ ఒక కొలిక్కి రాకపోవడంతోనే బదిలీలు నిలిచినట్లు విద్యుత్ శాఖలోని కింది స్థాయి అధికారులు చర్చించుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో ఒక్క ఖమ్మం జిల్లాలో మాత్రమే ఒక్క డీఇ మాత్రమే బదిలీ అయినట్లుగా ఉత్తర్వులు వచ్చినట్లు చర్చ జరుగుతోంది. ప్రధానంగా రాష్ట్రంలోని కొండాపూర్, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల్లో ఆదాయ పరంగా విద్యుత్ శాఖ పోస్టులకు మంచి డిమాండ్ ఉంది. ఆయా ప్రాంతాలకు పోస్టింగ్ వేయించుకునేందుకు పలువురు ఎంతో ఆసక్తి చూపుతుండడం సర్వసాధారణమైంది. ఈ విధంగా రాష్ట్రంలో ఆదాయం వచ్చే కొన్ని డివిజన్లకు బదిలీ చేయించుకునేందుకు ఎవరికి వారు తమకు తగ్గ స్థాయిలో విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారనే వాదన ఆ శాఖ అధికారవర్గాల్లో బలంగా ఉంది.

## గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌పై విస్తృత ప్రచారానికి చర్యలు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్‌బిల్డింగ్ కాన్సెప్ట్‌ను రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం భావిస్తుంది. గ్రీన్‌బిల్డింగ్‌తో పాటు పారిశ్రామిక వాడలను, గ్రీన్ సిటీస్‌లను ప్రోత్సహించేందుకు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగానే గ్రీన్ బిల్డింగ్ కన్సెప్ట్‌ను ప్రోత్సాహిస్తున్నందుకు ది ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్(ఐజిబిసి) రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు ప్రకటించింది. నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంఏయుడి కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, జిహెచ్ఎంసి సిసిపి దేవేందర్‌రెడ్డిలు అవార్డులను అందుకున్నారు. గ్రీన్ బిల్డింగ్ ఫుట్ ప్రింట్‌లోనూ ఇంధన పొదుపును పాటించడంలోనూ దేశంలో తెలంగాణ అగ్రగామిగా ఉంది. కూల్ రూఫింగ్ పాలసీని అవలంబిస్తూ విద్యుత్ వినియోగాన్ని తగ్గించింది. కానీ గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలోకి తీసుకెళ్లేందుకు మార్గదర్శకాలను రూపొందిస్తున్నారు.

## యాసంగి సీజన్‌లో విత్తనాలపై దృష్టి

### సబ్సిడీలు ఎత్తివేత.. రైతులకు భారంగా సీడ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** యాసంగి సీజనులో వరి సాగు చేయవద్దని చెబుతున్న వ్యవసాయ శాఖ ప్రత్యమ్నాయ సాగుపై దృష్టి సారించింది. ఈ నేపథ్యం లో అందుకు అవసరమైన విత్తనాలను అందు బాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. యాసంగిలో 9 రకాల విత్తనాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థకు సూచించింది. వేరుశెనగ, శెనగ, నువ్వులు, కుసుమ, పొద్దుతిరుగుడు, మినుము, పెసర, ఆవాలు, ఆముదం తదితర విత్తనాల సేకరణలో విత్తనాభివృద్ధి సంస్థ నిమగ్నమైంది. వీటికి అవసరమైన టెండర్ల ప్రక్రియలో నిమగ్నమైంది. కాగా ఈ నెల మొదటి వారం నుండి ప్రారంభమైన యాసంగి సీజను నిమిత్తం రైతులు అప్పుడే విత్తనాలను సేకరించే పనిలో ఉన్నారు. కాగా తెలంగాణలో విత్తనాలకు ఇచ్చే రాయితీలకు వ్యవసాయ శాఖ మంగళం పాడింది. దీంతో రానున్న యాసంగి సీజనులో రైతులకు విత్తనాల కొనుగోలు తలకుమించిన భారంగా పరిణమించనుంది. వచ్చే యాసంగి సీజనులో కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, మొక్కజొన్న, వేరుశెనగ, పొద్దుతిరుగుడు తదితర పంటలకు సంబంధించిన విత్తన సబ్సిడీని అధికారులు ఎత్తివేశారు. ఇప్పటికే గత కొన్నేళ్లుగా వివిధ పంటల విత్తనాలకు సబ్సిడీని వ్యవసాయ శాఖ అమలు చేయడం లేదు. గతంలో ఆగ్రోస్ సంస్థ కార్యాలయాల ద్వారా రాయితీపై వేరుశెనగ తదితర విత్తనాలను సబ్సిడీపై రైతులకు సరఫరా చేసేవారు. దీనికి వ్యవసాయ శాఖ 33 శాతం సబ్సిడీని అమలు చేసేది. ఇందువల్ల బహిరంగ మార్కెట్‌లో కిలో విత్తనాలు 95 రూపాయలు ఉంటే సబ్సిడీ పోను రైతులు మిగిలిన 40 రూపాయలను మాత్రమే చెల్లించేవారు. అలాగే సోయాబీన్ విత్తనాలకు సైతం రాయితీని ఎత్తి వేయడంతో ఆ పంటను సాగు చేయాలంటే రైతులకు పెను భారంగా తయారైంది. ఇక వచ్చే యాసంగి నుండి మరిన్ని పంటలకు సంబంధించిన విత్తనాల రాయితీని సంబంధిత అధికారులు పూర్తిగా రద్దు చేశారు. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు ఆయా పంటల విత్తనాలను రైతులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## రాష్ట్రంలో వరికి వివిధ రకాల తెగుళ్లు

### ఆందోళనలో రైతాంగం

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి పంటకు వివిధ తెగుళ్లు వ్యాపించడంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా వరి చేలుకు అగ్గి తెగులు సోకిందని చెబుతున్నారు.ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రైతాంగం వరి పంటకు అగ్గి తెలుగు సోకినట్లు రైతులు వాపోతున్నారు. అగ్గి తెగులును ఎదుర్కొనేందుకు రైతులు అధిక ధరలు పెట్టి వివిధ రకాల క్రిమిసంహారక మందులను కొనుగోలు చేసి పంటపై పిచికారీ చేస్తున్నారు. అయినా ఫలితం మాత్రం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా అగ్గి తెగులుకు తోడు పలు చోట్ల వరికి ఆకు ఎండు తెగులు, మెడవిరుపు, పొడ తెగులు, సుడిదోమ తదితర తెగుళ్ల వ్యాపిస్తున్నాయని పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. వరి చేలు దుబ్బు చేసే దశలో నీటి మట్టానికి దగ్గరగా ఉండే ఆకుల తొడిమెలపైన, కాండం మీద, రెండు లేదా మూడు సెంటీమీటర్ల పొడవు కలిగిన దీర్ఘ వృత్తాకారంలో మచ్చలు ఏర్పడుతున్నాయని రైతులు అంటున్నారు.

## రేపటి నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2022 పేరుతో నిర్వహిస్తున్న అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా రేపటి(మంగళవారం) నుంచి దోస్త్ స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను నిర్వహించనున్నారు స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌ను ఈ నెల 28 వరకు నిర్వహించనున్నారు. స్పెషల్ డ్రైవ్ ఫేజ్‌లో రూ. 400తో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పటి వరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోని వారికి మాత్రమేనని అవకాశమిచ్చారు. 26 నుంచి 28 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 28న స్పెషల్ కేటగిరీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 29న సీట్ల కేటాయింపు చేస్తారు. సీట్లు పొందిన వారు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి ఈ నెల 29 నుంచి 31 వరకు అవకాశం కల్పించారు. సెల్ఫ్ రిపోర్ట్ చేసిన వారు 31న నేరుగా కాలేజీలో చేరాల్సి ఉంటుంది.

## రాష్ట్రంలో మూడు రోజులు పొడి వాతావరణం

● తెలంగాణ ప్రాంతానికి తప్పిన తుపాన్ ముప్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 23:** గత వారం రోజులుగా వ్యవసాయ రంగాన్ని ఆందోళన గొలుపుతూ వచ్చిన తుపాన్ ముప్పు తెలంగాణ ప్రాంతానికి తప్పిపోయింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వరికోతల పనుల్లో ఉన్న రైతులకు వాతావరణ కేంద్రం చేసిన ప్రకటన పెద్ద ఊరట నిస్తోంది. రాష్ట్ర మంతటా వానాకాలం సాగు చేసిన పలు రకాల పంటలు కోత దశలో ఉన్నాయి. కాగా. గత వారం రోజులుగా రాష్ట్రంలో ప్రతికూల వాతావరణం,వర్షాలు,తుపాన్ హెచ్చరికలతో వ్యవసాయంగం కలవరపడుతూ వచ్చింది. పొడి వాతావరణం ఇదే రీతిలో మరో వారం రోజుల పాటు కొనసాగితే రాష్ట్ర మంతటా పంట కోతలు ఊపందుకోనున్నాయి. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుంచి కూడా నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిగా నిష్క్రమించటంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. గత 24 గంటలుగా వాతావరణ కొంత తెరపినిచ్చింది. రాష్ట్ర మంతటా పొడివాతావరణం మరో మూడు రోజుల పాటు కొనసాగే అవకాశాలు ఉన్నందున వరి కోతల పనులు ఒక్కసారిగా ఊపందుకుంటున్నాయి.

**24న తీరం దాటనున్న వాయుగుండం**

తెలంగాణ రాష్ట్రానికి తుపాను ముప్పు తప్పినట్టే అని అధికారులు చెబుతున్నారు. ఈనెల 22న తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఒక మోస్తరు నుంచి తేలికపాటి జల్లులు పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరికలతో వ్యవసాయం రంగం కొంత ఆందోళనకు గురయినా తుపాను తేలిపోవటంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. శనివారం నాటి వాయుగుండం బలపడి వాయువ్యదిశగా ప్రయాణించింది. ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతూ సాగర్ ద్వీపానికి 670 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ తీవ్ర వాయుగుండం వాయువ్య దిశగా కదిలి రాగల 12 గంటల్లో మధ్య బంగాళాఖాతంలో తుపానుగా బలపడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఆ తర్వాత ఇది తన దిశను మార్చుకుని ఉత్తర ఈశాన్య దిశగా కదలి బంగ్లాదేశ్ తీరంలోని తింకోన ద్వీపం, శాండ్విప్ మధ్యలో బరిసల్‌కి దగ్గరల్లో ఈ నెల 25న ఉదయానికి తీరం దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది.

## తెరుచుకున్న హరివిల్లు రిసార్ట్

### రిసార్ట్ దారి కొనసాగింపుపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

**వికారాబాద్, అక్టోబరు 23, ప్రభాత వార్త:** అనంతగిరిలోని హరివిల్లు రిసార్ట్ ప్రవేశ ద్వారానికి అటవీ శాఖ అధికారులు అడ్డంగా కందకం తవ్వ డంతో హరివిల్లు రిసార్ట్ మూతపడిన విషయం పాఠకులకు విదితమే. ఈ విషయమై హరివిల్లు రిసార్ట్ యజ మాని గంగాధర్‌రావు హైకోర్టును ఆశ్రయించగా.. ప్రవేశద్వారం దారి యధావిధిగా కొనసాగించాలని హై కోర్టు మధ్యంతర ఉత్తర్వులు (స్టేటస్‌కో) జారీ చేసింది. ఈ విషయమై ఆదివారం హరివిల్లు రిసార్ట్ ప్రొప్రైటర్ గంగాధం రావు మీడియా సమావేశం నిర్వహించారు. హరివిల్లులో తప్పుడు పనులకు తావులేదని, సంబంధిత శాఖ అధికారులు ఎప్పుడైనా వచ్చి తనిఖీలు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. రిసార్ట్‌లో తప్పుడు పని జరిగినట్లు నిర్ధారణ అయితే మరుసటిరోజు నుంచి హరివిల్లు రిసార్ట్‌ను తామే మూయించేస్తామని ఆయన స్పష్టం చేశారు. అటవీ భూమి హరివిల్లు రిసార్ట్‌లో ఉన్నట్లు భావిస్తే జాయింట్ సర్వే నిర్వహించి, అటవీ భూమి ఉన్నట్లు నిర్ధారణ అయితే నిరభ్యంతరంగా తీసుకోవచ్చని అటవీశాఖ అధికా రులకు సూచించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, న్యాయస్థానంపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన తెలిపారు. మా వైపు న్యాయం ఉన్నందునే హైకోర్టు స్టేటస్‌కో ఇచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న హరివిల్లు రిసార్టు యజమాని గంగాధర్‌రావు

## ఆర్టీసిలో సిసిఎస్, పిఎఫ్ సంస్థల బకాయిలను చెల్లించాలి

**యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి**

**సిఎం కెసిఆర్‌కు సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ**

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సీసీఎస్, పీఎఫ్ సంస్థల బకాయిలను వెంటనే చెల్లించాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలని, కార్మికులపై యాజమాన్యం వేధింపులు ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావుకు ఆదివారం లేఖ రాశారు. ఆర్టీసీ సంస్థ రక్షణ, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సెప్టెంబర్ 3న తమ పార్టీ తరపున వినతిపత్రం సమర్పించినట్టు గుర్తు చేశారు.
అనంతరం సెప్టెంబర్ 23న సమస్యలపై చర్చించారని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 5 డీఏల్లో రెండింటిని ఈ నెల జీతంతో అమలు చేస్తామని, సకలజనుల సమ్మె కాలం జీతం చెల్లింపు, ఉద్యోగ విరమణ చేసిన వారి టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుకు నిర్ణయించడం అభినందనీయమని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. కార్మికులకు బకాయి ఉన్న రెండు వేతన ఒప్పందాల్లో ఒకదాన్ని నిర్ణయించడానికి మునుగోడు ఎన్నికల కోడ్ నుంచి మినహాయింపు కావాలని ఎన్నికల కమిషన్‌ను కోరుతూ లేఖ రాయడం సంతోషమన్నారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి ఇచ్చిన వెంటనే కార్మిక సంఘాలతో చర్చించి గౌరవప్రదమై వేతన ఒప్పందాన్ని అమలు చేయాలని లేఖలో కోరారు. ఆర్టీసీ కార్మికులు నిర్వహించుకుంటున్న సీసీఎస్‌కు చెల్లించాల్సిన బకాయిలతోపాటు పీఎఫ్ ట్రస్ట్‌కు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఆర్టీసీ యాజమాన్యాపు వేధింపులను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. అదేవిధ:గా ఆర్టీసీలో కార్మిక సంఘాలపై ఉన్న ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

# ఉత్తర్వులకే పరిమితం.. అమలుకు దూరం


**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భాషా పండితులకు స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ)గా పదోన్నతి కోసం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తోంది తప్ప వాటి అమలు జరగడం లేదు. భాషా పండితులు పదోన్నతుల కోసం ఉత్తర్వులు వచ్చిన తరువాత కూడా గత 5 ఏళ్లుగా ఎదురుచూస్తూనే ఉన్నారు. ఉత్తర్వులు వచ్చిన తరువాత కూడా భాషా పండితులు పదోన్నతులు లేకుండా భాషా పండితులుగానే పదవీ విరమణ పొందుతున్నారు తప్ప పదోన్నతులు మాత్రం దక్కడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం దయతలచి తమకు పదోన్నతులు కల్పించేలా ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అధికారులను ఆదేశించాలని భాషా పండితులు కోరుకుంటున్నారు. భాషా పండితుల పదోన్నతులు రెండు అడుగులు ముందుకి.. మూడు అడుగులు వెనక్కి అన్నట్టుగా సాగుతోంది. రాష్ట్రంలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులకు పదోన్నతులు ఇవ్వడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు మూడుసార్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ప్రభుత్వం ఇలా ఉత్తర్వులు జారీ చేస్తుందో లేదో.. సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్‌జీటీ) తమకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ కోర్టుకెళ్లడంతో పండితులకు రావల్సిన పదోన్నతులు ఆగిపోతున్నాయి. భాషా పండితులకు అన్యాయం ఉమ్మడి రాష్ట్రం నుంచి కొనసాగుతూనే ఉంది. 2001లో కండీషనల్ ప్రమోషన్లనూ ఇస్తూ జీవో నంబర్ 63ను జారీ చేసింది ఏపీ ప్రభుత్వం. గ్రేడ్-2 పండితులు ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్నప్పటికీ వారికి పదోన్నతులు ఇవ్వకుండా ఎస్‌జీటీలకు కండీషనల్ ప్రమోషన్లు అంటూ.. పదోన్నతులు కల్పించారు.

ఎస్‌జీటీలు డిగ్రీలో లాంగ్వేజెస్ సబ్జెక్టుగా లేనప్పటికీ వారికి పదోన్నతి ఇచ్చి.. తిరిగి డిగ్రీలో సంబంధిత లాంగ్వేజెస్ సబ్జెక్టుగా చదువుకోవడానికి అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తరువాత 2005లో భారత సర్వోన్నత న్యాయస్థానం పండితులకు పదోన్నతులు ఇవ్వాలని తీర్పు వచ్చింది. సుప్రీంకోర్టు తీర్పు ఇలా వచ్చిందో లేదో.. వెంటనే పదోన్నతులను నిలుపుదల చేయడం కోసం ఉపాధ్యా సంఘాలు ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో .. రాష్ట్ర ప్రభుత్వం 1 ఆఫ్ 2005 యాక్ట్‌ను తీసుకొచ్చింది. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా సీఎం కేసీఆర్ స్వయంగా భాషా పండితులకు పదోన్నతులు కల్పిస్తూ 2017లో జీవో నంబర్ 17, 18 లను జారీ చేయించారు. ఆ తరువాత మరోసారి 2019లో జీవో నంబర్ 15ను జారీ చేశారు. ఈ జీవోల మూలంగా భాషా పండితులకు పదోన్నతులు దక్కడం లేదని పేర్కొంటూ ఫిబ్రవరి 5, 2021న జీవో నంబర్ 2, 3 లను జారీ చేశారు. స్కూల్ అసిస్టెంట్(భాషలు)గా పదోన్నతులు పొందాలంటే భాషా పండితులే అర్హులని పేర్కొంటూ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఉత్తర్వులు వెలువడిన నాటి కంటే ముందు ఉన్న వాటిల్లో తమకు పదోన్నతులు కల్పించాలని కోరుతూ ఎస్‌జీటీలు తిరిగి కోర్టును ఆశ్రయించారు. గతంలో ప్రతి నెలా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రకటించే వారు.. అయితే అదికాస్త తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత వాటిని ప్రకటించ లేదు. అయితే ఏప్రిల్ 25, 2021న అప్పటి విద్యా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 8630 పోస్టులకు భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎస్‌జీటీలు కోర్టుకెళ్లడంతో.. ఆ ఖాళీలు గతంలో ఉన్నవి కాబట్టి వాటిలో తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సమయంలో భాషా పండితుల సంఘాలు విద్యా శాఖ మంత్రిని కలిసి తమకు న్యాయం చేయాలని కోరాయి. అయితే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 10వేల ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్ పోస్టులు ఇస్తామని ప్రకటించడంతో.. ఎస్‌జీటీలకు వాటిలో పదోన్నతులు కల్పించి 8630 ఎస్ఏ(భాషలు)కు సంబంధించిన పదోన్నతులు పండితులకు ఇవ్వొచ్చని ప్రభుత్వం భావించింది. ఇదే విషయాన్ని కోర్టుకు చెప్పి కేసును కొట్టివేయించేలా చూసి అటు ఎస్‌జీటీలకు, ఇటు భాషా పండితులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలోని భాషా పండితులకు పదోన్నతులు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గౌరీ శంకర్‌రావు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భాషా పండితులకు న్యాయం జరిగేలా సీఎం కేసీఆర్, విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఎస్‌జీటీలకు ప్రాథమిక పాఠశాల హెడ్మాష్టర్ పోస్టులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి.. తమకు పదోన్నతులు వచ్చేందుకు ఎస్‌జీటీలు అడ్డుపడకుండా తమకు సహకరించాలని కోరారు. తమకు త్వరగా పదోన్నతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

> భాషా పండితుల పదోన్నతుల కోసం మూడుసార్లు ఉత్తర్వులు జారీ
> ఇప్పటికీ అమలు కాలేదు

## చేనేతపై జిఎస్టీ పూర్తిగా ఎత్తివేయాలి

### మంత్రి కెటిఆర్ పిలుపుతో ప్రధానికి కవిత లేఖ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 22:** చేనేత వృత్తి అనేది వ్యాపారం కాదని, అది మన దేశ వారసత్వ సంపద అని టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చేనేత కళాకారులంతా గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేదలు, బలహీనవర్గాల వారిని, అలాంటి వారిని జిఎస్టీ పేరిట దోపిడికి గురి చేయడం సరికాదని సూచించారు. మంత్రి కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ రద్దు చేయాలని ఆదివారం ప్రధాని మోడీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డు రాశారు. మంత్రి కెటిఆర్ పిలుపునందుకుని చేనేతపై జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి ఒక్కరూ ప్రధానికి పోస్ట్ కార్డు రాయాలని ప్రజలకు కవిత విజ్ఞప్తి చేశారు. చేనేత పరిశ్రమ చేనేత కళాకారుడి నైపుణ్యత, సృజనాత్మకత, కష్టంపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నదని, చేనేత కళాకారుడిలో వ్యాపార దృక్పథం ఏ కోశానో లేదని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి దాకా ఏ ప్రభుత్వమూ చేనేత ముడి సరుకులపై, చేనేత వస్త్రాలపై ఎలాంటి పన్ను విధించలేదని గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత ముడి సరుకులపై, చేనేత వస్త్రాలపై 5శాతం జిఎస్టీ విధించిందని, దాన్ని 12 శాతానికి పెంచాలనుకోవడం చేనేత కార్మికుల పాలిట ఉరితాడు అవుతుందని చెప్పేందుకు ఎలాంటి సందేహం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని కోట్లాది పేద చేనేత కార్మికుల జీవితాల కోసం, చేనేత ముడి సరుకులపై, చేనేత వస్త్రాలపై జిఎస్టీని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. చేనేత సంబంధ వస్తువులపై విధిస్తున్న జిఎస్టీని పూర్తిగా తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. చేనేత ఉత్పత్తులపై జిఎస్టీ 5,12 శాతంగా కాకుండా సున్నా శాతంగా ఉండాలని సూచించారు. మంత్రి కెటిఆర్ పిలుపునకు స్పందించి ప్రతి ఒక్కరూ ప్రధానికి ఈ విషయమై పోస్ట్‌కార్డ్ రాయాలని, చేనేతపై జిఎస్టీ ఎత్తి వేసేంత వరకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మార్క్ -3 రాకెట్ ప్రయోగాల్లో 5 విజయాలు



శ్రీహరికోటలో ప్రయోగ విజయం తర్వాత రాకెట్ నమూనాను మీడియాకు చూపుతున్న ఇస్రో ఛైర్మన్ తదితరులు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ వరుసగా ఐదు జీఎస్ఎల్‌వీ మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించి మన క్రయోజనిక్ సత్తాని ప్రపంచానికి చాటిందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. ఆదివారం తెల్లవారుజామున శ్రీహరికోటలోని మీడియా సెంటర్‌లో ఆయన మాట్లాడారు. ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో నిర్మించిన 5వ మార్క్3 రాకెట్ ప్రయోగ విజయం తర్వాత సోమనాథ్ ఎంతో హుషారుగా ప్రసంగించారు. ఒకవైపు అంతరిక్షంలో 36 ఉపగ్రహాలు ఒక్కొక్కటిగా కక్ష్యకు చేరుతుంటే ఆ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలు, యూకే శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్ అధికారులు, వన్‌వెబ్ ఇండియా ప్రతినిధులు ఉత్కంఠగా వీక్షించారు. మొత్తం 36లో తొలి దశలో నాలుగు సెట్ల చొప్పున 16 ఉపగ్రహాలు రాకెట్ శీర్షభాగం నుంచి వేరుపడిన దృశ్యాలు తెరలపై కనిపించాయి. ఒక్కోవైపు రెండు చొప్పున ఈ ఉపగ్రహాలు కక్ష్యకు క్షేమంగా చేరుకున్న తర్వాత మిగిలిన 20 ఉపగ్రహాలు కొంత ఆలస్యంగా సంకేతాలను అందించాయి. ఈ మధ్యలో ఇటు మీడియా సెంటర్‌లోనూ అటు మిషన్ కంట్రోల్ సెంటర్‌లోనూ కొంత ఉత్కంఠ తప్పలేదు. అయితే 20 ఉపగ్రహాలు ఐదు సెట్లుగా నాలుగేసి చొప్పున క్రమంగా అంతరిక్షంలోకి చేరినట్లు ఇక్కడికి దూరంగా సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్ల ద్వారా సంకేతాలు అందడంతో శాస్త్రవేత్తలు ఆనందంగా చప్పట్లు చరుచుకొని ఒకరినొకరు అభినందించుకున్నారు. ఆ సమయంలో ఇస్రో ఛైర్మన్ మీడియా సెంటర్‌లో మాట్లాడుతుండటం విశేషం. 16 ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన తర్వాత మిగిలినవి కూడా అదేవిధంగా చేరుతాయన్న గట్టి నమ్మకంతో మీముందుకు వచ్చానని ముందుగానే ఆయన ప్రకటిం చారు. ఛైర్మన్ మాట్లాడుతున్నప్పుడు ఒక శాస్త్రవేత్తలకు సెల్‌ఫోన్‌లో సమాచారం రావడంతో ఆయన షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్‌కు తెలియజేశారు. రాజరాజన్ దీన్ని ఛైర్మన్‌కు చేరవేశారు. దీంతో ప్రయోగం పూర్తిగా విజయవంతమైనట్లు ప్రకటించారు. ఇదిలావుంటే ఇస్రో ఛైర్మన్ మాట్లాడుతూ మన క్రయోజనిక్ పరిజ్ఞానానికి ఈ రాకెట్ ప్రయోగం నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇదే తరహా రాకెట్‌ను మూడు నెలల్లో నిర్మించి యూకేకి చెందిన వన్‌వెబ్‌కు చెందిన మరో 36 ఉపగ్రహాలను ఇదే షార్ కేంద్రంలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తామని తెలిపారు. చంద్రయాన్3కి, గగన్‌యాన్ ప్రయోగాలకు కూడా మన క్రయోజనిక్ ఇంజన్లు అమర్చిన మార్క్3 తరహా రాకెట్లను ప్రయోగిస్తామన్నారు. రాబోయే ప్రయోగానికి ఎల్‌వీఎం3 ఎం3గా నామకరణం చేసినట్లు చెప్పారు. శ్రీహరికోటతో పాటు సమాంతరంగా మరో లాంచింగ్ స్టేషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేస్తున్నారని తమిళనాడుకు చెందిన మీడియా వారు ఆసక్తిగా ప్రశ్నలు వేశారు. దీనికి ఛైర్మన్ సంయమనంతో సమాధానమిస్తూ ప్రస్తుతం శ్రీహరికోటను ఇంత బాగా అభివృద్ధి పరచడానికి ఎంతో సమయం పట్టిందని, కొత్త లాంచింగ్ స్టేషన్ కోసం స్థలాన్వేషణ పూర్తి చేశామని, మరో రెండేళ్లకు గాని ఆ పనులు పూర్తి చేయలేమన్నారు.

**5జీ సేవలు మరింత చేరువలో**

దేశంలో 5జీ సేవల విస్తరణకు ప్రస్తుతం ప్రయోగించిన ఉపగ్రహాల వల్ల ఎంతమాత్రం ఉపయోగం కలుగుతుందని అడిగిన ప్రశ్నకు ఇస్రో ఛైర్మన్ సమాధానమిస్తూ ఇప్పటికే దేశంలో 5జీ సేవలు విస్తరించాయని, ఈ ఉపగ్రహాల కారణంగా మరింత స్పష్టమైన 5జీ సేవలు విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ ఈసారి ప్రైవేట్ సెక్టార్లపై దృష్టి మరల్చాలని ఇస్రోను ఎప్పటికప్పుడు ఉత్తేజపరుస్తూ మార్క్3 ప్రయోగానికి ఎంతో తోడ్పాటు అందించారని ఇస్రో ఛైర్మన్ కొనియాడారు. భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్ సునీల్‌భరతి మిట్టల్ మాట్లాడుతూ తాను ఇంత దగ్గరగా రాకెట్ ప్రయోగాన్ని తిలకించడం మొదటిసారిగా పేర్కొన్నారు. వన్‌వెబ్ ఇండియా ఎప్పుడూ ఇస్రోకు అందుబాటులో ఉండి మరిన్ని ఉపగ్రహాలను ఇక్కడ నుంచే ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పికె గోయింక తన ప్రసంగంలో మొదటిసారి కమర్షియల్ ప్రయోగాలను జీఎస్ఎల్‌వీ మార్క్3తో విజయవంతంగా జరిపిన అందరికీ అభినందనలు తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, అంతరిక్ష ప్రయోగాలలో కొత్త ప్రపంచం మన వైపు చూస్తోందన్నారు. వెహికల్ డైరెక్టర్ భాస్కర్ తన ప్రసంగంలో మార్క్3 రాకెట్ అన్నీ అనుకున్న విధంగా ఖచ్చితమైన పర్‌ఫార్మెన్స్‌ను చూపించిందని, శాస్త్రవేత్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిన్న పొరపాటు కూడా లేకుండా బ్రహ్మాండంగా పనిచేసి అనుకున్న అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను చేర్చిందన్నారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, ఎన్ఎస్ఐఎల్ సీఎండీ రాధాకృష్ణన్, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ పి.గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాకెట్ ప్రయోగం సందర్భంగా మాజీ ఇస్రో ఛైర్మన్ శివన్, కిరణ్‌కుమార్, రాధాకృష్ణన్‌లు, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పీఎస్‌సీ డైరెక్టర్ వి.నారాయణన్, ఐపీఆర్‌సీ డైరెక్టర్ బద్రినారాయణమూర్తి, యుఆర్ఎస్‌సీ డైరెక్టర్ ఎం.శంకరన్, ఇస్ట్రాక్ డైరెక్టర్ రామకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. మార్క్3 రాకెట్ నమూనాతో పాటు వన్‌వెబ్ ఇండియా వారి ఉపగ్రహాల నమూనాలను కూడా ఈ సందర్భంగా మీడియా ముందు ప్రదర్శించారు.

> ఇది భారత క్రయోజనిక్ పరిజ్ఞానం సత్తా
> ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

## కాంగ్రెస్‌కు పూర్వవైభవం తథ్యం

### కర్నూలు జిల్లాలో రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న టిఎస్ఆర్

**కర్నూలు, అక్టోబరు 23, ప్రభాతవార్త బ్యూరో :** భారత్ జోడోయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీని కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. భారత్ జోడో యాత్ర ఏపిలోని కర్నూలు జిల్లాలో ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేసుకుని కర్ణాటకలో అడుగు పెట్టారు. కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా ఆయనను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడు డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లాలో కూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నందున రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిఎస్సార్ శాలువాతో రాహుల్‌ని సత్కరించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత కలిగి ఉన్న సుబ్బరామిరెడ్డిని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు.



## హైదరాబాద్‌లో ఆగని హవాలా రాకెట్ కార్యకలాపాలు

- టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఐదుగురు స్మగ్లర్లు
- 63.50 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు ఎన్నికల వేళ హైదరాబాద్ లో హవాలా గోల్‌మాల్ వ్యవహారాలు ఆగడం లేదు. ఇప్పటికే నగరంలో ఐదు ముఠాలు పట్టుబడగా తాజాగా మరో ఐదుగురు స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 63 లక్షల 50 వేల రూపాయలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు ఆదివారం మీడియాకు వెల్ల డించారు. నగ రంలోని గౌలి గూడకు చెం దిన కాంతిలాల్ (39) అనే వ్యక్తి ట్రూ ప్‌బజార్‌లో ఒక గోదామును నిర్వ హిస్తున్నాడు. ఇం దులో పలురకాల వస్తువులను స్టోరే జ్ చేసేవాడు. అయితే ఇందులో ఆశించినం తగా లాభాలు లేకపోవడంతో ఇతను పక్కదారి పట్టి కొంతకాలంగా హవాలా రాకెట్‌ను నిర్వహించసాగాడు. ఇతనికి జాంబాగ్‌కు చెందిన కిశోర్ సింగ్ (42), గౌలిగూడకు చెందిన పెప్ సింగ్ (47), చాంద్రాయణగుట్టకు చెందదిన మహమ్మద్ అబ్దుల్ ఫరీద్ (38), రాజేంద్రనగర్‌కు చెందిన సందీప్ సింగ్ (31)లతో పాటు మరికొందరు సహక రించసాగారు. ఈ రాకెట్‌లో జోగ్‌సింగ్ అనే వ్యక్తి కీలకంగా వున్నాడు. జోగ్‌సింగ్ నేతృత్వంలో ఈ రాకెట్ కొనసాగుతోంది. ఇతను కాంతిలాల్‌కు 42 లక్షల రూపాయలు ఇచ్చి సందీప్ సింగ్, ఫరీద్‌లకు ఇవ్వాలని ఆదేశించాడు. దీని తరువాత కిశోర్ సింగ్ అనే వ్యక్తి నుంచి మరో 21 లక్షల రూపాయలు తీసుకున్నాడు. ఈ డబ్బులను కాం తిలాల్‌తో పాటు అతని సహచరులుగా వున్న కిశోర్ సింగ్, పెప్ సింగ్, ఫరీద్, సందీప్ సింగ్‌లు కలిసి ట్రూప్ బజార్‌లోని కాంతి లాల్ గోదాములో భద్రంగా దాచారు. కాగా దీనిపై పక్కా సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీసు బృందం శనివారం రాత్రి దాడిచేసింది. ఈ సం దర్భంగా కాంతిలాల్‌తో పాటు అతని సహచరులు నలుగురు పట్టుబడగా గోదాములో 63.50 లక్షల నగదుతో పాటు ఒక ద్విచక్ర వాహనం, ఐదు సెల్‌ఫోన్లు, నగదు లె క్కింపు యంత్రం లభ్యమయ్యింది. కాగా ఈ కేసులో జోగ్‌సింగ్‌తో పాటు దిలీప్ అనే వ్యక్తులు పారిపోగా వారి కోసం గాలించసాగారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు.

## కోరుట్లలో ఆర్టీసి బస్సు, కారు ఢీ

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కోరుట్లలో ఆదివారం ఉదయం ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులతో పాటు ముగ్గురు దుర్మరణం చెందారు. ఇదే సమయంలో బస్సులో పయాణిస్తున్న నలుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. జగిత్యాల కోరుట్ల రహదారిపై ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి కోరుట్ల వెళుతున్న కారు కోరుట్లలోని మోహన్‌రావు పేట వద్ద ఎదురెదురుగా మెట్‌పల్లి నుంచి జగిత్యాల వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొంది. ఈ దుర్ఘటనలో కారు డ్రైవర్ సాజిద్ అలీతో పాటు మరో ఇద్దరు చిన్నారులు ఘటనా స్థలంలోనే మర ణించారు. మృతులంతా కోరుట్ల మండలంలోని మోమిన్‌పూర్‌కు చెందిన వారుగా గుర్తించారు. ఇదే ఘటనలో కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురు తీవ్రంగా గాయప డ్డారు. కాగా ఈ ప్రమాదం గురించి తెలియగానే స్థానిక పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు. ప్రమాదంలో కారు ముందు భాగం బాగా దెబ్బతిని నుజ్జయ్యింది. దీంతో కారులో ఇరుక్కున మృతదేహాలను వెలికి తీయడం కష్టంగా మారింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాలోని మా ర్చూరీకి తరలించగా కారులో గాయపడ్డ వారిని కూడా అతికష్టం మీద బయటకు తీసి జగిత్యాలోని ఆసుపత్రికి తరలించారు. కాగా ఇదే ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన నలుగురు ప్రయాణీకులకు కూడా గాయాలయ్యాయి. వీరిని కూడా జగిత్యాలోని ఆసుపత్రికి తరలించారు.

## ఛత్తీస్‌గఢ్‌లోని ఓ గ్రామంపై ఏనుగుల ప్రతీకార దాడి!

- వ్యక్తి, మూడు పశువుల మృతి
- గున్న ఏనుగు కనిపించకపోవడంతో పగపట్టిన వైనం?

**కోర్బా, అక్టోబరు 23:** ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా జిల్లాలో విచిత్ర సంఘటనలు జరుగుతు న్నాయి. ఇటీవల ఆ ప్రాంతంలోని ఏనుగులకూ, మనుషులకూ మధ్య ప్రతీకార ఘటనలు జరగడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఓ ఏనుగు పిల్ల చనిపోగా, అక్కడి ఏనుగుల గుంపు మనుషులపై ప్రతీకారం తీర్చుకునేందుకు గ్రామంపై పడి విధ్వంసం సృష్టించింది. ఏనుగుల దాడిలో ఓ గ్రామస్థుడితోపాటు మూడు పశువులు చనిపోయాయి.



ఏనుగులు, మనుషుల మధ్య జరుగుతున్న సంఘటనల క్రమం ఇలా ఉంది.. అక్టోబర్ 18న ఓ ఏనుగు పిల్ల గ్రామస్థుల కంటపడింది. ఆ మరుసటి రోజున అది చనిపోయింది. దానికి విషమిచ్చి చంపినట్లుగా భావిస్తున్నారు. చనిపోయిన ఏనుగు పిల్లను ఓ పొలంలో పాతిపెట్టారు. తమ గుంపులోని పిల్ల ఏనుగు కనిపించకపోవడంతో 44 ఏనుగులతోకూడిన మంద సమీపంలోని దేవమట్టి అనే గ్రామంపై పడి విధ్వంసం సృష్టించింది. ఏనుగుల దాడిలో పింతావర్ సింగ్ అనే వ్యక్తితోపాటు అతని మూడు పశువులు చనిపోయాయి. జరిగిన సంఘటనలపై అటవీ సిబ్బంది దర్యాప్తు ప్రారంభించింది. ఈ నెల 20న బనియా గ్రామంలోని పొలంలో పాతిపెట్టిన ఏనుగు పిల్ల మృతదేహాన్ని వెలికితీసింది. అడవి జంతువుల పరిరక్షణ చట్టం 1972 కింద కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు ఆ గ్రామంలోని 13మందిని అరెస్ట్ చేసింది. నిందితుల్లో పొలం యజమానితోపాటు ఓ మైనర్(16) ఉన్నాడు. ప్రధాన నిందితుడి కోసం గాలిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. అతడు పసన్‌జనపద్ పంచాయతీకి చెందిన వ్యక్తి అని తెలిపారు. గత దశాబ్దకాలంగా ఛత్తీస్‌గఢ్ ఉత్తర ప్రాంతంలో ఏనుగులు, మనుషుల మధ్య ఘర్షణ ప్రధాన సమస్యగా మారిందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్రంలోని మధ్య ప్రాంతంలోనూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో గత మూడేళ్లలో ఏనుగుల దాడి వల్ల 210మంది చనిపోయారు. పలు కారణాలతో గత నాలుగేళ్లలో 47 ఏనుగులు చనిపోయాయని అధికారులు తెలిపారు.

## టిఆర్ఎస్ గూటికి ఆనంద్ భాస్కర్!

≫ ఎంపీలు రాపోలు ఆనంద్ భాస్కర్ బిజెపికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఆదివారం ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసి టిఆర్ఎస్‌లో చేరేందుకు సమ్మతిని కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. సోమవారం అధికారికంగా ఆనంద భాస్కర్ టిఆర్ఎస్‌లో చేరనున్నారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేనేత కార్మికులు, పద్మశాలీలు ఉన్న నేపథ్యంలో ప్రముఖ పద్మశాలీల నాయకుడు రాపోలు ఆనంద భాస్కర్ టిఆర్ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# హైదరాబాద్‌లో ప్రమాదకరస్థితికి చేరిన కాలుష్యం

- 70 మైక్రోగ్రాములు దాటిన పిఎం 2.5 ధూళికణాలు
- ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితికంటే 14 రెట్లు ఎక్కువ
- వాహనాలు, పారిశ్రామిక వ్యర్థాలు, భవన నిర్మాణాలతో తీవ్రమవుతున్న సమస్య

**హైదరాబాద్, అక్టోబరు 23, ప్రభాతవార్త:** దేశంలో ఇప్పటి వరకు కాలుష్యకారక నగరాలలో ఢిల్లీ నగరం మొదటి స్థానంలో వుండగా త్వరలో హైదరాబాద్ ఈ స్థానాన్ని ఆక్రమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్ నగరం రాబోయే రోజుల్లో నివాస యోగ్యానికి ఎంతమాత్రం అనుకూలంగా వుండే పరిస్థితులు నెలకొంటున్నాయి. దేశంలో ఢిల్లీ, కోల్‌కతా, ముంబాయి తరువాత అత్యధిక కాలుష్యం వున్న నగరంగా హైదరాబాద్ రికార్డులోకెక్కింది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌లో 159 పా యింట్లతో హైదరాబాద్ కాలుష్యం తీవ్రస్థాయిలో వున్న నగరంగా వున్నట్లు సిట్జర్లండ్‌కు చెందిన ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ అనే సంస్థ జరిపిన పరిశీలనలో తేలింది. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ముఖ్యమైన నగరాలలో కాలుష్యం తీవ్రతపై సర్వే నిర్వహించి సూచికలను వెల్లడిస్తుంటుంది. ఇందులో భాగంగా భారత్ లోని నగరాలలో ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా నగరాలలో చాలా కా లంగా కాలుష్యం ప్రమాదకరస్థాయిలో వున్నా నిన్నమొన్నటి వరకు కాలుష్యం విషయంలో పరవాలేదనే స్థాయిలో వున్న హైదరాబాద్‌లో ఇటీవల కాలంలో కాలుష్య సమస్య మరింత తీవ్రమయ్యిందని ఆ సంస్థ జరిపిన సర్వేలో వెల్లడయ్యింది. హైదరాబాద్ నగరంలో పార్టిక్యులేట్ మ్యాటర్ (పిఎం) 2.5 ధూళి కణాలకు పెరగడంతో రాబోయే రోజుల్లో నగరవాసుల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం వుందని ఆ సంస్థ పేర్కొంది. పిఎం ధూళి కణాలు పెరగడానికి మోటారు వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యం ఒక కారణం కాగా పరి శ్రమల నుంచి వస్తున్న కాలుష్యం మరో కారణంగా ఆ సంస్థ పేర్కొంది. దీంతో పాటు భవన నిర్మాణాల వల్ల వెలు వడుతున్న కాలుష్యం, చెత్తను కాల్చడం వల్ల వస్తున్న కాలుష్యం మరో కారణంగా ఆ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌లో భవన నిర్మాణాలు భారీగా జరుగుతుండడం వల్ల అనేక ప్రాంతాలలో ఇప్పటికే కాలుష్య సమస్య తీవ్రంగా వుండడం, దీనిపై ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తుండడం వం టి ఘటనలను ఆ సంస్థ ఉదహరించింది. మొత్తం మీద హైదరాబాద్ నగరంలో కాలుష్యం ఈ స్థాయికి చేరడానికి మూడింట ఒకవంతు వాహనాలే కారణమని ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ సంస్థ ని ర్వహించిన సర్వేలో తేలింది. ఏటేటా హైదరాబాద్ నగరంలో వాహనాల సంఖ్య భారీగా పెరుగుతుండడం కూడా కాలుష్యం పెరగానికి మరో కారణంగా ఆ సంస్థ తె లిపింది. దీంతో పాటు క్యూబిక్ మీటర్ గాలిలో పిఎం 2.5 ధూళి కణాలు 70.4 మైక్రో గ్రాములకు చేరిందని ఆ సంస్థ తెలిపింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశి ంచిన గరిష్ట పరిమితి ఐదు మైక్రో గ్రాముల కంటే 14 రెట్లు అధికం. సాధారణంగా క్యూబిక్ మీటర్ గాలిలో ఐదు మైక్రో గ్రాముల వరకు పిఎం 2.5 ధూళి కణాలు వుంటే ఎలాంటి ప్రమాదం లేదని ఆ సంస్థ తెలిపింది. హైదరాబాద్‌లో తీవ్రమవుతున్న కాలుష్య సమస్య నేపథ్యంలో నగర వాసులకు శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్ర మాదం వుం దని వైద్య నిపుణులు హెచ్చరించసాగారు. 2021 ఏడాదిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ప్రకారం హైదరాబాద్‌లో పిఎం 2.5 ధూళి కణాలు, క్యూబిక్ మీ టర్ గాలిలో 39.4 మైక్రో గ్రాములుగా వుండేది. కానీ ఏడాది తిరిగే సరికి ఇది 70.40 మైక్రో గ్రాములకు చేరడం ఆందోళన కలిగించే పరిణామంగా ఎయిర్ క్వాలిటీ టెక్నాలజి సంస్థ పేర్కొంది. రాబోయే రోజుల్లో ఇది 80ని దాటి వంద వరకు చేరినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని ఆ సంస్థ పేర్కొంది. ఈ విషయంలో సర్కారు వెంటనే దిద్దుబాటు చర్యలు చేబట్టాలని, లేకుంటే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం వుందని నిపుణులు హెచ్చరించసాగారు.

## ముదురుతున్న 'పోస్టర్‌వార్'

≫ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని బ్యానర్లు పెట్టగా, మరికొన్ని గ్రామాల్లో మాకు రోడ్డే కావాలి అంటూ ఫ్లెక్సీలు కట్టారు. మరోచోట రోడ్డు వేస్తేనే మా గ్రామంలోకి రావాలంటూ ఊరి బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. తర్వాత రాజగోపాల్‌రెడ్డిని విమర్శిస్తూ పోస్టర్లు వెలిశాయి. 'మునుగోడు ప్రజలారా మేం మోసపోయాం, మీరూ పోకండి, ఇట్లు దుబ్బాక,హుజురాబాద్ ప్రజలు 'అంటూ సెప్టెంబర్ 15న పోస్టర్లు కనిపించాయి. తర్వాత రూ.18వేల కోట్ల కాంట్రాక్టు పే అంటూ రాజగోపాల్‌రెడ్డిపై పోస్టర్లు వేశారు. ఆ తర్వాత ఫ్లెక్సీలు,బొమ్మలతో సమాధులు,కష్టాల వంటివీ జరిగాయి. తాజా నాంపల్లి మండలం కేంద్రం శివారులో కల్వకుటుంబం పేరుతో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎమ్మెల్సీ కవిత బొమ్మలతో ఫ్లెక్సీ పెట్టి కాష్టాన్ని పేర్చి తగల పెట్టారు. మునుగోడు టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా చండూరు మండలం శిర్దేపల్లిలో మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం నిర్వహించారు. మహిళలు కోలాటం వేస్తూ బతుకమ్మలతో ప్రదర్శన నిర్వహించారు. గల్లీగల్లీలో తిరుగుతూ టిఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జోరుగా ప్రచారం చేస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి ఏనాడూ కూడా నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.

# 'సర్దార్' బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్

హీరోకార్తీ, దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లోప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించిన చిత్రం సర్దార్..రాశీఖన్నా,రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం అక్టోబర్ 21న విడుదలైన బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా హైదరాబాద్‌లో బ్లాక్‌బస్టర్ సక్సెస్ మీట్‌ను నిర్వహించారు. హీరోకార్తీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా చేశామన్నారు.




ఈ సినిమా కోసం ఒక వార్‌లా పనిచేశామన్నారు.ఇపుడుప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావటం అనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టానికి చక్కటి ఫలితం వచ్చిందన్నారు. మిత్రన్ ఈచిత్రాన్నికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించారని అన్నారు. యూనిట్‌లో అందరినీ సినిమాలో భాగం చేశారన్నారు. హీరోయిన్లు కూడ చాలా చక్కగానటించారన్నారు. సినిమా అనేది ఒక కల్చర్‌గా ఉన్న మన దేశంలో ఒక నటుడుగా ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అభిమానులతో కలిసి సర్ధార్ చూడటానికి వెళ్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సుప్రియ, రజిషా విజయన్, దర్శకుడు పిఎస్ మిత్రన్,. రాకేందు మౌళి తదితరులు మాట్లాడారు.

# రాజమండ్రి రోజ్‌మిల్క్..టీజర్



ఈ మధ్యకాలంలో ఇలాంటి క్యాబ్ టీజర్ చూడ లేదు.. యూత్‌ఫుల్‌గా, ఎంతో ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న సినిమాగా అన్పిస్తోంది. ఈచిత్రంలో తప్ప కుండా సమ్‌థింగ్ స్పెషల్ ఉంటుందని తెలుస్తోం దని అంటున్నారు. రాజమండ్రి రోజ్‌మిల్క్ టీజర్‌ను వీక్షించిన ప్రేక్షకులు జై జాస్తి, అవంతిక జంటగా నటిస్తున్న చిత్రమిది.. నాని బండ్రెడ్డి దర్శకుడు. ప్రముఖ నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ సంస్థతో కలిసి ఇంట్రూప్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. డి.సురేష్‌బాబు ప్రదీప్ ఉప్పలపాటి నిర్మాతలు. ఈచిత్రం టీజర్ ను తాజాగా విడుదల చేశారు. దర్శకు డు మాట్లాడుతూ, టీజర్‌కుమంచి స్పందన వస్తోందన్నారు.. ఫ్రెష్ కంటెంట్‌తో వస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ అన్నారు. కాలేజీ రోజుల్లో మరపురాని సంఘటనలను మధురానుభూతులను ఈ చిత్రం అందరికి జ్ఞప్తికి తెస్తుంద న్నారు. సినిమా చూసి ప్రతి ఒక్కరికీ మంచి సినిమా చూశామన్న అనుభూతి కలుగుతుందన్నారు..




## 'ఆదిపురుష్' స్పెషల్ పోస్టర్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఆయన కొత్త సినిమా ఆదిపురుష్ నుంచి స్పెషల్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది.. సీతమ్మను అపహరించిన రావణ సంహారం జరగాల్సిందేనని ప్రతిజ్ఞ చేసిన రాఘవుడు వానర సైన్యంతో కలిసి లంకపై దండెత్తిన అపూర్వ దృశ్యాన్ని గుర్తుచేసింది పోస్టర్.. ఈ పోస్టర్‌లో రాముడిగా పోత పోసినట్టు ప్రభాస్ కన్పించారు.. రణక్షేత్రం వైపు దృష్టి సారించే ఆ చూపులు , లక్ష్యం వైపు వడిగా పడే ఆ అడుగులు , శత్రువును చీల్చేందుకు సిద్ధమైన విల్లంబులతో రాముడు కార్యదీక్షను ప్రభాస్ తన ఆహార్యంలో అద్భుతంగా చూపించారు. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఆదిపురుష్ నుంచి విడుదల చేసిన లుక్ అభిమా నులను అలరిస్తోంది.. అందరినీ ఆకట్టుకుంటున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఈచిత్రాన్ని పౌరాణిక గాథ రామాయణం నేపథ్యంతో దర్శకుడు ఓం రౌత్ తెరకెక్కిస్తున్నారు. టిసిరీస్, రెట్రోఫైల్స్ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ ప్రమోద్ నిర్మానంలో భాగమయ్యారు. కృతిసనోన్ సీతగా, సైఫ్ ఆలీఖాన్ రావణాసురుడు పాత్రల్లో కన్పించనున్నారు. ఐమాక్స్, త్రీడీ ఫార్మాట్‌లో వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు.

## ప్రభాస్‌కు ప్రాజెక్టు.కె టీం బర్త్‌డే గ్రీటింగ్స్



రెబల్‌స్టార్ ప్రభాస్, క్రియేటివ్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్ కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్టు కె కోసం వరల్డ్ వైడ్‌గా ఎంతగానో ఎదురుచూస్తున్నారు. పాన్‌ఇండి యా స్టార్ ప్రభాస్ నటిస్తున్నారు.. ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ప్రాజెక్టు కె మేకర్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ప్రభాస్ చేయి ఓ కవచంతో గాలిలోకి దూసుకెళుతు న్నట్టు కన్పిస్తోంది. దీనిపై 'హీరోలు పుట్టరు ఎదగుతారు) అని రాసి ఉంది. ఈచిత్రంలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ప్రభాస్ సరసన దీపికా పదు కొనే నటిస్తోంది.. వైజయంతీ మూవీస్ ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ఈచిత్రానికి అశ్వినీదత్ నిర్మాత.

# ఓరి దేవుడా ..అందరినీ మెప్పిస్తోంది: హీరో విశ్వక్‌సేన్

విశ్వక్‌సేన్ , మిథిలా పాల్కర్, ఆశా భట్ హీరోహీరోయిన్లుగా నటించిన ఈచిత్రం ఓరి దేవుడా.. పివిపి బ్యానర్‌పై ప్రాసద్ వి.పొట్లూరి నిర్మాతగా అశ్వత్‌మారి ముత్తు ఈచిత్రాన్ని తెరకెక్కించారు. స్టార్‌హీరో వెంకటేష్ ఇందులో దేవుడు పాత్రలో నటించారు. ఈసినిమాను దీపావళి కానుకగా విడుదలై సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు..




హీరో విశ్వక్‌సేన్, హీరోయిన్లు, దర్శకుడు అశ్వత్‌మారిముత్తు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వంశీ కాక తదితరులు పాల్గొన్నారు.విశ్వక్‌సేన్‌మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులను టచ్‌చేస్తుందన్నారు. ఫ్యామిలీతో కలిసి సినిమానుచూసి ఎంజాయ్ చేయవచ్చని అన్నారు. ఫెస్టివల్ మూవీ అన్నారు. వెంకటేష్‌గారు మాతో పాటు ఉన్నారన్నారు.. ఆయనకు స్పెషల్ థాంక్స్ అన్నారు. మంచి ఎంటర్‌టైనింగ్ మూవీ అన్నారు. టీంఅందరం ఫ్యామిలీలా కలిసి ట్రావెల్ చేశామన్నారు.. మళ్లీ అందరం కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామని అన్నారు. లియోన్ మంచి సంగీతం అందించారని అన్నారు. పివిపి గారికి థాంక్స్ అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు అశ్వత్ మారిముత్తు, ఆశాభట్, మిథిలా పాల్కర్, మ్యూజిక్ డైరెక్టర్ లియోన్, నటుడు వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రసంగించారు.

# 'లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్' రిలీజ్ డేట్

సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా, మేర్లపాక గాంధీ అముక్త క్రియేషన్స్, నిహారిక ఎంటర్ టైన్‌మెంట్స్ మూవీ లైక్‌షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని అన్నారు. ఈసందర్భగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు మేర్లపాక గాంధీ సంతోష్ శోభన్ కాంబినేషన్‌లో ఈచిత్రం రిలీజ్ కాబోతోంది.. వెంకట్ బోయినపల్లి, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి అముక్త క్రియేషన్స్



నిర్మిస్తోంది.. ఈచిత్రంలో సంతోష్ శోభన్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. సంతోష్ శోభన్ మాట్లాడుతూ, ఈచిత్రం ట్రైలర్ ను ఈనెల 25న ప్రభాస్‌గారి చేతుల మీదుగా విడుదల చేస్తున్నామన్నారు. మేర్లపాక ఇచ్చి కథతో ఏక్‌మినీ కథ చేశానని అన్నారు. అది చాలా బాగా విజయం సాధించిందన్నారు. ఇపుడు మళ్లీ ఆయన దర్శకత్వంలో నటించటం ఆనందంగా ఉందన్నారు. మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. దర్శకుడు మేర్లపాక మాట్లాడుతూ, ఈచిత్రం ఒక ఫన్‌రైడ్ వంటిదన్నారు. మంచి అడ్వంచరస్, థ్రిల్ ట్రిప్‌లా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని ఎక్కడ రాజీపడకుండా నిర్మాత వెంకట్ బోయినపల్లి నిర్మించారన్నారు. చిత్రంలో సెకండ్ లీడ్‌గా చాలా కీలకమైన పాత్ర ఉందన్నారు. అది బ్రహ్మాజీగారు చేశారన్నారు. కార్యక్రమంలో ఫరియా అబ్దుల్లా, మాట్లాడుతూ, ఇది తనకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరి స్తారనే నమ్మకం ఉందన్నారు. నిర్మాత వెంకట్ బోయినపల్లి, బ్రహ్మాజీ తదితరులు మాట్లాడారు.




# తెలుగు తెరపై వినూత్న ప్రయోగం 'రుద్రప్ప'



మంచి కంటెంట్‌కు ప్రేక్షకులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ తరుణం లో రుద్రప్ప టీజర్ ఎంతో కొత్తదనంతో ప్రేక్షకులను ఆకట్టుకుం టోంది..ఎస్ఎల్ఎల్ ప్రొడక్షన్ సమర్పణలో హేమంత్ దర్శకత్వం వహిస్తున్న తాజా చిత్రం రుద్రప్ప..మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని అయిన యువనటుడు రమేష్ ఈచిత్రంతోహీరోగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి డిపిఒ , ఆర్ట్ డైరెక్టర్‌గా సుధీర్.పిఆర్ వ్యవహరిస్తున్నారు.. సంగీతం భరత్ అందిస్తున్నారు పూర్తి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫ్యామిలీ డ్రామాతో పాటు ఎమోషన్ సెంటిమెంట్ మూవీగా తెరకెక్కుతున్న రుద్రప్ప ఒక వైవిధ్యమైన కథాంశంతో ప్రయోగా త్మక చిత్రంగా తెరకెక్కుతోంది. కొన్ని వారాల్లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది..

## శియా గౌతమ్ 'మరో మహాభారతం'



ఎస్ఎస్ క్రియేషన్స్ నిర్మాణంలో ఎంఎస్‌రెడ్డి సమర్పణలో జగదీష్ దూగాన దర్శకత్వంలో రాబోతున్న చిత్రం మరో మహాభారతం.. శియా గౌతమ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతున్న ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. హీరో ఆకాష్ పూరి ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిక్లాప్ ఇచ్చారు. మణిశర్మ సంగీతం అందిస్తు న్నారు. ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోప్రారంభం కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు జగదీష్ దూగాన మాట్లాడారు. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా అన్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కబోతోందన్నారు. ఈమూవీ అన్నివర్గాల ప్రేక్షకులకు రీచ్ అవుతుందన్నారు. శియా గౌతమ్, ఈ కథకు కరెక్టుగా సెట్ అవుతారని ఆమెను తీసుకోవటం జరిగిందన్నారు కార్యక్రమంలో ఆకాష్ పూరి మాట్లాడుతూ, ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# ఇండిన్ పనోరమా కోసం ఎపిక్ సాగా 'ఖుదీరామ్ బోస్' ఎంపిక

### వచ్చే నెల 20-28 వరకు గోవాలో 53వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శన



భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమర యోధుడు ఖుదీరామ్ బోస్ తను 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్రకేసులో బ్రిటీస్ రాజ్ చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణ శిక్ష విధించబడ్డారు.. ఈ కేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించి విద్యార్థులకు బాగా తెలుసు.. ఖుదీరామ్ బోస్‌పై తీస్తున్న పాన్‌ఇండియా బయోపిక్ అత్యంత ఆశాజనకమైన చిత్రాల్లో ఒకటి.. ఇంటర్నేషనల్‌ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా 53వ ఎడిషన్‌లో ప్రదర్శించటానికి తెలుగుచిత్రం ఖుదీరామ్ బోస్‌ఎంపికకైనట్టు నూతన నిర్మాత రజిత విజయ్ జాగర్లమూడి , దర్శకుడు విజయ్ జాగర్లమూడి బివిఎస్ రాజు తెలిపారు.. ఈచిత్రం ఆసియాలో జరిగే అతిపెద్ద ఫిలిం ఫెస్టివల్‌లో ఒకటిగా ఇండియా ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఇండియన్ పనోరమా ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ) ఇవాళ 25 ఫీచర్‌ఫిల్మ్‌లు, 20 నాన్ ఫీచర్‌ఫిల్మ్‌ను ఎంపిక చేసి ప్రకటించింది. ఇందులోని ఫీచర్‌ఫిల్మ్ విభాగంలో ఖుదీరామ్ బోస్ ఎంపిక చేయబడింది.. ఎంపిక చేసిన చిత్రాలు ఈఏడాది నవంబర్ 20 నుంచి 28 వరకు గోవాలో జరిగే ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శిస్తున్నారు. కాగా ఈచిత్రం జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఓబెరాయ్, అకుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీ విశ్వనాద్ నటిస్తున్నారు. విజయ్ జాగర్లమూడి, డివిఎస్ రాజుల దర్శకత్వంలో రజిత విజయ్ జాగర్లమూడి నిర్మించారు. తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతోంది.. ఈచిత్రం శరవేగంగా పూర్తిచేసుకుంది.. ఇందులోరాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు..

## 'ఇఫీలో ఇండియన్ పనోరమాకు ఎంపికైన 'కిడ'




ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్ఎఫ్ఐ)లో ఇండియన్ పనోరమకు సుప్రసిద్ధ తెలుగు నిర్మాణ సంస్థ స్రవంతి మూవీస్‌న అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన తమిళ సినిమా కిడ ఎంపికైం ది.. కిడలో పూరామన్,, కాళీ వెంకట్ తదతరుల ప్రధానపాత్రల్లో నటించారు. ఓ తాత, మనుమడు , మేక పిల్ల చుట్టూ కథ తిరుగుతుంది. ఇందులో ఓఅందమైన ప్రేమకథ కూడ ఉంది. తమ సినిమాకు అరుదైన గౌరవం లభించటంపట్ల ప్రముఖ నిర్మాత స్రవంతి రవికిశోర్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈసందర్భం గా ఆయన మాట్లాడారు. ఆర్ఏ వెంకట్ ఈ కిడ కథ చెప్పినపుడు ఇందులో విషయం ఉందని అర్థమైందన్నారు.అందరికీ కనెక్ట్ అవుతుందని వెంటనే ఓకే చేశానని అన్నారు. ఇది పేరుకు తమిళ చిత్రమే అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సినిమాయూనివర్సల్ అయ్యిందన్నారు. భాషలకు అతీతంగా సినిమాలనుప్రేక్షకులు ఆదరిస్తున్నారని అన్నారు. ఏ భాషలో ఇనిమా తీసినా సరే అన్ని భాషల ప్రేక్షకులకు చేరువ అవుతుందనే ఉద్దేశ్యం తో తమిళంలోతీశామన్నారు.. మూడున్నర దశాబ్దాల మా స్రవంతి మూవీస్ ప్రయాణంలో తొలి తమిళ చిత్రమన్నరు. తమిళనాడులోని మధురై జిల్లాలో కంబూర్ అనే కుగ్రామంలో కిడ చిత్రీకరిం చినట్టు తెలిపారు. దీపావళి అనేది అందరికీ పెద్ద పండుగ అని , ముఖ్యంగా తమిళ ప్రజలకు, అక్కడి చిన్నారులకు దీపావళి ఇంకా పెద్ద పండుగ అన్నారు. మనువడి కోసం ఓ తాతయ్య తనకు తానే ఓ ఛాలెంజ్ విసురుకుంటాడని, ఆ ఛాలెంజ్ ఏమిటన్నది సినిమాలోచూడాలన్నారు. అంతా ఆసక్తికరంగా ఉంటుందన్నారు. తమిళంలో జైభీమ్‌తపాటు కిడ ఎంపిక చేయటం మరింత ఆనందంగా ఉందన్నారు.పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, అన్ని భాషల్లో విడుదలచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.



# 'ప్రిన్స్'కు ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన: అనుదీప్ కెవి



స్టార్ హీరో శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కిన చిత్రం ప్రిన్స్.. శివకార్తికేయన్ సరసన మారియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటించింది. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మించారు. దీపావళి కానుకగా అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై హిలేరియస్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్భంగా దర్శకుడు అనుదీప్ కెవి మీడియాతో మాట్లాడారు.

**ప్రిన్స్‌కు ఎలాంటి స్పందన వస్తోంది?**

అన్నిచోట్ల నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. ప్రేక్షకులు హిలేరియస్‌గా ఎంజాయ్ చేస్తున్నారు.. తమిళంలో కూడ మంచి స్పందన వస్తోంది.. రెండో రోజు నుంచి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ పెరుగుతున్నారు. తెలుగులో మేం ఊహించిన దానికంటే ఎక్కువ స్పందన వస్తోంది.

**సెటైరికల్ కామెడీ మీ బలం కదా.. వేరే జోనర్ సినిమాలు చేసే ఆలోచన ఉందా?**

నాకు బాలచందర్‌గారి సినిమాలు అంటే ఇష్టం. ఆయన తరహాలో ఫీమేల్ సెంట్రిక్ సినిమాలు చేయాలని ఉంది.

**ప్రిన్స్ తెలుగుకి సరిపడే కథ కదా.. తమిళ్‌లో చేయటానికి కారణం?**

ఒక కోస్టల్ ఏరియాలో జరిగే కథ ఇది. దానికి తగిన వాతావరణం క్రియేట్ చేశాం.. తెలుగు వెర్షన్ మేం ఊహించినదానికంటే కంటే గొప్ప ఆదరణ లభించింది.. తెలుగు నటీనటులను తీసుకుని బైలింగ్వల్‌గా చేయాలని అనుకున్నాం.. అయితేచాలా మార్పులు వస్తాయి. సమయం పడుతుంది.. అలాగే పెద్ద హీరోల సినిమాకు రిలీజ్ సమయం ఒక సవాల్‌గా ఉంటుంది.

**ప్రిన్స్‌కు స్ఫూర్తి ఏంటి?**

ప్రస్తుత పరిస్థితుల్లో దేశభక్తి కంటే మానవత్వం గొప్పదనే ఆలోచననే ప్రిన్స్ కథకు స్ఫూర్తి. దీన్ని వినోదాత్మకంగా చెప్పాలని అనుకున్నాం. ఇందులో వార్ సీన్ అన్ రియల్ ఇంజన్.. వర్చువల్ రియాలిటీలో అనే కొత్త టెక్నాలజీలో చేశాం..

**బ్రిటీష్ అమ్మాయిగా మరియాను తీసుకోవటానికి కారణం?**

జెస్సికా పాత్ర కోసం చాలా వెదికాం.. మారియా చాల బాగా ఆడిషన్స్ ఇచ్చింది.. ఆడిషన్స్ తర్వాత జెస్సికా పాత్రకు మరియా పర్ఫెక్ట్ అన్పించింది.. భాష విషయంలో కొంచెం ఇబ్బంది ఉండేది.. సీన్‌ఫేవర్‌ను రెండు రోజులు ముందుగానే ఇచ్చేవాళ్లం.

**సత్యరాజ్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**

సత్యరాజ్‌గారితోపనిచేయటం వండర్‌ఫుల్‌ఎక్స్‌పీరియన్స్. షూటింగ్ చివరి రోజు ఆయన్ని చాలా మిసన అయ్యాను. తన పాత్రనిచాలా అద్భుతంగా చేశారు.

**దీపావళి సినిమాల పోటీ ప్రిన్స్‌పై ఎలాంటి ప్రభావం చూపాయి?**

నాలుగు సినిమాలు వచ్చినపుడు ప్రభావం ఉంటుంది.. అయితే దేనికదే ప్రత్యేకం.. ప్రిన్స్ హిలేరియస్ ఎంటర్‌టైనర్. పండక్కి సరైన సినిమా..

**ప్రిన్స్ నిర్మాతలు గురించి?**

డి.సురేష్‌బాబు, సునీల్‌నారంగ్‌గారు చాలా స్వేచ్ఛ ఇచ్చారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమా చేయమని ప్రోత్సహించారు.

**కామెడీ సినిమాలు చేయటానికి మీకు స్ఫూర్తి?**

చార్లీ చాప్లిన్, జంధ్యాల , రాజ్‌కుమార్ సంతోష్ ఇలా చాలా మంది ఉన్నారు.. ప్రేక్షకులకు వినోదంతో మంచి ఎనర్జీ ఇవ్వాలని ఉంటుంది. సాహిత్యం , ఫిలాసఫీ ఎక్కువగా చదువుతాను. ఓషో, జిడ్డు కృష్ణమూర్తి, రంగనాయకమ్మ ప్రభావం ఉంటుంది.

**నటనపై ఆసక్తి ఉందా?**

లేదు.. నాగ్‌అశ్విన్ అడగటం వల్ల జాతిరత్నాలు చిత్రంలో కన్పించా. ఇందులో కూడ చివర్లో కన్పించాల్సి వచ్చింది,ప్రిన్స్‌లో కూడ శివకార్తికేయన్ అడగటం వల్ల తప్పలేదు.. ఇకపై సినిమాల్లో కన్పించాలని లేదు.

**కొత్తగా చేయబోతున్న చిత్రాలు?**

కథలు ఉన్నాయి.. 15 రోజుల్లోచెబుతాను.. హిందీలో కూడ ఒక సినిమా చేయాలని ఉంది. హీరో రామ్ గారికి ఒక కథ చెప్పాలి.

# బరువు తగ్గట్లేదా..

బరువు తగ్గాల నేది చాలా మంది కోరిక. కానీ.. ఎన్ని వ్యాయామాలు చేస్తున్నా అదుపులోకి రావడం లేదంటే ఆహారపుటలవాట్లను గమనించుకోవాలి. ముఖ్యంగా మీరు తినే వాటిల్లో ఇవి లేకుండా చూసుకోండి.

- నిల్వ, ప్రాసెస్ట్ ఆహారంలో కాస్త ఉప్పు ఎక్కువే ఉంటుంది. వాటిని దరిచేరనీయకండి. ఇంట్లోనూ ఉప్పు వాడకాన్ని బాగా తగ్గించండి. లేదంటే సోడియం తక్కువగా ఉండే రకాన్ని ఎంచుకోండి. లేదంటే మీ బరువులో ఏ మార్పూ ఉండకపోవచ్చు.
- ఫ్రెంచ్‌ఫ్రైస్, పొటాటో చిప్స్.. లాంటి జంక్‌ఫుడ్‌లో కెలొరీలు ఎక్కువ. పోషకాలు తక్కువ. అవి జీర్ణ ప్రక్రియపై ప్రతికూల



ప్రభావాన్ని చూపించడంతో బరువు పెరిగే ప్రమాదం ఉంది.

- . క్యాన్డ్, టిన్డ్ జ్యూస్‌లు, సోడాలు తరచూ తాగుతున్నారా? ఇందులో నిల్వకారక రసాయనాలు, షుగర్, సాల్ట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊబకాయానికి కారణమవుతాయి.
- క్యాండీ బార్లు/స్వీట్లలో చాలా వరకూ అనారోగ్యాన్ని కలిగించేవే. అధికమోతాదులో చక్కెర్లు, నూనెలు, రిఫైన్డ్ ఫ్లోర్ వంటివన్నీ కలిపి చేసే ఇవి బరువుని పెంచేస్తాయి. అందుకే వీటికి దూరంగా ఉండాలనే నియమం తప్పదు. ❑

# వెలుగు జిలుగుల దీపావళి





**పండుగలు, పర్వదినాలు, మన సంస్కృతికి, ప్రతీకలుగా, నిలిచి, సాంప్రదాయాలకు దర్పణం పడతాయి. భారత దేశంలో ఉన్న హిందువులందరూ ప్రతి పర్వదినాన్ని ఎంతో వైభవంగా జరుపుకుంటారు. అలా జరుపుకునే పండుగలలో ఒకటి దీపావళి. హిందూ ధర్మం ప్రకారం దీపావళికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీపావళి అంటే దీపాల వరస, లేదా దీపాల మాలిక, దీపోత్సవం అనే అర్థాలు వస్తాయి. మనలోనే అజ్ఞానమనే చీకటిని పారద్రోలి జ్ఞానమనే దీపాన్ని అంత రాత్మల్లో వెలిగించడమే ఈ దీపావళి అంతరార్థం. చెడుపై మంచిసాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పర్వదినాన్ని కుటుంబ సభ్యులత కలిసి జరుపుకునే పండుగ.**

దీపం అంటే త్రిమూర్తుల పరబ్రహ్మ స్వరూపం, దీపంలో మూడు రంగులు కాంతులు ఉంటాయి. దీపంలో ఉండే ఎర్రని కాంతి, బ్రహ్మదేవుడికి, నీలి కాంతి, శ్రీ మహా విష్ణువుకు, తెల్లని కాంతి ఆదిదేవునికి, ప్రతీకలుగా భావించి మూడు ఒత్తులు కలిపి దీపాన్ని వెలిగించడం. మన హిందూ సాంప్రదాయం, మూడులోకాల్లో అంధకారాన్ని పారద్రోలి. ప్రతి ఇంటిని లక్ష్మి నిలయంగా చేసుకోవాలని గృహాలంకరణలు, చేసే ఇంటిలోనూ ఇంటి ప్రాంగణాల్లో దీపాలు వెలిగిస్తాం. దీపావళి ఆశ్వయుజ అమావాస్య రోజున జరుపుకుంటాం. దీపావళికి తులా సంక్రమణం వస్తుంది. అంటే చలి, చీకటి, కలగలిసిన కాలం. దీపావళికి రెండు రోజులు ముందే అంటే త్రయోదశి నాటి నుండే దీపావళి పండుగ ప్రారంభమవుతుంది. ఒక్కో ప్రాంతాన్ని బట్టి దీపావళి పండుగ, మూడు రోజులు, నాలుగు రోజులు, ఐదు రోజులుగా జరుపుకుంటారు. త్రయోదశి, నరక చతుర్దశి, దీపావళి అమావాస్య, భగిని వాస్తభోజనం, వేకువ జామున నిద్ర లేచి ఇంటిని శుభ్రపరచుకుని, మామిడి తోరణాలు, బంతిపూలతో తోరణాలు కట్టి, ఇంటి ముందు రంగుల ముగ్గులు పెట్టి దీపావళి లక్ష్మికి స్వాగతం పలుకుతాం. ప్రతి తెలుగు లోగిల్లు కళకళలాడుతాయి. అభ్యంగన స్నానాలు, చేసి నూతన వస్త్రాలు ధరించి పూజలు ప్రారంభిస్తాం.

త్రయోదశి నాడు కొన్ని ప్రాంతాలలో లక్ష్మీపూజ, కుబేర పూజలు, నిర్వహిస్తారు. నరక చతుర్దశి రోజున యముడికి తర్పణం వదిలి. అనంతరం బియ్యప్పిండి ప్రమిదలో దక్షిణ దిక్కుగా దీపాన్ని వెలిగిస్తారు. దీపాన్ని సింహద్వారానికి ఎడవవైపుగా కానీ లేదంటే ఇంటి పైన డాబా మీద కానీ ఉంచి యమున్ని పూజిస్తారు. ఈతి బాధలు తొలగిపోవాలని, అపమృత్యుదోషాలు, కలగకుండా ఉండాలని. దీపావళి అమావాస్య రోజున వ్రతాలు, నోములు, లక్ష్మీ పూజలు ప్రతి ఇంటిలోనూ ప్రతి కార్యాలయాల్లోనూ నిర్వహిస్తారు. దీపావళి రోజు వ్యాపారస్తులు, కొత్త పద్దు పుస్తకాలను పూజించి ఆరోజు తెరుస్తారు. నరకాసురుని బాధలు,



తీరినందుకు గుర్తుగా టపాసులు. బాణాసంచాలు, కాల్చి, ఇంటిలో దీపాలు, వెలిగించుకుని, తీపి వంటకాలు చేసుకొని చిచ్చుబుడ్డుల వెలుగుల్లో పర్వదినాన్ని ఆనందంగా జరుపుకుంటాం. తెల్లవారుజామున పురుషులకు, మగళహారతులు పడతాం. అమ్మమ్మలు, నానమ్మలు, చిన్నపిల్లలకు ఎండిన గోగు కాడాలతో దిష్టితీస్తారు. దృష్టి దోషాలు, ఏమన్నా ఉంటే పోతాయని ఒక విశ్వాసం. దీపాలను వెలిగించడం ఇంకో ముఖ్య ఉద్దేశం కూడా ఉంది. పితృదేవతలకు దారి చూపడం కోసం ప్రాచీన కాలం నుండి దీపాలను వెలిగించేవారు. అదే వారసత్వ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ వస్తున్నాం. దీపాలు ఇప్పుడు మార్కెట్లో మట్టి ప్రమిదలలో రకరకాల డిజైన్లతో విద్యుత్ దీపాలు, ఎన్నో వెరైటీలతో ఎలక్ట్రానిక్ బల్బులు, నీటిదీపాలు ఇలా ఎంతో కళాత్మకంగా.. తయారు చేసినవి అందరికీ అందుబాటులో ఉన్నాయి. బాణా సందా కాల్చడం వెనుక సైంటిఫిక్ రీజన్ కూడా ఉంది. వర్షాకాలంల ముగిసి, శీతాకాలం వస్తున్న సమయం కాబట్టి పెద్ద ఎత్తున బాణా సంచాలు, కాల్చడం వలన పొగ వ్యాపించడం ద్వారా దోమలు, క్రిమి, కీటకాలు, సూక్ష్మక్రిములు, అన్ని నశిస్తాయి. ఇలా అందరికీ ఆరోగ్య చేకూర్తుందని. దీపావళి తర్వాత రోజున భగినీహస్త భోజనం. తోబుట్టువుల పండుగగా సాంప్రదాయంగా వస్తుంది. ఆరోజున అన్నా, తమ్ముళ్లు, అక్కా, చెల్లెల్ల ఇంటికి వచ్చి వారి చేతి భోజనం చేసి కానుకలు, బహుమతులు ఇస్తారు. అన్న, తమ్ముళ్లకు ప్రతి పనిలోనూ విజయం చేకూరాలని సుఖసంతోషాలతో, ఆనందంగా ఉండాలని, ఆడపడుచులు దీవిస్తారు. ఇచ్చిపుచ్చుకునే, ధోరణి, అనుబంధాలు, బలపడి కుటుంబ వ్యవస్థ పటిష్ట పరచడం, సుఖాలలో తోడునీడగా ఒకరికొకరు సహాయం అందించుకోవడం, సత్ప్రవర్తనను, అలవర్చి నైతిక విలువలను పెంపొందించి, ఒక మంచి సమాజాన్ని తయారు చేయడం, అనే ప్రధాన ఉద్దేశం కూడా. దీపావళి పండుగ ఎందుకు జరుపుకుంటాము. అని తెలుసుకునేందుకు ఎన్నో పురాణ గాథలు ఇతిహాసాల ద్వారా మనం తెలుసుకోవచ్చు. బ్రహ్మదేవుడి నుండి పొందిన వరగర్వంతో నరకాసురుడు, దేవతలను మహర్షులను, మానవులను చాలా ఇబ్బందులు పెట్టేవాడు. నరకాసురుని ఆగడాల శృతిమించడంతో చేసేది ఏమీలేక శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి యుద్ధానికి బయలుదేరి యుద్ధం చేసి సొమ్మసిల్లిపోతాడు. ఆ తర్వాత సత్యభామ నరకాసురునితో యుద్ధం చేసి వధిస్తుంది. నరకాసురుడు, వరాహ స్వామికి భూదేవికి, జన్మించినవాడు. లోక కంఠకుడైన పుత్రున్ని లోక కళ్యాణం కోసం సంహరిస్తుంది సత్యభామ. చెడు నశించిన రోజు ధర్మ సంస్థానంతో జగత్తులో వెలుగులు నిండిన రోజున అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుకోవాలి, అని దీపావళి నిర్వహించుకుంటాం. సత్యమే జయిస్తుంది. అని చెప్పడమే, దీపావళి ప్రధాన ఉద్దేశం సందేశం. ఇంకో పురాణ గాధ కూడా ప్రచారంలో ఉంది. అమృతం కోసం దేవతలు, దానవులు, పాల సముద్రాన్ని చిలుకుతుండగా లక్ష్మీదేనవి ఉద్భవించి సకల అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుంది. అందువలన లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు దీపావళి రోజున చేస్తారు. దానవులపై దేవతలు విజయం పొందిన రోజు. కావున దీపావళిని హిందువులు జైనులు, సిక్కులు, ఇలా ప్రతి ప్రాంతంలోనూ, రాష్ట్రంలోనూ అత్యంత వైభవంగా ఆరోజు జరుపుకుంటాం.ప్రకృతికి, పర్యావరణానికి, హాని పరచకుండా ఆకాంక్షించే దీపావళి పండుగను, ఆనందంగా జరుపుకుందాం. జగతిని, జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళినీ, నింపుకుందాం. ప్రతీ ఇల్లు కోవెలగా.

**- నెల్లుట్ల సునీత**









## అలంకరణ అవసరం లేదిక !

దీపావళికి ఇల్లంతా రంగవల్లికలు, పూలతో అలంకరించి వాటిల్లో దీపాలను ఉంచుతాం. ఇల్లంతా తీర్చిదిద్దడం ఎంత శ్రమ! వీటిని తెచ్చేసుకోండి. దియా స్టాండ్‌లుగా దొరకే వీటిల్లో దీపాలను వెలిగిస్తే చాలు. మరే అలంకరణ అవసరం లేకుండానే అందంగా కనిపిస్తాయి. బాగున్నాయి కదూ!













# ఆనందానికి.. తినేయండి

**రోజంతా ఆనందంగా, ఉత్సాహంగా గడిపేయాలి. ఇంట్లోవాళ్లకీ సంతోషాన్ని పంచాలని కోరుకోని మహిళ ఉండదు. దానికి యోగా, థెరపీలంటూ ఎన్నెన్నో చేస్తాం కదా! కొన్ని రకాల ఆహార పదార్థాలూ ఆ మ్యాజిక్ చేస్తాయట. అందుకే..**

**అరటి..** దీన్ని గుడ్ మూడ్ ఫుడ్ అంటారు. సంతోషం కలగడానికి కారణం సెరటోనిన్ అనే హార్మోన్. దీని విడుదలకు అవసరమైన బి6 విటమిన్ పుష్కలంగా ఉంటుంది. రోజులో శరీరానికి అవసరమయ్యే బి6 పరిమాణంలో 25 శాతం ఒక అరటి పండు నుంచే లభిస్తుందట. అందుకే రోజుకొక్కటైనా తినమంటారు పోషకాహార నిపుణులు. కొబ్బరి పాలలోనూ ఆందోళనను తగ్గించే పోషకాలుంటాయి. ఒత్తిడి, ఆందోళనగా అనిపించినప్పుడు ఓ చిన్న ముక్కను తిన్నా ఫలితం ఉంటుంది.

డార్క్ చాక్లెట్.. కోపంగా ఉన్న అమ్మాయికి ఒక్క చాక్లెట్ ఇచ్చి చూడండి. దెబ్బకు అది మటుమాయం అయిపోతుంది. చాక్లెట్లకీ మనకీ అంత దోస్తీ. తీపి అనే కాదు కానీ నిజంగానే దీనిలో భావోద్వే గాలపై ప్రభావం చూపే పదార్థాలుం టాయి. ఇందులోని అమైనో యాసిడ్‌లు సెరటోనిన్ ఉత్పత్తికి సాయపడతాయి. థియోబ్రొమైన్ భావోద్వేగాల మీద ప్రభావం చూపుతుంది.

**కాఫీ..** ప్రపంచం మొత్తంలో దీన్ని ఇష్టపడే వారి సంఖ్య వంద కోట్లకుపైనే! ఏమాత్రం చిరాకు అనిపించినా వీళ్లంతా కాఫీ తాగడానికి ఇష్టపడతారట. రోజులో మూడు సార్లు మించకుండా తీసుకుంటే డిప్రెషన్‌కీ చెక్ పెట్టొచ్చని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి.

**అవకాడో..** ఈ కాయంతా పోషకాలే. దీనిలోని కోలైన్ నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి మనసును తేలిక పరుస్తుంది. దీన్లోని ఆరోగ్యకర కొవ్వులు మహిళల్లో ఆందోళనను తగ్గిస్తాయని ఓ



పరిశోధన చెబుతోంది. పెద్ద మొత్తంలో ఉండే విటమిన్ బి ఒత్తిడినీ తగ్గిస్తుంది.

**పులిసిన పదార్థాలు..** ఇడ్లీ, దోశ, పెరుగు, ఆవకాయ వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా ఉంటుంది. జీర్ణ వ్యస్థ ఆరోగ్యానికీ తద్వారా మనసును తేలిక పరచడానికీ ఇవి సాయపడతాయట. ❑

# దంత సమస్యలకు..

**నోటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా సరే.. కొన్నిసార్లు వివిధ దంత సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, వీటిని తగ్గించుకోవాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థలను ఉపయోగిస్తే సరి.**



**ఉసిరి :** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటిలోని హానికరక బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడి చిగుల్లను కాపాడతాయి. ఉసిరి సహజ క్లెన్సర్‌లా పనిచేసి నోటి దుర్వాసనను పోగొడుతుంది. కాబట్టి రోజూ ఓ ఉసిరిని తినేయండి. లేదా పావు చెంచి ఉసిరి పొడిని అకరప్పునీటిలో కలిపి తాగినా ఫలితం ఉంటుంది.

**వేపాకు...** వేపలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియాల్ గుణాలు చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియాను అంతమొందిస్తాయి.



అంతేకాదు.. దంతాలకు, చిగుల్లకు బలాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. కొన్ని చుక్కల వేపరసాన్ని మీ పళ్లు, చిగుళ్లపై మృదువుగా రాయాలి. కాసేపాగి గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరోజూ ఇలా చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

**లవంగం...** ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పంటి నొప్పిని తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ల సమస్యలు పెరగకుండా నియంత్రిస్తాయి. పావు చెంచా నువ్వుల నూనెలో కొన్ని చుక్కల లవంగం నూనె కలిపి, అందులో దూది ఉండను ముంచి పంటినొప్పి ఉన్న ప్రాంతంలో పెట్టాలి. బుగ్గన రెండు లవంగ మొగ్గలు పెట్టుకున్నా ఉపశమనం లభిస్తుంది.

**వంటసోడా....** దీనిలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నోటిలో ఎక్కువైన ఆమ్లాలను పీల్చుకుంటాయి. దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు



కారణమయ్యే ఆమ్లాలను వంటసోడాలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నియంత్రిస్తాయి. దాంతో నోటిలో ఆమ్లాల తీవ్రత తగ్గుతుంది. అయితే ఇది తరచూ వాడడం వల్ల పంటి ఎనామిల్‌కు హాని జరగొచ్చని మరకూడదు. ఇలాంటి చిట్కాలు ఒకట్రెండు రోజులు ప్రయత్నించి చూడొచ్చు. అప్పటికీ తగ్గకపోతే దంత వైద్యుల్ని సంప్రదించడం మంచిది. ❑

# చేనేత చిత్ర రూపం బెనారస్



చీరల గురించి చెప్పాలంటే వాటిలో ముందుగా గుర్తొచ్చేవి పట్టు చీరలే. పట్టు చీరల్లోనూ బాగా పేరుగాంచిన బెనారస్, కంచి, ధర్మవరం చీరలంటే మహిళలకు చాలా ఇష్టం.

అందులోనూ బెనారస్ చీరలు ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పుట్టిన ఈ చీర దేశవ్యాప్తంగా మాత్రమే కాదు ప్రపం చంలో చాలా మంది మనసులను దోచేసుకుంది.

మనదేశంలో అద్భుతమైన చేనేత కళకు చిత్ర రూపం ఈ బెనారసీ చీరలు. ప్రస్తుతం వస్తున్న బెనారసీ చీరలు ఇండో మొఘల్ సంస్కృతుల సంగమంగా తయారైన చీరలే. పురాతన కాలం నుండి కొనసాగుతున్న ఈ కళ అద్భుతమైన జరీ వర్క్‌తో పాటు



అటు సంప్రదాయాన్ని, ఇటు ఆధునికతను చాటే డిజైన్లతో ఈ చీరలు సిద్ధమవుతున్నాయి. ❑




## టి20 ప్రపంచకప్‌లో పాక్‌పై టీమిండియా

# సూపర్ విక్టరీ

### నాలుగు వికెట్ల తేడాతో దాయాది జట్టు ఓటమి

**మెల్‌బోర్న్:** నరాలు తెగే ఉత్కంఠతో సాగిన భారత్ పాకిస్తాన్ మెల్‌బోర్న్ మ్యాచ్‌లో చివరకు టీమిండియా సూపర్ విక్టరీసాధించింది. హోరాహోరీగా సాగిన ఈపోరులో 160 పరుగుల లక్ష్యాన్ని 20 ఓవర్లలోనే అందుకుంది. నాలుగు వికెట్ల తేడాతో విజయం నమోదుచేసింది. అయితే మ్యాచ్ చివరి ఓవర్‌లో హై ఓల్టేజి డ్రామా నడిచింది. కానీ చివరికి కోహ్లీ మెరుపులతో టీమిండియా విజయం అందుకుంది. విరాట్‌కోహ్లీ 53 బంతుల్లో 82 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆరుఫోర్లు నాలుగు సిక్సర్లు ఉన్నాయి. సూపర్ఇన్నింగ్స్ ఆడి విక్టరీలో కీలకం అయ్యాడు. హార్ధిక్ పాండ్యా 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. పాక్‌బౌలర్లు నవాజ్, రౌవూఫ్ చెరో రెండు వికెట్లు తీసారు. టీమిండియా టాపార్డర్‌బ్యాటర్లు చేతులెత్తేసినాకోహ్లీ హార్ధిక్ తమ పార్టనర్‌షిప్‌తో టీమిండియా ఇన్నింగ్స్ చక్కదిద్దారు. తర్వాత చివరిలో కోహ్లీ తన విశ్వరూపం చూపించాడు. చివరి ఓవర్లలో పరుగులు వరద పారించాడు. ఇక మ్యాచ్ గెలిపించిన కోహ్లీని కెప్టెన్ రోహిత్ భుజాలపైకి ఎత్తుకుని సంతోషంతో గిరగిరాతిప్పేసాడు. మిగతా సహచర ప్లేయర్లు కూడా కోహ్లీని అభినందించారు. 160పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఆదిలోనేషాకులు తగిలాయి. ఏడుపరుగులవద్ద కెఎల్‌రాహుల్ నాలుగు పరుగులకే పెవిలియన్‌చేరాడు. పాక్‌యంగ్‌పేసర్ నసీమ్‌షా, రాహుల్‌ని క్లీన్‌బౌల్డ్‌చేసాడు. తర్వాతకాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ నాలుగుపరుగులు చేసి హ్యారిస్ రవూఫ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. దీనంతో పది పరుగులకే రెండు కీలక వికెట్లు టీమిండియా చేజార్చుకుంది. తర్వాత రెండు బౌండరీలతో టచ్‌లోకనిపించినా సూర్యకుమార్‌యాదవ్ 15పరుగులుచేసి రవూఫ్ బౌలింగ్‌లో మహ్మద్‌రిజ్వాన్‌కి కాచౌట్ అయ్యాడు. దీనితో 26 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయి కష్టాల్లో పడింది. ఇక పాక్ బౌలర్లు కూడా కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో టీమిండియా పవర్‌ప్లే ఆరు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి కేవలం 31 పరుగులుమాత్రమేచేసింది. ఆ తర్వాత అక్షర్‌పటేల్‌కూడా రనౌట్ కావడంతో 31 పరుగులకే నాలుగు వికెట్లు నష్టపోయింది. ఇక కష్టాల్లోపడిన టీమిండియా ఇన్నింగ్స్‌ను విరాట్‌కోహ్లీ హార్ధిక్ పాండ్యాలు ఆదుకున్నారు. మొదల్లో ఓనాలుగు ఓవర్లు ఈ ఇద్దరూ మరో వికెట్‌పడకుండా జాగ్రత్తపడ్డారు. ఆ తర్వాత వీలుచిక్కినపుడల్లా బౌండరీలు బాదేసారు. ఈ క్రమంలో ఇద్దరూ ఐదో వికెట్‌కు 50 పరుగులు భాగస్వామ్యంతెచ్చారు. టీమిండియా 15 ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 100 పరుగులుచేసింది. దీనితో చివరి ఐదు వోర్లలో టీమిండియాకు 60 పరుగులు అవసరం అయ్యాయి. అయితే 16,17 ఓవర్లు పాక్ కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో చివరి మూడు ఓవర్లలో 48 పరుగులు అవసరం అయ్యాయి. షాహీన్‌షా వేసిన 18వ ఓవర్‌లో మొదటి బంతికే ఫోర్‌కొట్టేసిన కోహ్లీ అర్ధసెంచరీపూర్తిచేసాడు. షాహీన్‌షా 18వ ఓవర్ 17 పరుగులురావడంతో చివరి రెండు ఓవర్లలో టీమిండియాకు 31పరుగులు అవసరం అయ్యాయి. హారిస్ రౌవూఫ్ వేసిన 19వ ఓవర్‌లో కోహ్లీరెండు సిక్సర్లు బాదడంతో చివరిఓవర్‌లో 16 పరుగులు అవసరం అయ్యాయి. మహ్మద్ నవాజ్‌వేసిన చివరి ఓవర్ మొదటి బంతికి హార్ధిక్ ఔట్ అయ్యాడు. హార్ధిక్ 37 బంతుల్లో 40 పరుగులుచేసాడు. అయితే తర్వాత సిక్సర్ బాదడంతో టీమిండియా స్కోరు రెండు బంతుల్లో రెండుపరుగులకు చేరింది. రెండుపరుగులుచేయాల్సిన సమయంలో దినేశ్ కార్తీక్‌ఔటవడంతో చివరి బంతికి రెండుపరుగులు అవసరం అయ్యాయి. నవాజ్‌వైడ్‌వేయడంతో స్కోరు టై అయింది. ఇక అశ్విన్ చివరి బంతికి ఫోర్‌కొట్టడంతో టీమిండియా విజయం సొంతంచేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 159 పరుగులుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఆడుతున్న అర్షదీప్‌సింగ్ తాను విసిరిన తొలి బంతికే పాక్‌కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను గోల్డెన్‌డక్‌గా పెవిలియన్‌కు పంపించాడు. మరుసటి ఓవర్‌చివరి బంతికి రిజ్వాన్ నాలుగుపరుగులతోనే ఔట్‌చేసాడు. దీనితో 15 పరుగులకే రెండు వికెట్లు నష్టపోయిన పాక్ కష్టాల్లోపడింది ఈ దశలో షాన్‌మసూద్ 42 బంతుల్లో 52 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ అహ్మద్ 34 బంతుల్లో 51పరుగులుచేసి పాక్‌ను ఆదుకున్నారు. ఇద్దరూ కలిసిమూడో వికెట్‌కు 76 పరుగులుజోడించారు. అక్షర్‌పటేల్‌ను లక్ష్యంగాచేసుకున్న ఇఫ్తికార్ ఒకే ఓవర్‌లో మూడు సిక్స్‌లు బాదాడు. కానీ షమీ ఆతడిని ఎల్బీగా పెవిలియన్‌చేర్చాడు. హార్ధిక్ పాండ్య వరుస ఓవర్లలో మూడు వికెట్లు తీసాడు. వికెట్లు పడుతున్నప్పటికీ పాక్ బ్యాట్స్‌మాన్ దూకుడుగా ఆడారు. తొలిపది ఓవర్లలో రెండు వికెట్లనష్టానికి 60 పరుగులుచేసిన పాక్ మిగిలిన పది ఓవర్లలో ఆరు వికెట్లునష్టపోయినా 99 పరుగులుచేసింది.



## కోహ్లీ, పాండ్యాలే మ్యాచ్‌ను శాసించారు..

### ఓటమిపై పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజమ్

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ 2022లో భారత్‌తో గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకున్నామని పాక్ కెప్టెన్ బాబర్ అజమ్ అన్నాడు. విరాట్‌కోహ్లీ హార్ధిక్ పాండ్యా అద్భుత బ్యాటింగ్‌తో తమ పతనం శాసించారని తెలిపాడు. ఆదివారం చివరి బంతివరకూ ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టీమిండియా నాలుగువికెట్లతో గెలిచింది. ఓటమిపై స్పందించిన బాబర్ ఆజమ్ విరాట్‌కోహ్లీ, పాండ్యాజోడీని విడదీయకపనోవడమే తమ ఓటమికి కారణం అయిందన్నాడు. ఈ జోడీని విడదీసేందుకే స్పిన్నర్ షాదాబ్‌ఖాన్‌ను చివరివరకూ ఆపాల్సివచ్చిందని అన్నాడు. తన నిర్ణయంలో తప్పులేదన్నాడు. మా బౌలర్లు అద్భుతంగా స్పందించారు. క్రెడిట్ అంతా కోహ్లీ, హార్ధిక్ పాండ్యాలదే. అసాధారణమైన బ్యాటింగ్‌తో మా ఓటమిని శాసించారు. కొత్త బంతితో బ్యాటింగ్ అంత సులువుకాదని, మేం కూడా 10ఓవర్ల తర్వాతనే భాగస్వామ్యాలు అందుకున్నామని విజయానికి మంచి ఛాన్స్ వచ్చిందని, ప్రణాళికలకు తగ్గట్లు ఆడామని, కానీ కోహ్లీ ఒంటిచేత్తో మ్యాచ్‌ను మానుంచి లాగేసుకున్నాడన్నాడు. మిడిల్ ఓవర్లలో వికెట్ తీయాలనే స్పిన్నర్ షాదాబ్‌ను చివరి ఓవర్‌వరకూ ఆపానని, ఈమ్యాచ్‌లో ఓడినా చాలా సానుకూల అంశాలు లభించాయన్నాడు. ఇఫ్తికర్, షాహీన్‌లు అద్భుతంగా ఆడారన్నాడు.

## ఐర్లాండ్‌పై శ్రీలంక గెలుపు

**హోబర్ట్:** పసికూనగా టి20లో ప్రవేశించిన ఐర్లాండ్‌ను శ్రీలంకజట్టు చిత్తుగా ఓడించి తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. గ్రూప్‌వన్‌లో ఉన్న ఈ జట్లు ఆదివారం తలపడ్డాయి. మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 128 పరుగులు మాత్రమేచేసింది. ఓపెనర్ స్టిర్లింగ్ 34, హారీ టెక్టార్ 45 పరుగులతో ఆకట్టుకున్నారు. శ్రీలంక బౌలర్లు సమిష్టిగా రాణించి మరే ఇతర బ్యాటర్‌ను రాణించకుండా కట్టడిచేసారు. తీక్షణ, హసరంగ ఫామ్‌ను కొనసాగిస్తూ తలో రెండు వికెట్లుతీసారు. ఫెర్నాండో, లాహిరుకుమార, కరుణరత్నే, ధనుంజయ డిసిల్వా ఒక్కో వికెట్ తీసారు. ఆపై లంక బ్యాటర్లు స్వల్పలక్ష్యం అలవోకగా ఛేదించారు. కేవలం ఒకే వికెట్ నష్టపోయి 15 ఓవర్లలో పనిపూర్తిచేసారు. డిసిల్వా 31 పరుగులుచేసి ఔట్‌కాగా చరిత్ అసలంక 31 పరుగులు, తోడుగా కుశాల్‌మెండిస్ 68 దంచికొట్టాడు. సిక్స్‌తో మెండిస్ ఇన్నింగ్స్‌ను ముగించడం విశేసం. శ్రీలంక తన తర్వాతి మ్యాచ్‌లో ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియాను ఢీకొట్టనుంది.

## విరాట్‌కోహ్లీ విశ్వరూపం

### 82 పరుగులతో జట్టును ఆదుకున్న మాజీ కెప్టెన్




**మెల్‌బోర్న్:** ఓటమి తప్పదనుకున్నటి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో అద్భుత విజయం నమోదుచేయడం వెనుక మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ పాత్ర కీలకంగా మారింది. కోహ్లీ క్రీజులో కుదురుకుని క్రమేపీ చెలరేగి తన విశ్వరూపం చూపించాడు. 53 బంతుల్లో 82 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆతని అద్భుత పోరాటానికి హార్ధిక్ పాండ్య 40 పరుగులుచేసి సహకరించాడు. దీనితో భారత్ థ్రిల్లింగ్ విక్టరీని అందుకుంది. ఒకదశలో భారత్11 ఓవర్లలోకేవలం 54పరుగులుమాత్రమే చేసింది. కానీ కోహ్లీ, పాండ్యాల పవర్ హిట్టింగ్‌తో చివరి 9 ఓవర్లలో 106 పరుగులుచేసి చిరస్మరణీయ విజయం సాధించింది. ఈదశలోనే కోహ్లీ పాండ్యాలు జాగ్రత్తగా ఆడారు. 11 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 54పరుగులే ఉన్న తరుణంలో నెట్‌రన్ రేట్‌పెరుగుతుండటంతో కోహ్లీ, హార్ధిక్‌లు దూకుడుపెంచారు. నవాజ్ బౌలింగ్‌లో పాండ్య రెండుసిక్స్‌లు, కోహ్లీ ఒక సిక్స్ బాదాడు. దీనితో స్కోరుబోర్డు ముందుకు కదిలింది. 19వ ఓవర్‌లో హారిస్‌రౌవూఫ్ తొలి నాలుగు బంతులకు మూడు పరుగులు మాత్రమే ఇస్తే చివరి రెండు బంతులను కోహ్లీ సిక్స్‌లుగా మార్చాడు. దీనితో చివరి ఓవర్‌లో భారత్ విజయానికి 16 పరుగులు అవసరం అయ్యాయి. ఇక చివరి ఓవర్ అంతా సస్పెన్స్‌గా మారింది. చివరి ఓవర్ తొలిబంతికే పాండ్యా ఔట్ అయ్యాడు. దీనితో క్రీజ్‌లోకి వచ్చిన దినేశ్ కార్తీక్ సింగిల్‌తీయడంతో భారత్ విజయానికి 4 బంతుల్లో 15పరుగులు కావాల్సివచ్చింది. తర్వాతి బంతికి రెండుపరుగులే వచ్చాయి. మరోబంతికి కోహ్లీ సిక్స్ బాదగా బంతి ఎత్తుగా రావడంతో అంపైర్‌నోబాల్ ఇచ్చాడు. దీనితో చివరిమూడు బంతుల్లో భారత్ విజయానికి ఆరుపరుగులు అవసరం అయ్యాయి. తర్వాతి బంతినినవాజ్‌వైడ్‌వేసాడు. కోహ్లీని నవాజ్ బౌల్డ్‌చేద్దామనుకున్నా అది ఫ్రీ హిట్‌కాడంతో కోహ్లీ, డీకేలు మూడుపరుగులుతీసారు. చివరి రెండుబంతులకుభారత్ విజయానికి రెండు పరుగులు అవసరం అయ్యాయి. దినేష్ కార్తీక్ స్టంపౌట్‌గా వెనుదిరిగాడు. చివరిబంతికి రెండుపరుగులు అవసరమవుతుంటే క్రీజ్‌లోకి వచ్చిన అశ్విన్‌కు నవాజ్ వైడ్‌వేసాడు. చివరిబంతికి అశ్విన్ సింగిల్‌తీయడంతో ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో భారత్‌థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది.

రోహిత్ ఇప్పటివరకూ టి20ల్లో 3741 పరుగులుచేస్తే విరాట్‌కోహ్లీ 110 ఇన్నింగ్స్‌లోనే 3794 పరుగులుచేసి టి20ల్లో టాప్‌రన్‌స్కోరర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో విరాట్ తర్వాతరోహిత్ ఆ తర్వాత మార్టిన్ గప్టిల్ బాబర్ ఆజామ్‌లున్నారు. అలాగే ఈమ్యాచ్‌లో 43 బంతుల్లో అర్ధసెంచరీపూర్తిచేసిన కోహ్లీ 24 ఐసిసి టోర్నీల్లో అత్యధికఅర్ధసెంచరీలునమోదుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డును అధిగమించాడు.

## జాతీయ గీతంతో రోహిత్ ఉద్వేగం




**మెల్‌బోర్న్:** దాయాది దేశంతోమ్యాచ్ అందులోనూ ప్రపంచ పోరు. ఆదివారం ఆస్ట్రేలియాలోనిమెల్‌బోర్న్ క్రికెట్‌మైదానం మొత్తం ఉద్విగ్నక్షణాలకు లోనయింది. రెండుదేశాలక్రికెట్ అభిమానులకు ఎంతోకీలకమైన టోర్నీ టీమిండియా కెప్టెన్‌ను భావోద్వేగానికి గురిచేసింది పాకిస్థాన్‌తో మ్యాచ్ సందర్భంగా భారత జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో రోహిత్‌శర్మ తన్మయత్వంతో ఉప్పొంగిపోయాడు. జనగణమణ ముగించిన అనంతరం గుండెల నిండా ఊపిరితీసుకున్నాడు. ఈసమయంలో ఆతడి కళ్లు చెమర్చడం కనిపించింది. ఈ విడియో అభిమానులనుసైతం కదిలించింది. ఈ భావోద్వేగాలు స్వచ్ఛమైనవని ఐసిసి ఈ విడియో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది.

## క్రెడిట్ కార్డు బిల్లుపై

# ఆర్‌బిఐ రూల్స్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 23:** వేతన జీవులతో పాటు చాలా మంది నేటి రోజుల్లో క్రెడిట్ కార్డు వాడడం సర్వసాధారణమైంది. ఆర్థిక అవసరాలు తీర్చుకోవడానికి అత్యవసర సమయాల్లో క్రెడిట్ కార్డు కొంతమందికి ఎంతో ఉపయోగపడుతుంది. అయితే క్రెడిట్ కార్డు ఉంది కదా అని అవసరం లేకపోయినా మనకున్న లిమిట్ ఉపయోగించు కుంటే, నెల అయ్యే సరికి వాయిదా కట్టే సమయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు కొంతమంది. నెలసరి వాయిదాలు సక్రమంగా చెల్లించకపోతే సదరు బ్యాంకులు లేదా సంస్థలు జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో భారీ పెనాల్టీలు చూసి అవి చెల్లించ లేక క్రెడిట్ కార్డు వినియోగదారులు ఇబ్బందులు పడుతుంటారు. ఒక్కోసారి కట్టేందుకు




డబ్బులు న్నా క్రెడిట్ కార్డు బిల్లు కట్టాల్సిన తేదీని మర్చి పోతుంటారు. దాని వల్ల కూడా వారి క్రెడిట్ స్కోర్ దెబ్బతినంతో పాటు, జరిమానాలు కట్టాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా క్రెడిట్ కార్డు బిల్లు నిర్ణీత గడువులో కట్టడం మర్చిపోతే జరిమానాలు ఎలా ఉంటాయి. రిజర్వ్ బ్యాంకు నిబంధనలు ఇలా ఉన్నాయి. నెలాఖరులో నగదు కొరత ఏర్పడడం, ఏదైనా అత్యవసర పరిస్థితుల కారణంగా లేదా బిల్లు కట్టే తేదీ మర్చిపోవడం వంటి వాటి వల్ల సకాలంలో క్రెడిట్ కార్డు వాయిదాలు చెల్లించలేక పోతారు. రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం వాయిదా చెల్లించడం మూడు రోజుల కంటే ఆలస్యమైతేనే సదరు బ్యాంకులు లేదా సంస్థలు ఆలస్య రుసుమును విధిస్తాయి. క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌లో పేర్కొన్న విధంగా, చెల్లింపు గడువు దాటినతర్వాత నుంచి మాత్రమే అపరాధ రుసుము విధించా లని రిజర్వ్ బ్యాంకు నిబంధనలు చెబుతు న్నాయి. అయితే చాలా మందిలో ఓ అనుమానం ఉంటుంది. క్రెడిట్ కార్డుకు సంబంధిం చిన వాయిదా ఏదైనా ఒక నెల కట్టకపోతే మనం తీసుకున్న రుణం మొత్తానికి ఫెనాల్టీ పడుతుందా అని, రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారం క్రెడిట్ కార్డు వినియోగదారుడు ఆనెలలో కట్టాల్సిన వాయిదామొత్తం ఎంతఅయితే ఉంటుందో దానికి మాత్రమే అపరాధ రుసుము లేదా లేట్ ఫీజు విధించాల్సి ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం నిబంధనలు పాటించే బ్యాంకులు, సంస్థలు ఓ వ్యక్తి చెల్లించకపోయిన నెలవాయిదా మొత్తంమీద మాత్రమే అపరాధ రుసుమును విధిస్తాయి. లేట్‌ఫీజు విషయంలోనూ కొన్నినిబంధనలు ఉన్నాయి. క్రెడిట్ కార్డు జారీచేసిన సమయంలోనే వాయిదా కట్ట డంలో విఫలమైతేఎంత ఆలస్య రుసుము విధిస్తార నేది స్పష్టం చేస్తారు.




## పోస్టాఫీస్ నుంచి ప్రమాద బీమా పాలసీ

**ముంబై, అక్టోబరు 23:** ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికీ బీమా పాలసీ అనేది చాలా అవసరం. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎంత జాగ్రత్తగా వెళ్లినా, ఏదో ఒక రూపంలో ప్రమాదం బారినపడుతూనే ఉన్నారు. మరి కొంత మంది అయితే రోడ్ యాక్సిడెంట్‌లో ఏకంగా ప్రాణాలే కోల్పోతున్నారు. అయితే ఒక వ్యక్తి ఉద్యోగం చేస్తున్నాడంటే అతనిపైనే ఆ కుటుంబం మొత్తం ఆధారపడి ఉంటుం ది. అలాంటి వ్యక్తే ప్రాణాలు కోల్పో తే, ఆ ఇంటి సభ్యుల పరిస్థితి ఏంటీ? అందుకోసమే, మనం పోయినా మన అనుకునే వారికి భరోసానివ్వడానికి తప్పనిసరిగా ప్రమాద బీమా చేయించు కోవాలి. ఈ క్రమంలో తపాలా శాఖ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. టాటా ఏఐజి తో కలిసి తమ కస్టమర్ల కోసం ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. తపాల శాఖ తీసుకొచ్చిన ఈ ప్రమాద బీమాలో కస్టమర్ యేడాదికి రూ.399లు చెల్లించాలి. దీంతో రూ.10లక్షల వరకు ప్రమాద బీమా సౌక ర్యాన్ని కల్పిస్తుంది. అయితే కస్టమర్ రోడ్డు ప్రమాదంలో మరణించినా, అంగ వైకల్యం, పక్షవాతం వచ్చినా రూ.10 లక్షల వరకు చెల్లిస్తారు. ఒకవేళ కస్టమర్ ప్రమాదం బారినపడి ఆసుపత్రిలో చేరితో ఐపిడి ద్వారా రూ.60వేలు అందించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. ఔట్ పేషెంట్‌కు రూ.30 వేల చెల్లించి మిగతాది క్లెయిమ్ చేస్తారు. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశపడుతుంటారు. అయితే పిల్లల చదువుకునే సమయంలో అత్యవసర సమయంలో ఫీజు చెల్లించాల్సి వచ్చినా దిగులు పడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ బీమా పాలసీ తమ పాలసీదారునికి అదనపు ప్రయోజనాలను కూడా కల్పిస్తుంది. విద్యా ప్రయో జనం కింద గరిష్టంగా ఇద్దరు పిల్లలకు రుసు ములో 10శాతం అంటే లక్ష రూపాయల వరకు నగదు అంది స్తుంది.







Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.